(మాస్టరు యోగ సాహిత్యం)

యోగ అవగాహన వేదిక

కె. కోర్సు ప్రశ్నలు, సమాధానాలు 251-275

సాధనం:

కటకం సాంబశివరావు

కె. కోర్సు 251-275 ప్రశ్నలు, సమాధానాలు

251) కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం

252) కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను ఉపయోగించడం

253) కె. కోర్సు విషయాలు - విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం

254) కె. కోర్సు విషయాలు - పరిమితి ఏకం యొక్క పరిమితి

255) కె. కోర్సు విషయాలు - అనుకూల మరియు ప్రతికూల స్ఫురణలు

256) కె. కోర్సు విషయాలు - స్వాభావిక మరియు మానసిక స్థితి పరమైన మెరుగుదల

257) కె. కోర్సు విషయాలు - విభ్రమ స్ఫురణను లేదా విభ్రమ ఏకంను వర్ణించుకోవడం

258) కె. కోర్సు విషయాలు - దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం

259) కె. కోర్సు విషయాలు - ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం

260) కె. కోర్సు విషయాలు - నన్ను ప్రశ్నించడం

261) కె. కోర్సు విషయాలు - పాఠ్యాంశం 2

262) కె. కోర్సు విషయాలు - ప్రాక్టీసును కొనసాగించడానికి భంగిమ

263) కె. కోర్సు విషయాలు - ఆలోచనలను తిరగ తోడుకోవడం

264) కె. కోర్సు విషయాలు - దృశ్య ఘటనలు, స్ఫురణ

265) కె. కోర్సు విషయాలు - అదే స్ఫురణను అన్వేషించడం

266) కె. కోర్సు విషయాలు - సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైనవి

267) కె. కోర్సు విషయాలు - బలహీనపరిచే క్రియా పటిమ ఏదీ లేదు

268) కె. కోర్సు విషయాలు - క్రియా పటిమను పుంజుకోవడం

269) కె. కోర్సు విషయాలు - శీతల పవనాలు పుంజుకోవడం

270) కె. కోర్సు విషయాలు - వట్టి ఏకాగ్రత అంటే ఆలోచనలను పెంచుకుంటూపోవడమే

271) కె. కోర్సు విషయాలు - కలాన్ని బాగుచేసుకోవడం

272) కె. కోర్సు విషయాలు - హిందూ బ్రాహ్మణుడు, అధికారిక సొసైటీ

273) కె. కోర్సు విషయాలు - అనైతిక మానవ వ్యక్తులను చేర్చుకోవడం

274) కె. కోర్సు విషయాలు - సెంటు పూసిన సంకల్పం

275) కె. కోర్సు విషయాలు - ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ

ప్రశ్న నెం.0251

ప్రశ్న నెం.0251 (27-6-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం".

1) "ఏమయినా అడగమని ప్రేరేపించే నీ సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకునే కడు ప్రశంసనీయమైన మరియు కడు శాస్త్ర సమ్మతమైన ప్రశ్నలే ఆ ప్రశ్నలు. కానీ ఒకానొక అర్థంలో ఆ సంకల్ప పటిమయే ఏకంగా పిలువబడుతోంది. ప్రశ్నలు అంటే ఏమిటి, దేని వలన ఆ సంకల్ప పటిమ అతనికి ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు సంతృప్తిపడేలా చేయడం నీవు చేయబోతున్నావని నేను భావిస్తున్నాను. అయినప్పటికీ నిన్ను సంతృప్తిపరచడానికి నేను మరికొన్ని మాటలను జతపరచగలవాడను - ఏమిటి అంటే సంకల్పం అంటే ఏమిటి, ఇతరులు సంతృప్తిపడేలా బోధించే ఒక సంకల్పం అదేనా అని నీకు నీవుగా నిశ్చయించుకున్నప్పటికీ, ప్రాక్టీసు చేయకపోయినా సభ్యులుగా ఉంటున్నవారు వెలుగొందేలా వర్తించే మూల స్థానమే ఆ సంకల్పం అంతే తప్ప ప్రాక్టీసు మానుకున్న మాజీ సభ్యులకు ఆ సంకల్పం అలా పనిచేస్తుందని అలా కనబరిచే అర్థంలో కాదు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?.

సమాధానం నెం.0251 - ప్రశ్న నెం.0251 (27-6-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం".

1) "ఏమయినా అడగమని ప్రేరేపించే నీ సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకునే కడు ప్రశంసనీయమైన మరియు కడు శాస్త్ర సమ్మతమైన ప్రశ్నలే ఆ ప్రశ్నలు. కానీ ఒకానొక అర్థంలో ఆ సంకల్ప పటిమయే ఏకంగా పిలువబడుతోంది. ప్రశ్నలు అంటే ఏమిటి, దేని వలన ఆ సంకల్ప పటిమ అతనికి ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు సంతృప్తిపడేలా చేయడం నీవు చేయబోతున్నావని నేను భావిస్తున్నాను. అయినప్పటికీ నిన్ను సంతృప్తిపరచడానికి నేను మరికొన్ని మాటలను జతపరచగలవాడను - ఏమిటి అంటే సంకల్పం అంటే ఏమిటి, ఇతరులు సంతృప్తిపడేలా బోధించే ఒక సంకల్పం అదేనా

అని నీకు నీవుగా నిశ్చయించుకున్నప్పటికీ, ప్రాక్టీసు చేయకపోయినా సభ్యులుగా ఉంటున్నవారు వెలుగొందేలా వర్తించే మూల స్థానమే ఆ సంకల్పం అంతే తప్ప ప్రాక్టీసు మానుకున్న మాజీ సభ్యులకు ఆ సంకల్పం అలా పనిచేస్తుందని అలా కనబరిచే అర్థంలో కాదు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.250 విషయం "కె. కోర్సు విషయాలు - సంకేతాత్మక పదాలను కూర్పు చేయడం" కి కొనసాగింపు అని వస్తుతః చెప్పుకోనయినప్పటికీ, ప్రత్యేకంగా చెప్పుకుంటే తప్ప ఎలా కొనసాగింపు అనేది తెలియని పరిస్థితి. ఏమిటి అంటే దీని ముందరి "నీ ప్రశ్నలు ఉత్పన్నం కావడానికి ఆ వాక్యం దేని నుండి లేదా ఎక్కడి నుండి ముఖ్య అంశాలను సూక్ష్మీకరిస్తుంది అనే విషయాన్ని గ్రహించడం మరియు ఆ విషయం ఏమిటి అది ఏమిటి అని గ్రహించడం మరియు ఏకంగా గుర్తించే ఏకం ఏది అని గుర్తించడం మరియు అటు పిమ్మట ఏకంను అనేకంను గుర్తించడం అనే వీటిని అన్నిటినీ నీకు నీవుగా సాధించాలి గనుక, అదే మాదిరిగా ఒక వాక్యాన్ని అలంకరించే వర్ణమాల అక్షరాలను కూర్పు చేసేలా నీ ప్రశ్నలు డెవలప్ చేయబడి నిన్ను ప్రత్యేకించి ఎంతో ఒత్తిడికి గురిచేస్తాయి" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో ఆ ప్రశ్నలు ఏవి, ఎలాంటివి అనే విషయం గురించి చెపుతూ, "కానీ ఒకానొక అర్థంలో ఆ సంకల్ప పటిమయే ఏకంగా పిలువబడుతోంది" అని నిర్ధారించి, "ప్రశ్నలు అంటే ఏమిటి, దేని వలన ఆ సంకల్ప పటిమ అతనికి ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు సంతృప్తిపడేలా చేయడం నీవు చేయబోతున్నావని నేను భావిస్తున్నాను" అని వన్ పాయింటు చేత మూల ప్రాణానికి చెప్పబడి, అప్పటి (కొంత భాగం ఇప్పటి) యోగ సాధకులకు వర్తించే విధంగా ఆ సంకల్పం అనేది ప్రాక్టీసు చేయకపోయినా సభ్యులుగా ఉంటున్న వారికి వర్తిస్తుంది, మాజీ సభ్యులకు లేదా సొసైటీతో తెగతెంపులు చేసుకున్న వారికి వర్తించదు అని నిశ్చిత రూపంగా ఉద్ఘాటించబడింది.

3) ఇందులో నిస్సంశయంగా, నిర్దోషయుతంగా చెప్పుకోవలసిన అవసరం ఉన్న విషయం ఏమిటి అంటే అనేకానేక జన్మల పర్యంతం గొప్ప సాధనలు చేసి, యోగా ప్రాక్టీసు చేసుకునే ప్రాథమిక అర్హతను సంపాదించుకున్న మాస్టరు గారి కాలపు మీడియములకు ప్రాక్టీసు చేయకపోయినా సొసైటీలో సభ్యులుగా ఉంటున్న వారికి ఆ సంకల్పం వర్తిస్తుంది అని -అంటే యోగ క్రియలు, ప్రక్రియల ఫలితం వారికి కూడ పంపకం అవుతుంది అని-, ప్రాక్టీసు మానుకున్న అప్పటి మీడియములు లేదా మాజీ సభ్యులు లేదా ఇప్పటి యోగ సాధక సమాజ సభ్యులు అనే వారికి యోగ సంబంధం ఉండదు -అంటే వారు యోగ పరమైన విషయంలో సామాన్య జనానీకం క్రిందికే వస్తారు- అని విధాన పరంగా నిర్ణయించబడింది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఏమయినా అడగమని ప్రేరేపించే నీ సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకునే కడు ప్రశంసనీయమైన మరియు కడు శాస్త్ర సమ్మతమైన ప్రశ్నలే ఆ ప్రశ్నలు.

ఏమయినా అడగమని ప్రేరేపించే నీ (మూల ప్రాణం యొక్క) సంకల్ప పటిమను (సంకల్ప పటిమ అనేది కేవలం మూల ప్రాణానికి మాత్రమే సంబంధించింది అని తెలియనగును) అనుభవ పూర్వకంగా తెలుసుకునే (ఇది కూడ కేవలం మూల ప్రాణానికి మాత్రమే సంబంధించింది, సాధ్యమైనది) కడు ప్రశంసనీయమైన మరియు కడు శాస్త్ర సమ్మతమైన (విశ్వ సంబంధమైన శాస్త్రాలు కాదు, మూల స్థాయిల శాస్త్రం అని తెలియనగును) ప్రశ్నలే ఆ ప్రశ్నలు (ఉదయించే ప్రశ్నలు).

5) కానీ ఒకానొక అర్థంలో ఆ సంకల్ప పటిమయే ఏకంగా పిలువబడుతోంది. కానీ ఒకానొక అర్థంలో (మాత్రమే) ఆ సంకల్ప పటిమయే (పనిచేయగలిగిన, కానీ పనిచేయక ముందరి సంకల్ప స్థాయియే) ఏకంగా పిలువబడుతోంది (ఉనికి రహిత ఏకం బిందువే ఉనికి సహిత ఏకంగా పిలువబడుతున్న మాదిరిగా).

6) ప్రశ్నలు అంటే ఏమిటి, దేని వలన ఆ సంకల్ప పటిమ అతనికి ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు సంతృప్తిపడేలా చేయడం నీవు చేయబోతున్నావని నేను భావిస్తున్నాను. ప్రశ్నలు అంటే ఏమిటి (ఉండి బయటపడని దానిని బయటపడేలా చేసే నిశ్శబ్ద అగ్న్యుద్భవ సమాంతరమైనదే ప్రశ్న), దేని వలన (ఏకం బిందు స్థితి వలన) ఆ సంకల్ప పటిమ అతనికి (మూల ప్రాణానికి, తన స్థూల జన్మ తీసుకున్న అనంతరం) ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి (ఉనికి రహిత ఏకం స్థిత జ్ఞ నుండి) ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు (మూల ప్రాణం తనను) సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు (సొసైటీలో సభ్యులుగా ఉన్నటువంటి అప్పటి మీడియములు, అప్పటి మీడియముల ఇప్పటి మరు జన్మలు, ఇంకా ఇప్పటి మిగతా యోగ సాధక సమాజం) సంతృప్తిపడేలా చేయడం నీవు (మూల ప్రాణం) చేయబోతున్నావని నేను (వన్ పాయింటు) భావిస్తున్నాను.

7) అయినప్పటికీ నిన్ను సంతృప్తిపరచడానికి నేను మరికొన్ని మాటలను జతపరచగలవాడను. అయినప్పటికీ నిన్ను (మూల ప్రాణాన్ని) సంతృప్తిపరచడానికి (ఎవరిని వాళ్ళు సంతృప్తిపరుచుకోవడం అనేది ఒక రకంగా క్షణికం మాత్రమే గనుక, దానికి బలం చేకూర్చేలా) నేను (మాస్టరు స్థాయి) మరికొన్ని మాటలను జతపరచగలవాడను (మూల ప్రాణ స్థూలానికి సంబంధించే విధంగా, వ్యక్తి స్థాయిగా).

8) ఏమిటి అంటే సంకల్పం అంటే ఏమిటి, ఇతరులు సంతృప్తిపడేలా బోధించే ఒక సంకల్పం అదేనా అని నీకు నీవుగా నిశ్చయించుకున్నప్పటికీ. ఏమిటి అంటే సంకల్పం అంటే ఏమిటి (దీని గురించి ప్రశ్న విషయం నెం.246 లోని 4వ పేరాలో వివరించబడింది) ఇతరులు సంతృప్తిపడేలా బోధించే ఒక సంకల్పం అదేనా (అదే) అని నీకు నీవుగా (మూల ప్రాణం తనకు తానుగా, తన స్థూలం మాధ్యమంగా) నిశ్చయించుకున్నప్పటికీ.

9) ప్రాక్టీసు చేయకపోయినా సభ్యులుగా ఉంటున్నవారు వెలుగొందేలా వర్తించే మూల స్థానమే ఆ సంకల్పం. ప్రాక్టీసు చేయకపోయినా సభ్యులుగా ఉంటున్నవారు (తెగతెంపులు చేసుకోకుండా సొసైటీలో సభ్యులుగా ఉంటున్నవారు. ఇది మాస్టరు గారి కాలం లోని మీడియములకు సంబంధించింది అనేది స్పష్టమే) వెలుగొందేలా (యోగ క్రియలు, ప్రక్రియల ఫలితం యొక్క పంపకం పొందేలా) వర్తించే మూల స్థానమే ఆ సంకల్పం.

10) అంతే తప్ప ప్రాక్టీసు మానుకున్న మాజీ సభ్యులకు ఆ సంకల్పం అలా పనిచేస్తుందని అలా కనబరిచే అర్థంలో కాదు. అంతే తప్ప ప్రాక్టీసు మానుకున్న మాజీ సభ్యులకు (ఇది అప్పటి మీడియములకు మాత్రమే కాక, అప్పటి మీడియముల ఇప్పటి మరు జన్మలకు, ఇంకా మిగతా యోగ సాధక సమాజ సభ్యులకు -అంటే యోగ ప్రాక్టీసు చేయడం మానుకున్న సభ్యులకు- కూడ వర్తిస్తుంది అని తెలియనగును) ఆ సంకల్పం అలా పనిచేస్తుందని అలా కనబరిచే అర్థంలో కాదు (ఆ సంకల్పం వర్తించదు, వాళ్ళు సామాన్య జనానీకం క్రిందికే వస్తారు అనేది విషయం).

11) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

12) ప్రాక్టీసు మానుకున్న ఇతరులకు యోగా ప్రాక్టీసు చేసుకోవడానికి అర్హత సాధించిన వాళ్ళ గత జన్మల గొప్ప స్థాయిలకు పై 10వ పేరా లోని విషయం మరణ శాసనమే అని తెలియనగును.

ప్రశ్న నెం.0252

ప్రశ్న నెం.0252 (29-6-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను ఉపయోగించడం".

1) "సంకల్పం అంటే ఏమిటో తెలియకున్నా కనీసం సంకల్ప పటిమను ఉపయోగించాలనే ఈ నిశ్చయం మీద మనసు లగ్నం చేయకుండానే -ఇలా జరుగుతుందనే ఊహ కూడ చూడడానికే వింతగా ఉంది కదా- "ఆ సంకల్పమే సంకల్పం" అని ఇతరులు నమ్ముతారని చెప్పడమే నీ ఉద్దేశ్యమా లేదా అలా అని నీవే కలగంటున్నావా. ఏకంగా పరిమితం చేసే ఒక ఔన్నత్యానికి ఆ సంకల్పాన్ని డెవలప్ చేసేలా ఆ సంకల్పం పట్ల దృష్టిని ఆకర్షించే అయస్కాంతత్వాన్ని కనబరిచే అయస్కాంత పటిమను కలిగి ఉన్న ఒక సంకల్పమే ఆ సంకల్పం అని వాళ్ళకు అపుడు అర్థమవుతుంది. ఇతరులకు తాను ఊడిగం చేసేలా చేసుకునే ఒక సంకల్పం కాదు ఆ సంకల్పం, దానికి భిన్నంగా సాక్షాత్తూ సంకల్ప పటిమనే తనలో అంతర్లీనంగా కలిగి ఉండి తనను అర్థం చేసుకునేలా ఇతరులను డెవలప్ చేసేదే ఆ సంకల్పం" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0252 - ప్రశ్న నెం.0252 (29-6-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను ఉపయోగించడం".

1) "సంకల్పం అంటే ఏమిటో తెలియకున్నా కనీసం సంకల్ప పటిమను ఉపయోగించాలనే ఈ నిశ్చయం మీద మనసు లగ్నం చేయకుండానే -ఇలా జరుగుతుందనే ఊహ కూడ చూడడానికే వింతగా ఉంది కదా- "ఆ సంకల్పమే సంకల్పం" అని ఇతరులు నమ్ముతారని చెప్పడమే నీ ఉద్దేశ్యమా లేదా అలా అని నీవే కలగంటున్నావా. ఏకంగా పరిమితం చేసే ఒక ఔన్నత్యానికి ఆ సంకల్పాన్ని డెవలప్ చేసేలా ఆ సంకల్పం పట్ల దృష్టిని ఆకర్షించే అయస్కాంతత్వాన్ని కనబరిచే అయస్కాంత పటిమను కలిగి ఉన్న ఒక సంకల్పమే ఆ సంకల్పం అని వాళ్ళకు అపుడు అర్థమవుతుంది. ఇతరులకు తాను ఊడిగం చేసేలా చేసుకునే ఒక సంకల్పం కాదు ఆ సంకల్పం, దానికి భిన్నంగా సాక్షాత్తూ సంకల్ప పటిమనే తనలో అంతర్లీనంగా కలిగి ఉండి తనను అర్థం చేసుకునేలా ఇతరులను డెవలప్ చేసేదే ఆ సంకల్పం" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.251 విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం" కి కొనసాగింపు అని ఒక రకంగా తెలుస్తూనే ఉన్నప్పటికీ, ఎలా కొనసాగింపు అని చెప్పుకుని తీరవలసిందే. ఎందుకు అంటే విషయాలు సాధారణం నుంచి ప్రత్యేకానికి లోతులకు, లోతుల లోతులకు పోతున్నాయి గనుక. ఇవ్వబోయే వివరణలకు భిన్నంగా, సంక్షిప్తంగా, ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. సామాజికానికి, సృష్టి స్థాయికి అతీతంగా ఒక సృష్ట్యాతీత మూల స్థాయి ప్రక్రియగా సంకల్ప పటిమ అనే దానికి సంబంధించిన "ప్రశ్నలు ఉదయించడం" అనే దానికి అన్వయంగా, "ఏమయినా అడగమని ప్రేరేపించే నీ సంకల్ప పటిమను అనుభవ పూర్వకంగా తెలుసుకునే కడు ప్రశంసనీయమైన మరియు కడు శాస్త్ర సమ్మతమైన ప్రశ్నలే ఆ ప్రశ్నలు. కానీ ఒకానొక అర్థంలో ఆ సంకల్ప పటిమయే ఏకంగా పిలువబడుతోంది. ప్రశ్నలు అంటే ఏమిటి, దేని వలన ఆ సంకల్ప పటిమ అతనికి ఏకం అని చెప్పేలా వర్తిస్తుంది, ఎక్కడి నుండి ప్రశ్న ఉదయిస్తుంది అని నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడం మరియు ఇతరులు సంతృప్తిపడేలా చేయడం నీవు చేయబోతున్నావని నేను భావిస్తున్నాను" అని సంకల్ప పటిమ గురించి దీని ముందరి ప్రశ్న విషయంలో చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సంకల్ప పటిమ కంటె పై స్థాయిది, లోతుల స్థాయిది అయిన సంకల్పం గురించి -అంటే సంకల్పం అంటే ఏమిటి, ఏది సంకల్పం అవుతుంది అనే దాని గురించి- ప్రక్రియ పరమైన లోతులు అనియత లేదా పరిమితులకు లోబడని రీతిలో వివరించబడ్డాయి. ఆ విషయాలు ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణలో తెలియనవుతాయి.

3) ఇందులో నిర్ద్వంద్వంగా చెప్పుకోవలసిన విషయం ఏమిటి అంటే సంకల్ప సంబంధమైన విషయం మనిషికి అనువర్తించనయేదిగా అనిపించే అవకాశం ఉన్నప్పటికీ, సంకల్ప పటిమతో సహా సంకల్పం అనేది కేవలం ఒక్క మూల ప్రాణానికి మాత్రమే సంబంధించి ఉంది అని, దాని అనుసరణకు లేదా సృష్టి సంబంధంగా సృష్టి మానవుల సంబంధంగా దాని అనువర్తనకు కొనసాగింపు వ్యక్తి మూలాలలో సదరు మూలాలకు కూడ తెలియని,

అందని లోతులలో సృష్టి లక్ష్య సంబంధంగా పనిచేయించబడిందే తప్ప, సృష్టికి, సృష్టి మానవులకు కేవలం ప్రశ్నలు వేయడాన్ని మించి, ప్రశ్నలు వేసుకోవడానికి, అనేకానేక పరిమితులకు లోబడి సరయిన సమాధానం పొందడానికి మాత్రమే పరిమితం అయినటువంటిది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) సంకల్పం అంటే ఏమిటో తెలియకున్నా కనీసం సంకల్ప పటిమను ఉపయోగించాలనే ఈ నిశ్చయం మీద మనసు లగ్నం చేయకుండానే -ఇలా జరుగుతుందనే ఊహ కూడ చూడడానికే వింతగా ఉంది కదా- "ఆ సంకల్పమే సంకల్పం" అని ఇతరులు నమ్ముతారని చెప్పడమే నీ ఉద్దేశ్యమా లేదా అలా అని నీవు కలగంటున్నావా. సంకల్పం అంటే ఏమిటో తెలియకున్నా (సంకల్పం అంటే ఏమిటి అనేది తెలిసిఉండినతనంలో భాగంగా తెలిసి ఉండి, ఆరంభ ఉనికి సహిత శూన్య స్థితి అయిన ప్రాణం ఉనికి లోనికి రావడం, ఇంకా తదనంతరపు స్థూల సంబంధ మూల స్థాయి ప్రక్రియల ద్వారా తెలుసుకోబడడమే తప్ప, తెలుసుకోబడింది కాదు అనేది విషయం) కనీసం సంకల్ప పటిమను (సంకల్పం అనేది మూల ప్రాణం నుండి బయటపడింది గనుక, దాని కొనసాగింపు అయిన సంకల్ప పటిమను) ఉపయోగించాలని ఈ నిశ్చయం (సంకల్ప పటిమకు కొనసాగింపు అయిన నిశ్చయం) మీద మనసు లగ్నం చేయకుండానే (విచలితమైపోయిన మనసును దాని మునుపటి లేదా పై స్థాయిల మీద లగ్నం చేయడం కేవలం అసంభవం) -ఇలా జరుగుతుందనే ఊహ (సంకల్ప పటిమను ఉపయోగించాలనే నిశ్చయం ప్రస్తుతానికి ఊహ మాత్రమే) కూడ చూడడానికే వింతగా ఉంది కదా- ఆ సంకల్పమే (ఏమిటో తెలియబడని ఆ సంకల్పమే) సంకల్పం అని ఇతరులు (సంకల్పంతో సంబంధం ఏమాత్రం లేని ఇతరులు) నమ్ముతారని చెప్పడమే నీ (మూల ప్రాణం యొక్క) ఉద్దేశ్యమా లేదా అలా అని నీవు (మూల ప్రాణం) కలగంటున్నావా (వాస్తవానికి సంబంధం లేని మానసిక వైకల్యాల ఫలితమే సూక్ష్మంగా పొందనయే కల కదా).

5) ఏకంగా పరిమితం చేసే ఒక ఔన్నత్యానికి ఆ సంకల్పాన్ని డెవలప్ చేసేలా ఆ సంకల్పం పట్ల దృష్టిని ఆకర్షించే అయస్కాంతత్వాన్ని కనబరిచే అయస్కాంత పటిమను కలిగి ఉన్న ఒక సంకల్పమే ఆ సంకల్పం అని వాళ్ళకు అపుడు అర్థమవుతుంది. ఏకంగా పరిమితం చేసే ఒక ఔన్నత్యానికి (ఏకంగా పరిమితం చేయడం అంటే ఆ పరిమితం చేయబడేది ఏకం కంటె పై స్థాయిది అనే కదా. అలా పరిమితం చేయబడే ఔన్నత్యానికి) ఆ సంకల్పాన్ని డెవలప్ చేసేలా (సంకల్పాన్ని ఆ ఔన్నత్యానికి డెవలప్ చేయడం అంటే ఆ ఔన్నత్యానికి సంబంధించింది సంకల్పం కంటె పై స్థాయిది, లోతుల స్థాయిది అనే కదా. అదే ప్రాణం, దేని నుండి సంకల్పం బయటపడిందో ఆ ప్రాణం) ఆ సంకల్పం పట్ల దృష్టిని (మానసిక దృష్టిని. కేవలం విచలితం అయిపోయిన మానసికం యొక్క దృష్టి కాక, బుద్ధి సంబంధంగా ఒక లాంటి స్థిరత్వానికి వచ్చిన మానసికం యొక్క దృష్టిని) ఆకర్షించే అయస్కాంతత్వాన్ని (అయస్కాంతం అనే తత్వాన్ని) కనబరిచే అయస్కాంత పటిమను కలిగి ఉన్న ఒక సంకల్పమే ఆ సంకల్పం అని వాళ్ళకు (ఇతరులకు, వాళ్ళ మూలాలకు, అందని స్థాయిలో) అపుడు అర్థమవుతుంది.

6) ఇతరులకు తాను ఊడిగం చేసేలా చేసుకునే ఒక సంకల్పం కాదు ఆ సంకల్పం. ఇతరులకు (నేను కాని ఇతరులకు) తాను (తన అసలు నేను) ఊడిగం చేసేలా (ప్రస్తుత సృష్టి విధాన సంబంధం అయిన పరతంత్రత లేదా ఇతరుల చేత పాలించబడడం లేదా ఇతరుల అధీనంలో పనిచేయడం అనేదిగా) చేసుకునే ఒక సంకల్పం కాదు ఆ సంకల్పం (సంకల్పం అంటే ఏది కాదో చెప్పిన మీదట, యోగ ఆరంభం ముందు వరకు నడిచిన విధానం అయిన నేతి నేతి లేదా ఇది కాదు ఇది కాదు అనే దానికి భిన్నంగా, అతీతంగా, అది ఏదో ఇక్కడ తదుపరి మాటలలో చెప్పబడుతోంది).

7) దానికి భిన్నంగా సాక్షాత్తూ సంకల్ప పటిమనే తనలో అంతర్లీనంగా కలిగి ఉండి తనను అర్థం చేసుకునేలా ఇతరులను డెవలప్ చేసేదే ఆ సంకల్పం. దానికి (ఊడిగం చేసేలా చేసుకోవడానికి) భిన్నంగా సాక్షాత్తూ (సరాసరి) సంకల్ప పటిమనే (వివరించుకున్న విషయమే) తనలో (సంకల్పంలో) అంతర్లీనంగా (లోపల కలిసిపోయి ఉన్నదిగా) కలిగి ఉండి తనను (సంకల్పాన్ని) అర్థం చేసుకునేలా (భాగం/ సగం చేసుకునేలా. ఇది సృష్టికి, సృష్టి స్థాయిలకి లోబడిన ప్రక్రియ కాదని, కేవలం అర్హ వ్యక్తుల మూలాల సంబంధం -అది కూడ మూలాలకు సైతం తెలియని, అందని లోతులలో- మాత్రమే అనేది నిశ్చిత రూపంగా తెలిసితీరవలసిన విషయం) ఇతరులను డెవలప్ చేసేదే ఆ సంకల్పం (ఇక్కడ తెలియవలసిన విషయం ఏమిటి అంటే సృష్టి లక్ష్యంలో భాగంగా ఆ సంకల్పానికి, మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పానికి అనుగుణంగా కేవలం వర్తించడం మాత్రమే తప్ప, సంకల్పం అంటే ఏమిటో తెలియడం కాదు అని).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) లోతులకు వెళ్ళే కొద్దీ, అక్కడ ఉన్న సూక్ష్మాతిసూక్ష్మమైన అంతరం బయటపడుతూ పోవడమే విధానం అని, వాటికి/ దానికి అనుగుణంగా మసలుకునేలా తయారు చేయబడటమే దశల వారీ కార్యక్రమం అని తెలియనగును.

ప్రశ్న నెం.0253

ప్రశ్న నెం.0253 (1-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం".

1) "ప్రత్యేకించి నీకు సంబంధించి ఈ సందర్భంలో ఇంతదనుక నేను సంతృప్తిచెందిన నీ డెవలప్‌మెంటుకు నీ అభినందనను కనబరచడానికే ఈ సంకల్పం ఇక్కడ అన్వయించబడింది. ఇక దేహ వ్యవస్థను డెవలప్ చేసి ఆ క్రియా పటిమ నాది అని నీకు అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే ఆలోచనల గొడుగును మూసివేసి దాని మూలం నుండి నీకు మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలను నాకు వేసే పరిస్థితిని కల్పించే సూక్ష్మ అంశాలు నీకు తట్టేలా చేసే ప్రభావవంతమైన భావాల కొరకు నీకు నేను ఇచ్చిన ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి. అందువలన నీ భావాలు మానసిక వికాసం లోనూ మరియు మానసిక వికాసాన్ని విభ్రమ ఏకం యొక్క ఆ మేరకు

డెవలప్ చేయడం లోనూ పనిచేస్తున్నాయని నాకు ఆనందంగా ఉంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0253 - ప్రశ్న నెం.0253 (1-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం".

1) "ప్రత్యేకించి నీకు సంబంధించి ఈ సందర్భంలో ఇంతదనుక నేను సంతృప్తిచెందిన నీ డెవలప్‌మెంటుకు నీ అభినందనను కనబరచడానికే ఈ సంకల్పం ఇక్కడ అన్వయించబడింది. ఇక దేహ వ్యవస్థను డెవలప్ చేసి ఆ క్రియా పటిమ నాది అని నీకు అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే ఆలోచనల గొడుగును మూసివేసి దాని మూలం నుండి నీకు మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలను నాకు వేసే పరిస్థితిని కల్పించే సూక్ష్మ అంశాలు నీకు తట్టేలా చేసే ప్రభావవంతమైన భావాల కొరకు నీకు నేను ఇచ్చిన ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి. అందువలన నీ భావాలు మానసిక వికాసం లోనూ మరియు మానసిక వికాసాన్ని విభ్రమ ఏకం యొక్క ఆ మేరకు డెవలప్ చేయడం లోనూ పనిచేస్తున్నాయని నాకు ఆనందంగా ఉంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.252 విషయం "కె. కోర్సు విషయాలు - సంకల్ప పటిమను ఉపయోగించడం" కి కొనసాగింపు అని వాటి శీర్షికల సంబంధంగా -అంటే దీని ముందరి ప్రశ్న విషయం లోని "సంకల్ప పటిమను ఉపయోగించడం" ద్వారా మానసిక వికాసాన్ని "విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం" అనే సంబంధంగా- తెలియవస్తూనే ఉన్నప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని అవసరమైన మేరకు వివరించి చెప్పుకోవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "ఏకంగా పరిమితం చేసే ఒక ఔన్నత్యానికి ఆ సంకల్పాన్ని డెవలప్ చేసేలా ఆ సంకల్పం పట్ల దృష్టిని ఆకర్షించే అయస్కాంతత్వాన్ని కలిగించే అయస్కాంత పటిమను కలిగి ఉన్న ఒక సంకల్పమే ఆ సంకల్పం అని వాళ్ళకు అపుడు అర్థమవుతుంది. ఇతరులకు తాను ఊడిగం చేసేలా చేసుకునే ఒక సంకల్పం కాదు ఆ సంకల్పం, దానికి భిన్నంగా సాక్షాత్తూ సంకల్ప పటిమనే తనలో అంతర్లీనంగా కలిగి ఉండి తనను అర్థం చేసుకునేలా ఇతరులను డెవలప్ చేసేదే ఆ సంకల్పం" అని ఏది సంకల్పం కాదో, ఎలాంటిది సంకల్పమో చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో "ఇక దేహ వ్యవస్థను డెవలప్ చేసి ఆ క్రియా పటిమ నాది అని నీకు అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే ఆలోచనల గొడుగును మూసివేసి దాని మూలం నుండి నీకు మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలను నాకు వేసే పరిస్థితిని కల్పించే సూక్ష్మ అంశాలు నీకు తట్టేలా చేసే ప్రభావవంతమైన భావాల కొరకు నీకు నేను ఇచ్చిన ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి" అని, దాని సంబంధంగా వన్ పాయింటు ఆనందించిన విషయం గురించి చెప్పబడింది. దీని లోతులు వివరణలో తెలియనవుతాయి.

3) ఇందులో చెప్పుకుని తీరవలసిన అత్యంత గొప్ప విషయం ఏమిటి అంటే నేనుగా చెప్పబడే సంకల్ప పటిమను ఉపయోగించడం చేస్తున్నపుడు, సంకల్ప పటిమ అంటే ఏమిటి అనేది తెలిసి ఉండినది కాదు, తెలిసి ఉండే అవకాశం లేదు అని, సంకల్ప పటిమను ఉపయోగించి మానసిక వికాసాన్ని విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం జరిగిన తరువాత మాత్రమే సంకల్ప పటిమ అంటే ఏమిటి అని తెలియడం మాత్రమే కాక, ఆ క్రియా పటిమ లేదా సంకల్ప పటిమ తనదే, తనలో ఉన్నటువంటిదే అని మూల ప్రాణానికి తెలిసి వస్తుంది అని, ఇది మూల ప్రాణానికి తన స్థూలంలో జరిగే ప్రక్రియల సంబంధంగా మాత్రమే తెలియనవుతుంది అని, ఇది యోగ సాధకులకు మూలాల సంబంధంగా -కానీ మూలాలకు కూడ ఈషణ్మాత్రం తెలియని, అందని విధంగా పంచబడే, జరిపించబడే ప్రక్రియల సంబంధంగా- విధాన పరమైన మూల సూత్రం అని, జరుగుతున్న స్థూల ప్రక్రియల లోతుల లోతుల లోతులను గమనించగలిగితే, చూచాయగా మాత్రమే తెలియనయే విషయం అని, ఎందుకు అంటే ఇది వస్తుతః మూల ప్రాణానికి మాత్రమే సంబంధించిన, అన్వయించదగిన ప్రక్రియ గనుక అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ప్రత్యేకించి నీకు సంబంధించి ఈ సందర్భంలో ఇంతదనుక నేను సంతృప్తిచెందిన నీ డెవలప్‌మెంటుకు నీ అభినందనను కనబరచడానికే ఈ సంకల్పం ఇక్కడ అన్వయించబడింది. ప్రత్యేకించి నీకు (మూల ప్రాణానికి) సంబంధించి ఈ సందర్భంలో (ఆలోచనా పటిమ సంస్కరించబడవలసిన లేదా సంస్కరించడాన్ని డెవలప్ చేయవలసిన అవసరం తెలిసి వచ్చిన ఈ సందర్భంలో) ఇంతదనుక నేను (మాస్టరు స్థాయి. ఒక రకంగా మాస్టరు స్థాయి ద్వారా వన్ పాయింటు కూడ) సంతృప్తిచెందిన నీ (మూల ప్రాణం యొక్క) డెవలప్‌మెంటుకు నీ (మూల ప్రాణం యొక్క) అభినందనను (మూల ప్రాణం తన డెవలప్‌మెంటుకు తనను తాను అభినందించుకున్న సందర్భాన్ని ఇక్కడ ప్రస్తావించడం జరుగుతోంది) ఈ సంకల్పం (మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పం) ఇక్కడ అన్వయించబడింది (అన్వయించబడడం ఎందుకు అంటే సంకల్పం లోనే ఉన్న సంకల్ప పటిమ గురించి తెలిసి, దానిని ఉపయోగించడం కాక, వినియోగించుకోవాలి గనుక).

5) ఇక దేహ వ్యవస్థను డెవలప్ చేసి ఆ క్రియా పటిమ నాది అని నీకు అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే ఆలోచనల గొడుగును మూసివేసి దాని మూలం నుండి నీకు మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలను నాకు వేసే పరిస్థితిని కల్పించే సూక్ష్మ అంశాలు నీకు తట్టేలా చేసే ప్రభావవంతమైన భావాల కొరకు నీకు నేను ఇచ్చిన ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి. ఇక దేహ వ్యవస్థను (మూల ప్రాణం యొక్క దేహ వ్యవస్థను. కానీ, "నీ దేహ వ్యవస్థ" అని చెప్పకపోవడం లోని ఔచిత్యం తెలియదగినదే. ఏమిటి అంటే. దేహ వ్యవస్థ మూల ప్రాణానిదే అయినప్పటికీ, ఉనికి రహిత శూన్య స్థితి అయిన వన్ పాయింటుకి మరియు ఉనికి రహిత శూన్య స్థాయి అయిన మాస్టరు స్థాయికి ఉనికి సహిత శూన్య స్థితి అయిన మూల ప్రాణం యొక్క దేహ వ్యవస్థ సంబంధించిందే గనుక) డెవలప్ చేసి ఆ క్రియా పటిమ (సంకల్పంలో ఉన్న లేదా

సంకల్పం తనలో కలిగి ఉన్న సంకల్ప పటిమ లేదా క్రియా పటిమ) నాది (మూల ప్రాణానిది) అని నీకు (మూల ప్రాణానికి) అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే (తమ చుట్టూ తాము తిరుగుతూ ఉండే) ఆలోచనల గొడుగును (విచలితమైపోయిన తమ కార్యక్రమంతో కేవలం బాహ్యానికి పరబంచుకుపోవడం అనే దానికి మాత్రమే ఉపయోగపడే ఛత్రాన్ని/ గొడుగును, రక్షణ కల్పిస్తున్న మాదిరిగా భ్రమింపచేసే గొడుగును) మూసివేసి (కట్టడి చేసి) దాని మూలం (పరిభ్రమించే ఆలోచనల గొడుగుకు సారూప్యమైన మనసు యొక్క మూలం, తన ఉనికికి కారణం ఏమిటి అని ప్రాణం నుండి విడిపడిన శక్తిలో జరిగిన "ప్రశ్న వేసుకోవడం" లేదా "ప్రశ్న ఉదయించడం" అనేదే ఆ మూలం, ప్రస్తుత సందర్భానికి సంబంధించి) నీకు (మూల ప్రాణానికి) మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలు నాకు (వస్తుతః వన్ పాయింటుకి) వేసే పరిస్థితి కల్పించే సూక్ష్మ అంశాలు నీకు (మూల ప్రాణానికి) తట్టేలా చేసే ప్రభావవంతమైన (ఏకం ప్రతి/ వైపుకు పయనించేలా పనిచేయగలిగిన భావాలను కలిగి ఉన్న) భావాల కొరకు నీకు (మూల ప్రాణానికి) నేను (మాస్టరు స్థాయి) ఇచ్చిన ఆదేశం (ప్రశ్న విషయం నెం.237 విషయం "కె. కోర్సు విషయాలు - మనసు సంస్కరణను వృద్ధిపరచడం" లో చెప్పబడిన ఆదేశం) వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి (ఆదేశం వెనుక ఉన్న స్ఫురణ గురించి కాక, ఆ స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి అంటే ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు కారణం అయిన స్ఫురణ గురించి అనేది విషయం. సదరు స్ఫురణ వన్ పాయింటు సంబంధం అని మాత్రమే ప్రస్తుతానికి చెప్పుకోనగును).

6) అందువలన నీ భావాలు మానసిక వికాసం లోనూ మరియు మానసిక వికాసాన్ని విభ్రమ ఏకం యొక్క ఆ మేరకు డెవలప్ చేయడం లోనూ పనిచేస్తున్నాయని నాకు ఆనందంగా ఉంది. అందువలన నీ (మూల ప్రాణ యొక్క) భావాలు (భవ/ ఉనికి సంబంధమైనవి. మానసిక వికాసం లోనూ మరియు మానసిక వికాసాన్ని డెవలప్ చేయడం లోనూ అనే వాటి మధ్య ఉన్న సూక్ష్మమైన అంతరం గుర్తించనగును, గ్రహించనగును) పనిచేస్తున్నాయని నాకు (వన్ పాయింటుకు) ఆనందంగా ఉంది.

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) అర్థం కావడానికి దాదాపుగా అవకాశం లేని ప్రస్తుత ప్రశ్న విషయం ఏ కొంచెం అయినా అర్థం కాగలడం ఎంతో విశేషం అని తెలియనగును.

ప్రశ్న నెం.0254

ప్రశ్న నెం.0254 (3-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - పరిమితి ఏకం యొక్క పరిమితి".

1) "ఏకం అనే గమ్య స్థానాన్ని చేరేటందుకు గాను మరియు పరస్పర విరుద్ధమైన ప్రలోభ మార్గాల ఆసరాతో పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు ఆ లక్ష్యం మీద లగ్నం అయ్యేలా నీ శ్రద్ధను మళ్ళించడానికి గాను నీవు చేసే ప్రాక్టీసును ఇటీవలి కాలంలో

తగ్గించడానికి ఆ ఆతురతయే ఏకైక కారణం. నమ్మే వ్యక్తి నమ్మని వ్యక్తి ఇరువురూ విస్తరించే పరిమితుల అంత్యాన్ని తక్కువగానే పరిగణిస్తున్నారు. అయినప్పటికీ ఈ విషయంలో అలాంటి వాటికి మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలుగుతుంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0254 - ప్రశ్న నెం.0254 (3-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - పరిమితి ఏకం యొక్క పరిమితి".

1) "ఏకం అనే గమ్య స్థానాన్ని చేరేటందుకు గాను మరియు పరస్పర విరుద్ధమైన ప్రలోభ మార్గాల ఆసరాతో పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు ఆ లక్ష్యం మీద లగ్నం అయ్యేలా నీ శ్రద్ధను మళ్ళించడానికి గాను నీవు చేసే ప్రాక్టీసును ఇటీవలి కాలంలో తగ్గించడానికి ఆ ఆతురతయే ఏకైక కారణం. నమ్మే వ్యక్తి నమ్మని వ్యక్తి ఇరువురూ విస్తరించే పరిమితుల అంత్యాన్ని తక్కువగానే పరిగణిస్తున్నారు. అయినప్పటికీ ఈ విషయంలో అలాంటి వాటికి మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలుగుతుంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.253 విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ ఏకం మేరకు డెవలప్ చేయడం" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనేది ఇంతవరకు చెప్పుకున్న విషయాలకు సంబంధించి విభిన్నమైన అర్థంలో చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "ప్రత్యేకించి నీకు సంబంధించి ఈ సందర్భంలో ఇంతదనుక నేను సంతృప్తిచెందిన నీ డెవలప్‌మెంటుకు నీ అభినందనను కనబరచడానికే ఈ సంకల్పం ఇక్కడ అన్వయించబడింది" అని జరిగిన విషయాల గురించి చెపుతూ, మూల ప్రాణానికి తెలియని లోతులలో జరిగే దాని గురించి "ఇక దేహ వ్యవస్థను డెవలప్ చేసి ఆ క్రియా పటిమ నాది అని నీకు అర్థమయేలా చేయడానికి పరిభ్రమించే ఆలోచనల గొడుగును మూసివేసి దాని మూలం నుండి నీకు మరింత నిర్దేశించే లాంటి ప్రశ్నలను నాకు వేసే పరిస్థితిని కల్పించే సూక్ష్మ అంశాలు నీకు తట్టేలా చేసే ప్రభావవంతమైన భావాల కొరకు నీకు నేను ఇచ్చిన ఆదేశం వెనుక ఉన్న స్ఫురణకు సంబంధించిన స్ఫురణ గురించి. అందువలన నీ భావాలు మానసిక వికాసం లోనూ మరియు మానసిక వికాసాన్ని విభ్రమ ఏకం యొక్క ఆ మేరకు డెవలప్ చేయడం లోనూ పనిచేస్తున్నాయని నాకు ఆనందంగా ఉంది" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో "ఏకం అనే గమ్య స్థానాన్ని చేరేటందుకు గాను మరియు పరస్పర విరుద్ధమైన ప్రలోభ మార్గాల ఆసరాతో పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు ఆ లక్ష్యం మీద లగ్నం అయ్యేలా నీ శ్రద్ధను మళ్ళించడానికి గాను"

(లోతులు వివరణలో) అని చెప్పడంలో, ఇంతవరకు బయటపెట్టబడని విషయం అయిన "పరిమితి ఏకం" (పరిమిత ఏకం కాదు) అనే దానిని ప్రస్తావిస్తూ, నమ్మే వ్యక్తి, నమ్మని వ్యక్తి గురించి చెపుతూ, నమ్మకం మరియు నమ్మకుండడం అనే "అలాంటి ఆంతరికమైన వాటికి మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలుగుతుంది" అని సంభవ విషయం గురించి చెప్పబడింది.

3) ఇందులో లక్ష్యం యొక్క ముఖచిత్రాన్ని మరింత స్పష్టంగా తెలిసేలా చేయడానికి సంబంధించిన ప్రక్రియ పరమైన లోతులు "పరిమితి ఏకం" అనే మాటలలో సుస్పష్టంగా, ప్రస్ఫుటంగా వెల్లడించబడుతున్నాయి. ఏమిటి అంటే. ఏకం అనేది అపరిమితమైనదే (మూల ప్రాణ సంబంధంగా) అయినప్పటికీ, ప్రస్తుత సృష్టి విధానపు పరిస్థితులలో వ్యక్తి స్థాయిల ఏకాలు స్థూల, సూక్ష్మ స్థాయిల సంబంధంగా అపరిమితమే అయినప్పటికీ, లక్ష్యం సంబంధంగా చేరవలసిన స్థితి అయిన ఆ ఏకం, ఆ అపరిమితమైన ఏకం చేరుకోవలసిన స్థితి యొక్క పరిమితి మాత్రమే అనేది విషయం. అంటే తదుపరి ప్రక్రియ కేవలం ప్రాణ సంబంధం మాత్రమే అని, దీనిని యోగ పరిభాషలో "ఫిజికల్ ఎస్టాబ్లిష్ యొక్క పొడిగింపు" అని చెప్పుకోనగును. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఏకం అనే గమ్య స్థానాన్ని చేరేటందుకు గాను మరియు పరస్పర విరుద్ధమైన ప్రలోభ మార్గాల ఆసరాతో పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు ఆ లక్ష్యం మీద లగ్నం అయ్యేలా నీ శ్రద్ధను మళ్ళించడానికి గాను నీవు చేసే ప్రాక్టీసును ఇటీవలి కాలంలో తగ్గించడానికి ఆ ఆతురతయే ఏకైక కారణం. ఏకం అనే గమ్య స్థానాన్ని చేరేటందుకు గాను (మూల ప్రాణానికి సంబంధించి "ఏకం అనేకం కావడం" లోని ఏకం మరియు ఏకం బిందువు నుండి ఏర్పడిన ఏకం ప్రాణమే లేదా మూల ప్రాణమే అయినప్పటికీ, దాని ఉనికి రహిత మూలం లేదా ఏకం అంటే నిల్ స్థితి యొక్క స్థాయియే అనేదే దాని గమ్య స్థానం అని తెలియనగును, ఏ ఇతర సృష్టి స్థాయిలకు వ్యక్తి స్థాయిలకు సంబంధించని విధంగా) మరియు పరస్పర విరుద్ధమైన ప్రలోభ మార్గాల ఆసరాతో (తదుపరి మాటలలో వ్యక్తులకు అన్వయించి చెప్పబడబోయే నమ్మడం, నమ్మకుండడం అనేవే పరస్పర విరుద్ధమైనవి అని తెలియనగును. ప్రలోభ మార్గాలు అని అన్నపుడు, ఏకం ప్రతి లోభం/ లోభితనం -అంటే ఏకం అనే దాని గురించి మానసికంగా ఆలోచించడానికి సైతం ఇష్టపడని నైజం- అని, అది నమ్మే, నమ్మని ఇరు తరహాల వ్యక్తులకు సమానంగా వర్తించనయే విషయమే అని, అలాంటి ప్రలోభ మార్గాల ఆసరాతో అని అన్నపుడు, ఆ మార్గాల లోతుల ఉనికి సంబంధమైన విషయాలను ఆధారం చేసుకుని అని చెప్పుకోనగును) పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు (ఏకం అనేది పైన చెప్పుకున్నట్లుగా, అపరిమితమే అని, చేరుకోవలసిన స్థాయిదిగా లేదా స్థితి యొక్క స్థాయిదిగా మాత్రమే అది పరిమితి అని విచక్షణగా తెలియనగును. అలాంటి పరిమితి ఏకం యొక్క పరిమితి మేరకు) ఆ లక్ష్యం మీద లగ్నం అయ్యేలా నీ (మూల ప్రాణం యొక్క) శ్రద్ధను మళ్ళించడానికి నీవు (మూల

ప్రాణం) చేసే ప్రాక్టీసును (మాస్టరు గారి స్థూలం ద్వారా జరిగే యోగ క్రియలు, ప్రక్రియలు, ప్రయోగాలు మూల ప్రాణం చేసే ప్రాక్టీసు క్రిందికే వస్తాయి అని తెలియనగును) ఇటీవలి కాలంలో తగ్గించడానికి ఆ ఆతురతయే (ఇదివరలో చెప్పబడిన విషయాలలో మూల ప్రాణం యొక్క ఆతురత గురించి కొంత ప్రత్యక్షంగా, కొంత పరోక్షంగా చెప్పుకోబడింది అని గుర్తు చేసుకోనగును, తగ్గించిన విషయం గురించి ప్రస్తావన లేకపోయినప్పటికీ) ఏకైక కారణం (తగ్గించవలసిన అవసరం ఏమిటి అనే దాని గురించి క్లుప్తంగా. ఆతురత అంటే వస్తుతః వర్తమానాన్ని వదిలి భవిష్యత్తు లోకి వెళ్ళడానికి సంబంధించిందే. దాని వలన వర్తమానం అస్థిరం కావడం ఖాయం. దానివలన మానసిక సంతులనం -అంటే సదరు విషయానికి సంబంధించిన ఒక లాంటి మానసిక సంతులనం- దెబ్బతిని జరగవలసింది వర్తమానాన్ని మించి ఎక్కువ సమయం తీసుకుంటుంది).

5) నమ్మే వ్యక్తి నమ్మని వ్యక్తి ఇరువురూ విస్తరించే పరిమితుల అంత్యాన్ని తక్కువగానే పరిగణిస్తున్నారు. (అవగాహనా రాహిత్యం ఉన్న నమ్మే వ్యక్తి, నమ్మని వ్యక్తి ఇరువురూ దాని కారణంగా ఉన్న పరిమితులు ఇంకా పెరుగుతూ పోతుంటాయి -అంటే జరగడానికి సంబంధించి ఉన్న పరిమితులు లేదా అడ్డంకులు ఇంకా ఇంకా పెరుగుతూ పోతాయి- అనే ఫలితాన్ని తక్కువగానే పరిగణిస్తున్నారు అనేది విషయం).

6) అయినప్పటికీ ఈ విషయంలో అలాంటి ఆంతరికమైన వాటికి మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలుగుతుంది. అయినప్పటికీ (నమ్మే, నమ్మని వ్యక్తుల పరిస్థితి అలా ఉన్నప్పటికీ) అలాంటి అంతరికమైన వాటికి (నమ్మడం, నమ్మకుండడం అనే వ్యక్తుల స్థాయి అన్వయాన్ని మించి, ఆ రెండు ప్రవృత్తుల లోతుల విషయాలు -అంటే అవి అలాగే ఎందుకు ఉంటాయి అనే దానికి సంబంధించి- ఆంతరికమైనవి. అలాంటి ఆంతరికమైన వాటికి) మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను (నమ్మే వ్యక్తిని నమ్మని వ్యక్తి తోనూ, నమ్మని వ్యక్తిని నమ్మే వ్యక్తి తోనూ పోల్చే పోలికయే ద్వంద్వ పోలిక) చేసే లాంటి ఆలోచనా రీతులను (సంస్కరించబడిన మనసు చేసే ఆలోచనా రీతులను లేదా ఆలోచనల యొక్క తీరులను) ఇవ్వడానికి ఆ మూల సూత్ర (ఆలోచనా రీతుల పరమైన మూల సూత్రానికి సంబంధించిన) భావ సూచన మరొక్కసారి కలుగుతుంది (ఖచ్చితంగా చెప్పుకుంటే, కలిగించబడుతుంది).

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) యథా ప్రకారం ప్రస్తుత ప్రశ్న విషయం మూల ప్రాణానికి మాత్రమే సంబంధించింది అని, నమ్మే నమ్మని వ్యక్తుల ప్రస్తావనతో చెప్పడంలో ఇది మూల ప్రాణ స్థూలానికి సంబంధించిన విషయంగా చెప్పుకోనవుతుంది అని తెలియనగును.

ప్రశ్న నెం.0255

ప్రశ్న నెం.0255 (5-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అనుకూల మరియు ప్రతికూల స్ఫురణలు".

1) "అపుడు ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా ఏకం యొక్క స్వర సహితమైన చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో రెండిటికి రెండూ విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే అవలోకిస్తావు. ఎవరికి వారుగా ఉభయులు ఇరువురూ అదే నమ్మినివారు అదే నమ్మేవారు కూడ అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు ఒకటే అని ధ్వనింపచేసే ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను నిగ్గు తేల్చడానికి అది ఏది మరియు ఏ యోచనలు ఏకంతో ఏకీభవిస్తున్నాయి అనేది నీకు అపుడు అవగతం కావచ్చును" - కె. కోర్సులో 29-6-1910 రాత్రి 10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0255 - ప్రశ్న నెం.0255 (5-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అనుకూల మరియు ప్రతికూల స్ఫురణలు".

1) "అపుడు ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా ఏకం యొక్క స్వర సహితమైన చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో రెండిటికి రెండూ విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే అవలోకిస్తావు. ఎవరికి వారుగా ఉభయులు ఇరువురూ అదే నమ్మినివారు అదే నమ్మేవారు కూడ అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు ఒకటే అని ధ్వనింపచేసే ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను నిగ్గు తేల్చడానికి అది ఏది మరియు ఏ యోచనలు ఏకంతో ఏకీభవిస్తున్నాయి అనేది నీకు అపుడు అవగతం కావచ్చును" - కె. కోర్సులో 29-6-1910 రాత్రి 10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.254 విషయం "కె. కోర్సు విషయాలు - పరిమితి ఏకం యొక్క పరిమితి" కి కొనసాగింపు అని, ఒక పెద్ద వాక్యం లోని మొదటి భాగం దీని ముందరి ప్రశ్న విషయం మరియు తదుపరి రెండవ భాగం ప్రస్తుత ప్రశ్న విషయం అయి ఉన్న దృష్ట్యా, చెప్పుకోక తప్పనప్పటికీ, ఎలా కొనసాగింపు అనేది అవశ్యం చెప్పుకుని తీరవలసిందే, ఎందుకు అంటే కొనసాగింపు అనే సదరు విషయం సహజంగా అర్థం కావడానికి వీల్లేని విధంగా చెప్పబడే మాటలలో ఉండి, ప్రత్యేకించి చెప్పుకుంటేనే తప్ప అర్థం కావడం అనేది సాధ్యం కాదు గనుక, ఇది యోగ సాహిత్యం యొక్క నిగూఢత అనే నైజం గనుక. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో పరిమితి ఏకం యొక్క పరిమితి గురించి చెపుతూ, "నమ్మే వ్యక్తి నమ్మని వ్యక్తి ఇరువురూ విస్తరించే పరిమితుల అంత్యాన్ని తక్కువగానే పరిగణిస్తున్నారు. అయినప్పటికీ ఈ విషయంలో అలాంటి ఆంతరికమైన వాటికి మరియు సదరు ఉభయుల (నమ్మే నమ్మని వ్యక్తుల) ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ

మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలుగుతుంది" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో మరొక్కసారి కలిగే ఆ మూల సూత్ర భావ సూచన లేదా స్ఫురణ గురించి "అపుడు ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా ఏకం యొక్క స్వర సహితమైన చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో రెండిటికి రెండూ (మొదటి భావ సూచన మరియు రెండవ భావ సూచన రెండూ) విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే అవలోకిస్తావు" అని మూల ప్రాణానికి చెపుతూ, "ఎవరికి వారు ఉభయులు ఇరువురూ అదే నమ్మనివారు అదే నమ్మేవారు కూడ అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు ఒకటే అని ధ్వనింపచేసే ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను నిగ్గు తేల్చడానికి అది ఏది మరియు ఏ యోచనలు ఏకంతో ఏకీభవిస్తున్నాయి అనేది నీకు అపుడు అవగతం కావచ్చును" (లోతులు వివరణలో) అని చెప్పబడింది.

3) ఇందులో ఊహకు కూడా ఏమాత్రం అందనంత నిగూఢమైన "ఉభయలు ఇరువురూ" -అంటే నమ్మేవారు మరియు నమ్మనివారు ఇరువురూ- అదే నమ్మనివారు అదే నమ్మేవారు కూడ -అంటే వివరంగా చెప్పుకుంటే, నమ్మేవారే నమ్మనివారు మరియు నమ్మనివారే నమ్మేవారు- అనే విషయానికి సంబంధించిన ద్వంద్వతను లేదా ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను లేదా లిఖిత రూపానికి తీసుకురాబడిన యోగా రికార్డుల వాస్తవాలను -అంటే వాస్తవాలా కాదా అనే సంశయాత్మక ధోరణితో కాక, అవి ఖచ్చితమైన, అసలైన వాస్తవాలే అనే- నిగ్గు తేల్చడానికి అది ఏది (పైకి అంత తేలికగా తెలియబడని లోతుల ఆ వాస్తవం ఏది) మరియు ఏ యోచనలు (ప్రస్తుత వర్తమానపు యోగ కార్యక్రమాలు అయిన ప్రశ్నలు సమాధానాలు మరియు గూగుల్ మీట్‌లలో అందించబడుతున్న ఏ యోచనలు) ఏకంతో ఏకీభవిస్తున్నాయి (ఏకంతో ఏకీభవించేలా అందించబడుతున్నాయి) అనేది నీకు లేదా మూల ప్రాణానికి అపుడు అవగతం కావచ్చును" అని అప్పటికి భవిష్య విషయంగా జరగనున్న, ఇప్పటికి ప్రస్తుత వర్తమాన విషయంగా జరుగుతున్న, దాని గురించి "వాస్తవ క్రియ బాహ్యంలో కనబరుచుకోవడం" అని వ్రాయబడి ఉన్న దానికి అమోఘంగా, తిరుగులేనిదిగా చెప్పబడింది. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) అపుడు ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా ఏకం యొక్క స్వర సహితమైన చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో రెండిటికి రెండూ విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే అవలోకిస్తావు. అపుడు (నమ్మడం, నమ్మకుండడం అనే అలాంటి ఆంతరికమైన వాటికి మరియు సదరు ఉభయుల -నమ్మే నమ్మని వ్యక్తుల- ద్వంద్వ పోలికను చేరే లాంటి ఆలోచనా రీతులను ఇవ్వడానికి ఆ మూల సూత్ర భావ సూచన మరొక్కసారి కలిగిన తరువాత) ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా (ఇది అనుకూల మరియు ప్రతికూల స్ఫురణలకు లేదా భావ సూచనలకు సంబంధించిన విషయం అని తెలియనగును. అంటే వాటికి లేదా స్ఫురణలకు/ భావ సూచనలకు వాటి

స్థాయివి ఏవీ కలవకుండా, వాటి క్రింది స్థాయివి ఏవీ కలపబడకుండా అని) ఏకం యొక్క స్వర సహితమైన (మాటలుగా బయటికి వెలిబుచ్చబడే) చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో (రీతులు అనేవి మాట్లాడడానికి సంబంధించినవి, తీరులు మాట్లాడబడిన వాటిని వినే వారికి సంబంధించినవి, నొప్పించే/ నొప్పించని అనేవిగా, అంటే సహజ సిద్ధంగా మాట్లాడితే రీతి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా మాట్లాడితే తీరు) రెండిటికి రెండూ (అందించబడే స్ఫురణలు) విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల (ముందరిది ప్రతికూలం అని, తదుపరిది అనుకూలం అని తెలియనగును) గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే (మూల ప్రాణం తానుగానే) అవలోకిస్తావు (గుర్తించి, గ్రహిస్తావు).

5) ఎవరికి వారుగా ఉభయులు ఇరువురూ అదే నమ్మనివారు అదే నమ్మేవారు కూడ అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు ఒకటే అని ధ్వనింపచేసే ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను నిగ్గు తేల్చడానికి అది ఏది మరియు ఏ యోచనలు ఏకంతో ఏకీభవిస్తున్నాయి అనేది నీకు అపుడు అవగతం కావచ్చును. ఎవరికి వారుగా ఉభయులు ఇరువురూ అదే నమ్మనివారు అదే నమ్మేవారు కూడ (బయటికి కనుపించే నమ్మేవారే తమకు తెలియని తమ లోతులలో నమ్మనివారు, బయటికి కనుపించే నమ్మనివారే తమకు తెలియని తమ లోతులలో నమ్మేవారు కూడ) అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు (బుద్ధి పనిచేయడంలో లేదా పనిచేసినపుడు మాత్రమే వెల్లడి కానయేవి) ఒకటే (లక్ష్యసిద్ధిలో భాగస్థులు కావడం లేదా పాల్గొనడం) అని ధ్వనింపచేసే (బయటపడే విషయాల లోతులలో ధ్వనింపచేసే లేదా అత్యంత గుంభనంగా నిగూఢంగా ధ్వనించే) ఇరు పక్షాల (నమ్మే మరియు నమ్మని వాళ్ళ) దృక్పథాల (ఆరంభ ఉనికి సంబంధ వీక్షణాల) పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే (బయటపడే లేదా బయటికి చెప్పబడే మాటలలో గుంభనంగా ఇమిడిపోయేలా చేయబడే) వాస్తవాలను (మాట్లాడే వారికి అలా అని ఈషణ్మాత్రం తెలియబడని వాస్తవాలను లేదా మూల స్థాయి వాస్తవాలను) నిగ్గు తేల్చడానికి (వాస్తవాలుగా లేదా వాస్తవాలు అని నిగ్గు తేల్చడానికి) అది ఏది (ఆ వాస్తవం ఏమిటి) మరియు ఏ యోచనలు (బుద్ధి సంబంధంగా ఉత్పన్నమయే యోచనలు) ఏకంతో (ఎవరెవరి ఏకంతో) ఏకీభవిస్తున్నాయి అనేది నీకు (మూల ప్రాణానికి) అపుడు అవగతం కావచ్చును (అవుతుంది).

6) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

7) అర్థం కాకపోవడానికి అవకాశం ఉన్నదిగా అర్థం అయినా కాకపోయినా, ప్రస్తుత ప్రశ్న విషయం పంపకపు మూల సూత్రాల కార్యక్రమంలో భాగం అని తెలియనగును.

ప్రశ్న నెం.0256

ప్రశ్న నెం.0256 (7-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - స్వాభావిక మరియు మానసిక స్థితి పరమైన మెరుగుదల".

1) "కనుక ఆదిక్యత ప్రదర్శించే ఒక వర్గానికి వేరొక వర్గం పైకి కనపడే లాగానే తల వంచడం, గందరగోళాలను సృష్టించడం కోసం మరియు నిష్ఠురమైన స్ఫురణ పనిచేయని కారణం గానూ వాస్తవాలను వెనక్కి నెట్టి తమ వాదనను బలపరుచుకోవడం లేదా ఎదుటి వారి వాదనను తేలిపోయేలా చేయడం చేస్తూ నమ్మనివారు నమ్మేవారు అనే ఉభయులు స్థిరత్వం లేని ఒకే ప్రమాణపు పరిధిని పట్టుకుని వ్రేళ్ళాడుతున్నారు. అవి రెండు అని భావించకు, అర్థం పరంగా భిన్నంగా ఉండేలా ఏకం అనే ధ్యేయం రెండుగా గోచరింపచేసుకుంటుంది. ఆ రెండిటినీ కనిపెట్టే నిమిత్తం స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి సంస్కరణ పరమైన మెరుగుదలకై ఇప్పటివరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణకు మాత్రమే కాక చక్కటి ప్రశ్నలు పడడాన్ని చూసినందుకు నేను మరొకసారి కరతాళ ధ్వనులు చేస్తున్నాను" - 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0256 - ప్రశ్న నెం.0256 (7-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - స్వాభావిక మరియు మానసిక స్థితి పరమైన మెరుగుదల".

1) "కనుక ఆదిక్యత ప్రదర్శించే ఒక వర్గానికి వేరొక వర్గం పైకి కనపడే లాగానే తల వంచడం, గందరగోళాలను సృష్టించడం కోసం మరియు నిష్ఠురమైన స్ఫురణ పనిచేయని కారణం గానూ వాస్తవాలను వెనక్కి నెట్టి తమ వాదనను బలపరుచుకోవడం లేదా ఎదుటి వారి వాదనను తేలిపోయేలా చేయడం చేస్తూ నమ్మనివారు నమ్మేవారు అనే ఉభయులు స్థిరత్వం లేని ఒకే ప్రమాణపు పరిధిని పట్టుకుని వ్రేళ్ళాడుతున్నారు. అవి రెండు అని భావించకు, అర్థం పరంగా భిన్నంగా ఉండేలా ఏకం అనే ధ్యేయం రెండుగా గోచరింపచేసుకుంటుంది. ఆ రెండిటినీ కనిపెట్టే నిమిత్తం స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి సంస్కరణ పరమైన మెరుగుదలకై ఇప్పటివరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణకు మాత్రమే కాక చక్కటి ప్రశ్నలు పడడాన్ని చూసినందుకు నేను మరొకసారి కరతాళ ధ్వనులు చేస్తున్నాను" - 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.255 విషయం "కె. కోర్సు విషయాలు - అనుకూల మరియు ప్రతికూల స్ఫురణలు" కి కొనసాగింపు అని సాధారణంగా చెప్పుకోనగును. కానీ, ఎలా కొనసాగింపు అనేది ప్రత్యేకించి అవసరం మేరకు చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే, దీని ముందరి ప్రశ్న విషయంలో "అపుడు ఏదీ కలవకుండా ఏదీ కలపకుండా ఏకం యొక్క స్వర సహితమైన చర్చనీయాంశాలను మాట్లాడే రీతులలో లేదా తీరులలో రెండిటికి రెండూ విభిన్నంగా ఉండే అర్థాల అనుకూల మరియు ప్రతికూల స్ఫురణల గురించి ఒక నిర్ణయానికి రావడాన్ని నీకు నీవుగానే అవలోకిస్తావు" అని మూల ప్రాణానికి చెపుతూ, "ఎవరికి వారుగా ఉభయులు ఇరువురూ అదే నమ్మనివారు అదే నమ్మేవారు కూడ అని చెప్పే లాగ ఇరువురి ధ్యేయాలు ఒకటే అని ధ్వనింపచేసే ఇరు పక్షాల దృక్పథాల పార్శ్వాన్ని ధ్వనింపులలో పెట్టే వాస్తవాలను నిగ్గు

తేల్చడానికి అది ఏది మరియు ఏ యోచనలు ఏకంతో ఏకీభవిస్తున్నాయి అనేది నీకు అపుడు అవగతం కావచ్చును" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో ఆ "ఇరువురి ధ్యేయాలు ఒకటే" అనే దానికి వివరణగా "వాస్తవాలను వెనక్కి నెట్టి తమ వాదనను బలపరుచుకోవడం లేదా ఎదుటి వారి వాదనను తేలిపోయేలా చేయడం చేస్తూ నమ్మనివారు నమ్మేవారు అనే ఉభయులు స్థిరత్వం లేని ఒకే ప్రమాణపు పరిధిని పట్టుకుని వ్రేళ్ళాడుతున్నారు" (ఇది ప్రస్తుత మానవ సమాజం యొక్క సాధారణ నైజంగా, ప్రవర్తనా రీతిగా మరియు తీరుగా ఒక రకంగా ప్రస్ఫుటంగానే తెలియనవుతుంది) అని స్పష్టం చేస్తూ, "అపుడు నీకు అవగతం కావచ్చును" అనే దానికి కొనసాగింపుగా, వివరణగా, మూల ప్రాణానికి తెలియని లోతులలో కలిగిన అవగాహన ఏమిటి అనేది మూల ప్రాణానికి తెలియబడేలా "అవి రెండు అని భావించకు, అర్థం పరంగా భిన్నంగా ఉండేలా ఏకం అనే ధ్యేయం రెండుగా గోచరింపచేసుకుంటుంది. ఆ రెండిటినీ కనిపెట్టే నిమిత్తం స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి పరమైన మెరుగుదలకై ఇప్పటివరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణకు మాత్రమే కాక, చక్కటి ప్రశ్నలు పడడాన్ని చూసినందుకు నేను మరొకసారి కరతాళ ధ్వనులు చేస్తున్నాను" అని మూల ప్రాణానికి మాస్టరు స్థాయి చేత చెప్పబడింది.

3) ఇందులో ప్రత్యేకించి గమనించవలసిన విషయం ఏమిటి అంటే "ఇప్పటివరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణ" అనేది మాస్టరు గారి ద్వారా జరిపించబడిన అనుష్ఠానం వగైరాకి సంబంధించి ప్రతికూల స్ఫురణ అని, చక్కటి ప్రశ్నలు పడడం అనేది అనుకూల స్ఫురణ సంబంధంగా జరిగే ప్రక్రియ అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) కనుక ఆదిక్యత ప్రదర్శించే ఒక వర్గానికి వేరొక వర్గం పైకి కనపడే లాగానే తల వంచడం, గందరగోళాలను సృష్టించడం కోసం మరియు నిష్ఠురమైన స్ఫురణ పనిచేయని కారణంగానూ వాస్తవాలను వెనక్కి నెట్టి తమ వాదనను బలపరుచుకోవడం లేదా ఎదుటి వారి వాదనను తేలిపోయేలా చేయడం చేస్తూ నమ్మనివారు నమ్మేవారు అనే ఉభయులు స్థిరత్వం లేని ఒకే ప్రమాణపు పరిధిని పట్టుకుని వ్రేళ్ళాడుతున్నారు. కనుక ఆదిక్యత ప్రదర్శించే ఒక వర్గానికి (ఆదిక్యత ప్రదర్శించడం అనేది కేవలం మేథో సంబంధం. మేథావి మహానుభావులే ఆధిక్యత ప్రదర్శించే ఒక వర్గం. ఆ వర్గానికి) వేరొక వర్గం (మేథావితనం లేని సామాన్య జనానీకం) పైకి కనపడే లాగానే తల వంచడం (ఇది సర్వ సాధారణ సామాజిక నైజంగా సృష్టి యందు అంతటా ఉన్నటువంటిదే, స్పష్టంగా తెలియనయేదే, సమస్త రంగాల మానవ వ్యవహారాలలో స్పష్టంగా కనుపిస్తున్నటువంటిదే) గందరగోళాలను సృష్టించడం కోసం (ఇది దీని ముందరి వాక్య భాగానికి భిన్నంగా కేవలం మేథావి వర్గానికి మాత్రమే సంబంధించిన విషయం అని ముందుగా తెలియనగును. మేథావి వర్గం గందరగోళాలను సృష్టించడం ఎందుకు అనే ప్రశ్నను వేసుకుని, సమాధానం చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. ఎక్కడో ఏదో జరిగి సామాన్య జనానీకానికి మేథస్సు కలిగితే, తమ ఆధిక్యతకు భంగం వాటిల్లే అవకాశం గనుక, అలాంటి దానికి

ఏమాత్రం అవకాశం కలగకుండా చేయడమే, ఇది మానవ సమాజంలో -ముఖ్యంగా రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలలో- తేటతెల్లంగా కనుపిస్తుంది, తెలియనవుతుంది) మరియు నిష్ఠురమైన స్ఫురణ (మరియు నిష్ఠురమైన లేదా ముట్టుకుంటే కాల్చివేసే నిప్పు కణిక లాంటి నిజమైన స్ఫురణ -ఎందుకు అంటే మేథస్సు మాత్రమే కేవలంగా పనిచేస్తోంది గనుక-) పనిచేయని కారణంగానూ వాస్తవాలను వెనక్కి నెట్టి (వాస్తవం అనేది తెలిసి దానిని పట్టించుకోకపోవడం కాదు అని, వాస్తవం అంటే ఏమిటి అనేది ఈషణ్మాత్రం తెలియకపోవడం అనే దానికి ప్రస్తుత సందర్భానికి వాస్తవాలను వెనక్కి నెట్టడంగా తీసుకోనగును) తమ వాదనను బలపరుచుకోవడం లేదా ఎదుటివారి వాదనను తేలిపోయేలా చేయడం చేస్తూ (ఇది మేథావి వర్గం లోని వారికే -ముఖ్యంగా రాజకీయ రంగంలో ఉన్న వారికే- సంబంధించింది అని తెలియనగును. ఇది వాదనకు సంబంధించిన ప్రతి సందర్భంలోనూ చూడనవుతుంది) నమ్మినివారు నమ్మేవారు అనే ఉభయులు (మేథావి వర్గం లోని వారే) స్థిరత్వం లేని ఒకే ప్రమాణపు పరిధిని (పరిమితత్వాన్ని) పట్టుకుని వ్రేళ్ళాడుతున్నారు (ఆధిక్యత కనబరచడమే ధ్యేయంగా).

5) అవి రెండు అని భావించకు, అర్థం పరంగా భిన్నంగా ఉండేలా ఏకం అనే ధ్యేయం రెండుగా గోచరింపచేసుకుంటుంది. అవి రెండు అని భావించకు (ఇది మూల ప్రాణానికి చెప్పబడిన విషయంగా తెలియనగును) అర్థం పరంగా భిన్నంగా ఉండేలా ఏకం అనే ధ్యేయంగా గోచరింపచేసుకుంటుంది (గోచరింపచేసుకునేలా చేయబడుతుంది).

6) ఆ రెండిటినీ కనిపెట్టే నిమిత్తం స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి సంస్కరణ పరమైన మెరుగుదలకై ఇప్పటివరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణకు మాత్రమే కాక, చక్కటి ప్రశ్నలు పడడాన్ని చూసినందుకు నేను మరొకసారి కరతాళ ధ్వనులు చేస్తున్నాను. ఆ రెండిటినీ (గోచరించే రెండిటినీ) కనిపెట్టే (మూల ప్రాణం కనిపెట్టే) నిమిత్తం స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి సంస్కరణ పరమైన మెరుగుదలకై ఇప్పటివరకు (యోగ ఆరంభం ముందు వరకు) పొందిన విధుల నిర్వహణ (ఈ విధుల నిర్వహణ అనేది కేవలం ఆధ్యాత్మిక జీవనానికి మాత్రమే సంబంధించింది, అది కూడ అనుష్ఠానం అనే బ్రాహ్మణ వర్ణపు ప్రక్రియ మాత్రమే అని, ఇది మాస్టరు గారికి వస్తుతః సంబంధించింది అని, మాస్టరు గారి స్థూలం ద్వారా యోగ క్రియలకు, ప్రక్రియలకు, ప్రయోగాలకు గురి అవుతున్న మూల ప్రాణానికి కూడ వర్తిస్తుంది అని తెలియనగును) పట్ల నీ (మూల ప్రాణం యొక్క, పైన చెప్పుకున్న మాదిరిగా) స్ఫురణ (ఇది లక్ష్యానికి దారి తీయలేని ప్రతికూల స్ఫురణ మాత్రమే అని, కాకపోతే తదుపరి అసలైన ప్రక్రియలకు ఒక రకంగా ప్రాథమిక వనరు అని తెలియనగును) మాత్రమే కాక, చక్కటి ప్రశ్నలు పడడాన్ని (ఇది యోగ సంబంధం, అనుకూల స్ఫురణ సంబంధం అని తెలియనగును) చూసినందుకు (మాస్టరు స్థాయి చూసినందుకు) నేను (మాస్టరు స్థాయి) మరొకసారి కరతాళ ధ్వనులు చేస్తున్నాను.

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) పైన 3వ పేరాలో చెప్పుకున్న విషయమే తెలియదగిన విషయం అని తెలియనగును.

ప్రశ్న నెం.0257

ప్రశ్న నెం.0257 (9-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ స్ఫురణను లేదా విభ్రమ ఏకంను వర్ణించుకోవడం".

1) "విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణను కొనసాగించడానికి మరియు విభిన్న రూపాకృతులలో విభిన్నంగా ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం అనే ఆయనను వర్ణించుకోవడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది, అలాంటి ప్రశ్నలు వేయడం ద్వారానూ మరియు సమస్యను నీకు నీవుగా పరిష్కరించుకునేటంత ప్రతిభావంతమైన స్ఫురణ ప్రభావాన్ని మెదడులో ఇంకించడం -కానీ అది శబ్ద గ్రాహక కర్ణభేరి లోని ధ్వనింపును వినియోగించుకునే పద్ధతిగా మాత్రమే- అనే నాది అయిన పరిష్కార మార్గం ద్వారా అర్థాన్ని వెలికితీయడానికిన్నీ అదే దేహ వ్యవస్థను తీర్చిదిద్దుతుంది. ఇది జబ్బులను నయంచేసే మందులు ఇవి అని తెలిపే ఫలితంగా మందులు వ్రాసి ఇచ్చే వైద్య పరమైన సలహాలు ఇవ్వడం లాంటిది కాదు, ఇది సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించేలా లేదా కవనం అల్లేలా కర్తను బాగుచేయడం, కర్మతో కూడిన గుణ విశేషాన్ని క్రియాన్వయం చేయడం చేసేది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0257 - ప్రశ్న నెం.0257 (9-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ స్ఫురణను లేదా విభ్రమ ఏకంను వర్ణించుకోవడం".

1) "విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణను కొనసాగించడానికి మరియు విభిన్న రూపాకృతులలో విభిన్నంగా ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం అనే ఆయనను వర్ణించుకోవడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది, అలాంటి ప్రశ్నలు వేయడం ద్వారానూ మరియు సమస్యను నీకు నీవుగా పరిష్కరించుకునేటంత ప్రతిభావంతమైన స్ఫురణ ప్రభావాన్ని మెదడులో ఇంకించడం -కానీ అది శబ్ద గ్రాహక కర్ణభేరి లోని ధ్వనింపును వినియోగించుకునే పద్ధతిగా మాత్రమే- అనే నాది అయిన పరిష్కార మార్గం ద్వారా అర్థాన్ని వెలికితీయడానికిన్నీ అదే దేహ వ్యవస్థను తీర్చిదిద్దుతుంది. ఇది జబ్బులను నయంచేసే మందులు ఇవి అని తెలిపే ఫలితంగా మందులు వ్రాసి ఇచ్చే వైద్య పరమైన సలహాలు ఇవ్వడం లాంటిది కాదు, ఇది సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించేలా లేదా కవనం అల్లేలా కర్తను బాగుచేయడం, కర్మతో కూడిన గుణ విశేషాన్ని క్రియాన్వయం చేయడం చేసేది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.256 విషయం "కె కోర్సు విషయాలు - స్వాభావిక మరియు మానసిక స్థితి పరమైన మెరుగుదల" కి కొనసాగింపు అని దీని ముందరి ప్రశ్న విషయం లోని చివరి పదాలు అయిన "స్వాభావిక స్థితి పరమైన మరియు మానసిక స్థితి సంస్కరణ పరమైన మెరుగుదలకై ఇప్పటి వరకు పొందిన విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణకు మాత్రమే కాక, చక్కటి ప్రశ్నలు పడడాన్ని (వగైరా)" కి కొనసాగింపుగా, ప్రస్తుత ప్రశ్న విషయం లోని ప్రారంభ పదాలు అయిన "విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణను కొనసాగించడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది" అనే వాటి దృష్ట్యా చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని ఎంతో ప్రత్యేకంగా, విశేషంగా చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "విధుల నిర్వహణ పట్ల స్ఫురణ" గురించి మరియు "చక్కటి ప్రశ్నలు పడడం" గురించి చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో "విధుల నిర్వహణ పట్ల స్ఫురణ" కు కొనసాగింపుగా ఏమి జరగాలి అనే దానికి సంబంధించి "విభిన్న రూపాకృతులలో విభిన్నంగా ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం అనే ఆయనను వర్ణించుకోవడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది" అని చెపుతూ, "చక్కటి ప్రశ్నలు పడడం" అనే దానికి సంబంధించి, "అలాంటి ప్రశ్నలు వేయడం ద్వారానూ మరియు సమస్యను నీకు నీవుగా పరిష్కరించుకునేటంత ప్రతిభావంతమైన స్ఫురణ ప్రభావాన్ని మెదడులో ఇంకించడం అనే నాది అయిన పరిష్కార మార్గం ద్వారా అర్థాన్ని వెలికితీయడానికిన్నీ అదే నీ దేహ వ్యవస్థను తీర్చిదిద్దుతుంది" అనే దానికి ప్రశ్న విషయం నెం.250 విషయం "కె. కోర్సు విషయాలు - సంకేతాత్మక పదాలను కూర్పు చేయడం" లోని ఒకానొక ప్రక్రియ పరమైన విషయాంశానికి మరింత ప్రక్రియ పరమైన వివరణగా, ఒక వాక్యానికి సమగ్ర రూపు కలిగించడానికి సంబంధించే విధంగా ప్రస్తుత వాక్యం లోని ముఖ్య భాగాలు అయిన కర్త, కర్మ, క్రియ లను అర్థవంతంగా ఉపయోగించడం సంబంధంగా అత్యంత క్లుప్తంగా, సంక్షిప్తంగా, నిగూఢంగా వివరించబడింది.

3) ఇందులో గుర్తించదగిన, గ్రహించదగిన విషయం ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణలో తెలియనవుతుంది. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణను కొనసాగించడానికి మరియు విభిన్న రూపాకృతులలో విభిన్నంగా ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం అనే ఆయనను వర్ణించుకోవడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది. విధుల నిర్వహణ పట్ల నీ (మూల ప్రాణం యొక్క) స్ఫురణను (మూల ప్రాణానికి దాని యొక్క ఏకం లేదా నిల్/ ఏకం బిందువు నుండి గుర్తించదగని విధంగా వచ్చే స్ఫురణ. మూల ప్రాణానికి మూల స్థాయి సంబంధమైన విషయంగా చెప్పుకున్నప్పటికీ, విధుల నిర్వహణ అనేది మూల ప్రాణం యొక్క స్థూల స్థాయి సంబంధమే అని తెలియనగును) కొనసాగించడానికి మరియు విభిన్న రూపాకృతులలో ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం (ఈ మాటలు

అన్నపుడు, తెలియవలసిన అత్యద్భుతమైన విషయం ఏమిటి అంటే ప్రాణానికి క్రింది స్థాయిది అయిన ఏకం లేదా విభ్రమ స్ఫురణ/ భ్రమింపచేసే ఏకం అనేది తాను యథాతథంగా కాక, క్రిందికి దిగి వచ్చిన స్థాయిలలో మేథస్సు మొదలుకుని కలిగే/ చేసుకునే భావనలు, కలిగే/ చేసుకునే ఆలోచనల వరకు సమస్తమూనూ అని, ప్రాణం అనే ఏకం అనేకం అయిన మాదిరిగా. దీని లోతులు అగ్రాహ్యములు అని తెలియనగును) అనే ఆయనను (ఈ మాట వస్తుతః వన్ పాయింటు సంబంధమే అయినప్పటికీ, వర్ణించుకోవడం అనే మాటకు సంబంధించి మాస్టరు స్థాయికి మాత్రమే అన్వయించనవుతుంది, కవుల వర్ణనలకు ఆధారం అయిన ఆకాశం అసలైన ఆకాశానికి భిన్నమైనది, క్రింది స్థాయిది అనే సామ్యంగా. కానీ, వ్యక్తి సంబంధంగా, దానిని "ఆయనను" అని చెప్పడం లోని విశేషం చెప్పుకుని తీరవలసినదే. ప్రస్తుత అన్వయం మూల ప్రాణ స్థూలానికి సంబంధించింది గనుక, ఆ స్థాయిని కూడ వ్యక్తీకరించి లేదా వ్యక్తి సంబంధంగా చేసి చెప్పబడింది అనేది విషయం) వర్ణించుకోవడానికి (వర్ణించడానికి కాదు అని, ఈ రెండిటి మధ్యన ఉన్న సూక్ష్మమైన అంతరం గుర్తించనగును, గ్రహించడం అసాధ్యమే అయినప్పటికీ) నీ (మూల ప్రాణం యొక్క) స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) (స్వ లేదా సంకల్పం యొక్క భావిక/ భవ సంబంధమైన సంకల్పం అంటే సంకల్ప పటిమయే అనేది ఇక్కడి విషయం) యొక్క అదే ఆతురత (ఆతురత అనేది స్థూలాల సంబంధంగా స్థూలాలకు అందుబాటులో లేని లేదా స్థూలాలలో అవశ్యంగా పనిచేసేదిగా మహాపర నిర్వాణిక్ తలానికి కుతూహలంగా సంబంధించి ఉన్నప్పటికీ, అది వస్తుతః సంకల్పానికి సంబంధించింది అనేది విషయం) నిన్ను (మూల ప్రాణాన్ని) అనుమతిస్తుంది (క్రింది స్థాయిది పై స్థాయిని అనుమతించడం అనేది విడ్డూరమే కదా. అది కేవలం ఒక రకంగా స్థూల స్థాయిల విషయమే. కానీ, నిష్క్రియాత్మకమైన మూల ప్రాణం క్రియాత్మకం కావడానికి మూల ప్రాణం నుండి బయటపడిన క్రియాత్మక శక్తియే పనిచేయవలసిన అవసరం కదా, వస్తుతః యోగ క్రియలు, ప్రక్రియలు, ప్రయోగాల సంబంధంగా మాస్టరు స్థాయిని పరిగణనలోకి తీసుకోకుండా. ఇది కూడా ఒక రకంగా విడ్డూరమే, కానీ మూల స్థాయిల వాస్తవం).

5) అలాంటి ప్రశ్నలు వేయడం ద్వారానూ మరియు సమస్యను నీకు నీవుగా పరిష్కరించుకునేటంత ప్రతిభావంతమైన స్ఫురణ ప్రభావాన్ని మెదడులో ఇంకించడం -కానీ అది శబ్ద గ్రాహక కర్ణభేరి ధ్వనింపును వినియోగించుకునే పద్ధతిగా మాత్రమే- అనే నాది అయిన పరిష్కార మార్గం ద్వారా అర్థాన్ని వెలికితీయడానికిన్నీ అదే నీ దేహ వ్యవస్థను తీర్చిదిద్దుతుంది. ((నీకు నీవుగా (మూల ప్రాణం తానుగా), నాది (వన్ పాయింటుది), అదే (విధుల నిర్వహణ స్ఫురణయే), నీ (మూల ప్రాణ స్థూలం యొక్క). ప్రక్రియ పరమైన సాంకేతికతను ప్రక్కన పెట్టి, విషయం తెలియనయినదే)).

6) ఇది జబ్బులను నయంచేసే మందులు ఇవి అని తెలిపే ఫలితంగా మందులు వ్రాసి ఇచ్చే వైద్య పరమైన సలహాలు ఇవ్వడం లాంటిది కాదు, ఇది సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా

నిరూపించేలా లేదా కవనం అల్లేలా కర్తను (కర్తృ పదాన్ని) బాగుచేయడం, కర్మతో (కర్మ పదంతో) కూడిన గుణ విశేషాన్ని (విశేషమైన లేదా దేని చేతనూ పోల్చదగని గుణగణాలను) క్రియాన్వయం (క్రియా పదంగా లేదా క్రియగా చోటు చేసుకునే రీతిగా అన్వయం) చేయడం చేసేది. (కర్త కర్మ క్రియలతో వాక్య నిర్మాణం చేయడాన్ని సృష్టి లక్ష్య సిద్ధి సంబంధమైన ప్రక్రియలతో ఎంతో నిగూఢంగా పోల్చి చెప్పబడుతోంది అని మాత్రమే ప్రస్తుతానికి తెలియనగును. కాకపోతే, దాని ప్రక్రియ పరమైన లోతులు మూల స్థాయిల సంకల్పానికి, సంకల్ప పటిమకు మాత్రమే సంబంధించి ఉన్నాయి అని తెలియనగును. అంతేకాదు, ఇక్కడ ఉద్దేశ్య పూర్వకంగానే వివరణ కూడ వివరమించుకోబడింది అని కూడ తెలియనగును).

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) విషయం మూల ప్రాణానికి మాత్రమే సంబంధించింది అని తెలియవస్తున్నప్పటికీ, ఆనందంగా చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే మూల ప్రాణానికి మాత్రమే పరిమితం అయిన ఈ లోతుల ప్రక్రియ ప్రస్తుత వర్తమాన కార్యక్రమం అయిన గూగుల్ మీట్ ద్వారా యోగ సాధకుల మూలాల సంబంధంగా స్థూలాల మాధ్యమంగా వాస్తవిక రీతిలో ప్రతిబింబించబడుతోంది, జరిపించబడుతోంది అని.

ప్రశ్న నెం.0258

ప్రశ్న నెం.0258 (11-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం".

1) "ఎందుకు అంటే అయస్కాంతత్వం, అంటే అయస్కాంత తరంగం, ద్వారా స్థూలాకృతికి సంబంధించిన నీ స్ఫురణ ఆ రోగ నిదానాన్ని ఇంకా బాగా కలిగిస్తుంది అనే ప్రభావంతో రోగులను సంతృప్తిపరచడం అనే ఫలితం రూపంగా కేవలం ఊహా కార్యక్రమాల ద్వారా సమస్యకు మంగళం పలికేలా సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించాలి లేదా కవనం అల్లాలి గనుక. ఈ ఊహా కార్యక్రమాన్ని రెప్పపాటు కాలపు హటాత్తు నేత్ర వీక్షణంతో సమానంగా తీసుకోవచ్చు, ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు సంతృప్తిపరుచుకునేలా చేయడానికి. అయినా రికార్డు చేయడం కోసం మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను డెవలప్ చేసే ప్రధాన కారణంలో ఇంకింపచేసే ఫలితాల కోసం తగిన రూపంలో నీకు నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని నేనే కావచ్చు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0258 - ప్రశ్న నెం.0258 (11-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం".

1) "ఎందుకు అంటే అయస్కాంతత్వం, అంటే అయస్కాంత తరంగం, ద్వారా స్థూలాకృతికి సంబంధించిన నీ స్ఫురణ ఆ రోగ నిదానాన్ని ఇంకా బాగా కలిగిస్తుంది అనే ప్రభావంతో రోగులను సంతృప్తిపరచడం అనే ఫలితం రూపంగా కేవలం ఊహా కార్యక్రమాల ద్వారా సమస్యకు మంగళం పలికేలా సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించాలి లేదా కవనం అల్లాలి గనుక. ఈ ఊహా కార్యక్రమాన్ని రెప్పపాటు కాలపు హటాత్తు నేత్ర వీక్షణంతో సమానంగా తీసుకోవచ్చు, ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు సంతృప్తిపరుచుకునేలా చేయడానికి. అయినా రికార్డు చేయడం కోసం మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను డెవలప్ చేసే ప్రధాన కారణంలో ఇంకింపచేసే ఫలితాల కోసం తగిన రూపంలో నీకు నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని నేనే కావచ్చు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం ఒక పెద్ద వాక్యం లోని రెండవ భాగంగా ఆ వాక్యం లోని మొదటి భాగం అయిన దీని ముందరి ప్రశ్న విషయం నెం.257 విషయం "కె. కోర్సు విషయాలు - విభ్రమ స్ఫురణను లేదా భ్రమింపచేసే ఏకంను వర్ణించుకోవడం" కి కొనసాగింపు అని చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనేది వివరంగా చెప్పుకుంటే మాత్రమే తెలియనయేది. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "విధుల నిర్వహణ పట్ల నీ స్ఫురణను కొనసాగించడానికి మరియు విభిన్న రూపాకృతులలో విభిన్నంగా ఉండే ఆ విభ్రమ స్ఫురణ లేదా భ్రమింపచేసే ఏకం అనే ఆయనను వర్ణించుకోవడానికి నీ స్వాభావిక సంకల్పం (సంకల్ప పటిమ) యొక్క అదే ఆతురత నిన్ను అనుమతిస్తుంది, అలాంటి ప్రశ్నలు వేయడం ద్వారానూ మరియు నీకు నీవుగా పరిష్కరించుకునేటంత ప్రతిభావంతమైన స్ఫురణ ప్రభావాన్ని మెదడులో ఇంకించడం అనే నాది అయిన పరిష్కార మార్గం ద్వారా అర్థాన్ని వెలికితీయడానికిన్నీ అదే నీ దేహ వ్యవస్థను తీర్చిదిద్దుతుంది. ఇది జబ్బులను నయంచేసే మందులు ఇవి అని తెలిపే ఫలితంగా మందులు వ్రాసి ఇచ్చే వైద్య పరమైన సలహాలు ఇవ్వడం లాంటిది కాదు. ఇది సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించేలా లేదా కవనం అల్లేలా కర్తను బాగుచేయడం, కర్మతో కూడిన గుణ విశేషాన్ని క్రియాన్వయం చేయడం" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో ఒక వాక్యంగా నిరూపించడం లేదా కవనం అల్లడం అనేది "నీ స్ఫురణ ఆ రోగ నిదానాన్ని ఇంకా బాగా కలిగిస్తుంది అనే ఆ ప్రభావంతో రోగులను (లేదా లక్ష్య సంబంధ కార్య రీతికి సంబంధించి ఉండకపోవడం అనే రోగానికి గురి అయిన రోగులను లేదా మేథో మహానుభావులను) సంతృప్తిపరచడం (అపసవ్య మార్గ నుండి సవ్య మార్గం వైపుకు మళ్ళేలా బాగుచేయడం, సవ్య మార్గంలో ముందుకు వెళ్ళేలా చేయడం) అనే ఫలితం రూపంగా కేవలం ఊహా కార్యక్రమాల ద్వారా సమస్యకు మంగళం పలకడం కోసమే" అని చెబుతూ, "ఈ ఊహా కార్యక్రమాన్ని రెప్పపాటు కాలపు హటాత్తు నేత్ర వీక్షణంతో

సమానంగా తీసుకోవచ్చును, ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు సంతృప్తిపరుచుకోవడానికి" అని ఉద్ఘాటిస్తూ, "అయినా రికార్డు చేయడం కోసం మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను డెవలప్ చేసే ప్రధాన కారణంలో ఇంకింపచేసే ఫలితాల కోసం తగిన రూపంలో నీకు నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని నేనే కావచ్చు" అని వన్ పాయింటు యొక్క మాటగా మాస్టరు స్థాయి ద్వారా మూల ప్రాణానికి చెప్పబడింది (లోతులు వివరణలో).

3) ఇందులో తెలియదగిన ముఖ్యమైన విషయం ఏమిటి అంటే లోతులు ప్రాథమికంగా బయటపడని సంకల్పమే లేదా మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పమే సమస్య కాగా, ఆ సమస్యకు లేదా సృష్టి లక్ష్యానికి పరిష్కారం లేదా సిద్ధి అనేది అదే మూల ప్రాణం ద్వారా/ చేత చేయించబడుతోంది అని, దానికి సంబంధించిన మూల సూత్ర పరమైన కార్య రీతులే అత్యంత గుంభనంగా యోగ రికార్డులలో -ప్రస్తుతానికి కె కోర్సులో- వెల్లడించబడుతున్నాయి అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఎందుకు అంటే అయస్కాంతత్వం, అంటే అయస్కాంత తరంగం, ద్వారా స్థూలాకృతికి సంబంధించిన నీ స్ఫురణ ఆ రోగ నిదానాన్ని ఇంకా బాగా కలిగిస్తుంది అనే ఆ ప్రభావంతో రోగులను సంతృప్తిపరచడం అనే ఫలితం రూపంగా కేవలం ఊహా కార్యక్రమాల ద్వారా సమస్యకు మంగళం పలికేలా సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించాలి లేదా కవనం అల్లాలి గనుక. ఎందుకు అంటే (సామాజిక రోగ నిదానాన్ని మించి, సృష్టి లక్ష్య సంబంధ కార్య రీతికి సంబంధించి ఉండకపోవడం అనే రోగం నుండి విముక్తం చేయడానికి) అయస్కాంతత్వం, అంటే అయస్కాంత తరంగం, ద్వారా (గత జన్మల గొప్ప స్థాయిల దృష్ట్యా, యోగం వైపుకు ఆకర్షించబడడమే తప్ప, వాళ్ళు కావాలని చేసేది కాదు అనేది విషయం) స్థూలాకృతికి సంబంధించిన నీ (మూల ప్రాణం యొక్క) స్ఫురణ ఆ రోగ నిదానాన్ని (సామాజిక రోగ నిదానాన్ని మించి, జన్మకు కారణమైన సృష్టి లక్ష్యానికి సంబంధించిన రోగ నిదానాన్ని) ఇంకా బాగా కలిగిస్తుంది అనే ఆ ప్రభావంతో రోగులను (పైన చెప్పుకున్నదే) సంతృప్తిపరచడం (పైన చెప్పుకున్నదే) అనే ఫలితం రూపంగా ఊహా కార్యక్రమాల (స్ఫురణకు అనుగుణం, కొనసాగింపు అయిన కేవలం ఊహా/ భావనా కార్యక్రమాల) ద్వారా సమస్యకు (పైన చెప్పుకున్నదే) మంగళం పలికేలా సమగ్ర అర్థవంతమైన సూక్తిని/ సూత్రాన్ని వ్యక్తం చేసే పద సముదాయాన్ని సమగ్ర రూపు కలిగిన ఒక వాక్యంగా నిరూపించాలి లేదా కవనం అల్లాలి గనుక (దీని ముందరి ప్రశ్న విషయంలో వివరించుకున్నదే. దీనిలో యోగ సాహిత్యం యొక్క అనితర సాధ్యమైన సృష్ట్యాతీత విశిష్టత గుంభనంగా వెల్లడించబడడం గమనించనగును).

5) ఈ ఊహా కార్యక్రమాన్ని రెప్పపాటు కాలపు హటాత్తు నేత్ర వీక్షణంతో సమానంగా తీసుకోవచ్చును. ఈ ఊహా కార్యక్రమాన్ని (స్ఫురణకు లేదా స్థూల స్ఫురణకు అనుగుణం,

కొనసాగింపు అయిన ఊహా కార్యక్రమాన్ని) రెప్పపాటు కాలపు హటాత్తు నేత్ర వీక్షణంతో సమానంగా తీసుకోవచ్చును.

6) ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు సంతృప్తిపరుచుకునేలా చేయడానికి. ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల (స్థూల స్ఫురణ ఋజువు చేయడాలు అంటే స్థూలంలో స్ఫురణ లేదా స్థూల స్థాయికి దిగిన మూల స్థాయి స్ఫురణ "యాస్ట్రలుకు మానసిక చిత్రాలను ఘనీభవింపచేసే సామర్థ్యం ఉంది" అనే సూత్రాన్ని ఆధారం చేసుకుని, అనుమానించదగిన నేత్ర దృష్టిని/ స్థూల నేత్ర దృష్టిని మించినదిగా అనుమానించదగని వాస్తవిక ఋజువు అని, కాకపోతే అది మూల ప్రాణానికి తన స్థూలం ద్వారా మాత్రమే జరగనవడానికి సంభవించింది, సాధ్యమైనది, ప్రస్తుతానికి అని చెప్పుకోనయినప్పటికీ) ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు (మూల ప్రాణం తనను) సంతృప్తిపరుచుకునేలా చేయడానికి.

7) అయినా రికార్డు చేయడం కోసం మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను డెవలప్ చేసే ప్రధాన కారణంలో ఇంకింపచేసే ఫలితాల కోసం తగిన రూపంలో నీకు నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని నేనే కావచ్చు. అయినా రికార్డు చేయడం కోసం (రికార్డు చేయవలసిన అవసరం ఏమిటి అనేది మాస్టరు గారి ద్వారా చెప్పబడిన యోగా రికార్డుల పరిశీలన -అంటే చెప్పిన రీతిలో ప్రాక్టీసు చేస్తేనే తప్ప, దానిని మించే విధంగా సాధ్యమయే యోగా రికార్డుల పరిశీలన- అని ఇంతకు ముందు చెప్పుకున్న విషయాన్ని గుర్తు చేసుకోనగును. ఇదే ప్రస్తుత వర్తమానంలో ప్రశ్నలు సమాధానాలు మరియు గూగుల్ మీట్‌లలో జరుగుతున్న విషయం అని చెప్పుకుని ఉన్నటువంటిదే) మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను (మూల ప్రాణం యొక్క దేహ వ్యవస్థను లేదా స్థూల దేహ వ్యవస్థను) డెవలప్ చేసే ప్రధాన కారణంలో (ప్రధాన కారణం ఏది అని ప్రశ్నించుకుంటే, సమాధానం ఏమిటి అంటే మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పమే అని) ఇంకింపచేసే ఫలితాల కోసం (స్థూల స్థాయి ఫలితాల కోసం) తగిన రూపంలో నీకు (మూల ప్రాణానికి) నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని (మాస్టరు స్థాయి ఒక వ్యక్తి కాకపోయినప్పటికీ, మూల ప్రాణం యొక్క స్థూలంలో మాస్టరు స్థాయి అనే ఒక స్థాయిగా -అంటే తాను తానుగా ఉంటూనే- రూపు దిద్దుకోవలసిన అవసరంగా ఇక్కడ "ఒక వ్యక్తి" అని వాడబడింది అని తెలియనగును) నేనే (మాస్టర్ స్థాయియే) కావచ్చు.

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) ఇది మూల ప్రాణం 10వ శూన్య స్థితి స్థాయిగా మారిన దానికి కొనసాగింపుగా, 11వ వేకెంటు శూన్య స్థితి స్థాయిగా కావలసిన అవసరానికి సంబంధించి ఉంది అని కేవలం విషయంగా తెలియనగును.

ప్రశ్న నెం.0259

ప్రశ్న నెం.0259 (13-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం".

1) "ప్రాక్టీసు నిమిత్తం సరయిన మూడ్‌లో వినియోగించుకోబడేలా మెదడుకు అలవాటయేలా చేయడానికి ఈ ప్రక్రియ ప్రత్యేకమైనది గనుక విభ్రమ ఏకం యొక్క స్థాయికి మానసిక స్థితిని తీర్చిదిద్దడానికి ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం యొక్క పొడిగింపు చలనం అనే అదే మూల సూత్ర భావం మేరకు రీతిగా అనువర్తించు. పరిమితికి నీవు చేరుకునే వరకు చేస్తూనే ఉండు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0259 - ప్రశ్న నెం.0259 (13-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం".

1) "ప్రాక్టీసు నిమిత్తం సరయిన మూడ్‌లో వినియోగించుకోబడేలా మెదడుకు అలవాటయేలా చేయడానికి ఈ ప్రక్రియ ప్రత్యేకమైనది గనుక విభ్రమ ఏకం యొక్క స్థాయికి మానసిక స్థితిని తీర్చిదిద్దడానికి ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం యొక్క పొడిగింపు చలనం అనే అదే మూల సూత్ర భావం మేరకు రీతిగా అనువర్తించు. పరిమితికి నీవు చేరుకునే వరకు చేస్తూనే ఉండు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.258 విషయం "కె. కోర్సు విషయాలు - "దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం" కి కొనసాగింపు అని సాధారణ రీతిలో చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని విశిష్టంగా ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే దీని ముందరి ప్రశ్న విషయంలో దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం అనే దానిని మూల ప్రాణానికి అన్వయించి "ఈ తరహాల స్థూల స్ఫురణ ఋజువు చేయడాల ఫలం అనే రోగ నిదానంతో నిన్ను నీవు సంతృప్తిపరుచుకునేలా చేయడానికి" అని వ్యక్తపరుస్తూ, యోగా రికార్డుల ఔన్నత్యాన్ని, అవసరాన్ని ఉగ్గడించేలా "అయినా రికార్డు చేయడం కోసం మరియు ఏకం యొక్క గణనీయమైన మేరకు దేహ వ్యవస్థను డెవలప్ చేసే ప్రధాన కారణంలో ఇంకింపచేసే ఫలితాల కోసం తగిన రూపంలో నీకు నిర్దేశాలను ఇచ్చే ఒక వ్యక్తిని నేనే కావచ్చు" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో "దేహ వ్యవస్థను ఏకం యొక్క గణనీయమైన మేరకు డెవలప్ చేయడం" అనే దానికి మార్గంగా, "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" అనే దానిని స్థూల స్థాయిల ద్వారా జరిపించనయిన ప్రక్రియగా ప్రాక్టీసును ప్రక్రియగా చేయవలసిన అవసరాన్ని "ప్రాక్టీసు నిమిత్తం సరయిన మూడ్‌లో వినియోగించుకోబడేలా మెదడుకు అలవాటయేలా చేయడానికి ఈ ప్రక్రియ ప్రత్యేకమైనది గనుక విభ్రమ ఏకం యొక్క స్థాయికి మానసిక స్థితిని తీర్చిదిద్దడానికి" అనే మాటలలో వివరించడం జరిగింది.

3) ఇందులో సృష్టి లక్ష్యం, దానికి అనుగుణమైన యోగ లక్ష్యం నెరవేరడం అనే దానికి సంబంధించి ప్రాథమికంగా జరగవలసిన ప్రాక్టీసు గురించి వివరించడంలో, యోగం గురించి, యోగా విధానం గురించి, యోగ లక్ష్యం గురించి అత్యంత గుంభనంగా, క్లుప్తంగా, సంక్షిప్తంగా చెప్పబడింది. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ప్రాక్టీసు నిమిత్తం సరయిన మూడ్‌లో వినియోగించుకోబడేలా మెదడుకు అలవాటయేలా చేయడానికి ఈ ప్రక్రియ ప్రత్యేకమైనది గనుక. ప్రాక్టీసు నిమిత్తం (సాధారణ సాంప్రదాయ ఆధ్యాత్మికత సంబంధంగా చెప్పుకుంటే, సాధన అనే మాటకు లేదా ఏమి చేయాలి అని మాత్రమే తప్ప, లోతుల ప్రక్రియ సంబంధంగా ఎలా చేయాలి అనే దానితో సంబంధం లేని మరియు ఎందుకు చేయాలి అనే కనీస ప్రస్తావన కూడ చేయని సాధన అనే మాటకు భిన్నంగా, ప్రాక్టీసు అనే మాట ఇక్కడ యోగ పరమైన లోతుల అర్థంలో యోగ ఆరంభం ముందు వరకు సూచనలు, సంకేతాలు, సమాచారాలు రావడం మాత్రమే తప్ప, వాటి ఆచరణకు సంబంధమే లేని, సంభవమే కాని ప్రస్తుత సృష్టి విధానంలో ఊహకు కూడ అందని విధంగా "ఆచరణ సాధ్య సాధన" -అంటే విషయంగా అందినా అందకపోయినా, అర్థం అయినా కాకపోయినా లక్ష్య సంబంధంగా ఆచరణను అప్రమేయంగా సాధ్యం చేసే సాధన అని చెప్పబడింది. ఆ ప్రాక్టీసు నిమిత్తం) సరయిన మూడ్‌లో (సరయిన భావ స్థితిలో. సరయిన అని అన్నపుడు, ఉండవలసిన రీతిలో ఉండడమే సరయినది అని చెప్పుకోనవుతుంది. అక్షర మూలాల -తెలుగు, ఆంగ్ల పరంగా కూడ- అర్థంలో ఉన్నది అగ్న్యుద్భవమై, ప్రాణ సన్నిభమై, ఉన్న స్థాయిగా/ లో రూపు దిద్దుకోవడం అని చెప్పుకోనవుతుంది. ఇదే తదుపరి మాట అయిన "భావ స్థితిలో" అనే దానిలో కూడ లీలగా ప్రతిబింబిస్తుంది. భావ స్థితిలో అని అన్నపుడు, భవ/ ఆరంభ ఉనికి సంబంధమైన స్థితి -అంటే ఆరంభ ఉనికిగా లేదా వేరుపడిన స్థాయిగా రూపు దిద్దుకున్న దాని కంటె ముందరిది అని చెప్పుకోనగును. ఇక్కడ ప్రత్యేకించి చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే యోగా ప్రాక్టీసు జరిగే సమయంలో -అంటే కూర్చుని, కళ్ళు మూసుకుని, నమస్కారం చేసుకుని, మాస్టరు/ ప్రాక్టీసు నామం తలుచుకుని, చేతులు మోకాళ్ళ మీద ఉంచుకుని, భావన చేసుకోవడం అనే చేసే ప్రక్రియ తదుపరిది అయిన ప్రాక్టీసు జరిగే సమయంలో యోగ సాధకునిది అలాంటి భావ స్థితియే అని, వ్యక్తి పరిధులకు, సృష్టి పరిధులకు అతీతంగా) వినియోగించుకోబడేలా మెదడుకు అలవాటయేలా (యోగ ఆరంభం ముందు వరకు అద్వితీయంగా, అమోఘంగా డెవలప్ అయ్యింది మెదడు లేదా మేథస్సు మాత్రమే, ప్రస్తుత సృష్టి విధానపు లక్ష్య విరుద్ధతకు అనుగుణంగా, యోగ పరంగా అలవాటయేలా చేయవలసింది లక్ష్య సంబంధంగా చక్కదిద్దబడవలసింది మెదడే, మేథస్సే) చేయడానికి ఈ ప్రక్రియ (ప్రాక్టీసు ప్రథమ సంఖ్య ఏకం లేదా వస్తుతః ఉదయం పూట చేసే యోగా ప్రాక్టీసు ప్రక్రియ) ప్రత్యేకమైనది (ఏకం ప్రతి/ వైపుకు ఉద్దేశించబడినది) గనుక.

5) విభ్రమ ఏకం యొక్క స్థాయికి మానసిక స్థితిని తీర్చిదిద్దడానికి. విభ్రమ ఏకం యొక్క స్థాయికి (ఇది ఆరవ ఒప్పందం అయిన "పూర్తి స్ఫురణతో భ్రమింపచేసే దానిని

చేరుకోవడం" కి అనుబంధంగా ఉందని తెలియవస్తున్న విషయమే. కాకపోతే, విభ్రమ ఏకం అనే మాటలు కూడ భ్రమలో పెట్టేవిగా అనిపిస్తాయి. కానీ, ప్రస్తుత సందర్భానికి సంబంధించి, సంబంధిత విషయం కొంత వెల్లడి అయిన మీదట, చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే విడిపడి రూపుదిద్దుకున్న ఆరంభ ఉనికియే ఆ ఏకం లేదా విభ్రమ ఏకం అని, ఆ విభ్రమ ఏకం యొక్క స్థాయికి, స్థితికి కాదు అనేది ఖచ్చితమైన విషయం, ఎందుకు అంటే స్థితి అనేది లక్ష విరుద్ధంగా ప్రవచించిన దేముడిలో/ భగవంతుడిలో ఐక్యం అయిపోవడం అనే దానికి సంబంధించి ఉంది గనుక) మానసిక స్థితిని తీర్చిదిద్దడానికి (మానసిక స్థితి అనేది మనిషిలో ఉన్న మూడు అథో తలాలలో పై స్థాయిది, అదే జంతు జీవ దశకు సంబంధించిన లక్షణంగా మనిషిని మనిషి జీవ దశ లక్షణం అయిన బుద్ధి స్థాయికి వెళ్ళనివ్వకుండా కట్టడి చేస్తున్నటువంటిది. పై స్థాయిల ప్రక్రియలతో మనసు సంస్కరించబడితే లేదా తన పరిమితులను దాటి పై స్థాయిలకు వెళ్ళేలా చక్కదిద్దబడితే, మనసే మనిషిని మానవ దశకు చేరుకునేలా సహకరించగలిగినది).

6) ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం యొక్క పొడిగింపు చలనం అనే మూల సూత్ర భావం మేరకు అనువర్తించు. ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం (రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం చేసే ప్రాక్టీసులో ప్రథమం అయినది ఉదయం ప్రాక్టీసు అనేది విషయం. ప్రాక్టీసు సంఖ్య ఏకం అని అన్నపుడు, ప్రాక్టీసు సంఖ్య రెండు కూడ ఉంటుంది అనేది పైకి చెప్పబడని విషయం. కాకపోతే, అది రోజులో రెండవసారి లేదా సాయంత్రం చేసే ప్రాక్టీసు కాదు అనేది అతి గుంభనంగా మాత్రమే సూచించబడిన/ సూచించబడని విషయం. కె. కోర్సు తదుపరి రికార్డులో "పాఠ్యాంశం 2" అనే శీర్షిక క్రింద ఉదయం పూట ప్రాక్టీసు మరియు రాత్రిళ్ళు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం అనే ఈ పాఠ్యాంశం 2 మినహా ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు అని ఉన్నతతర రెండవ తరహా ప్రాక్టీసు గురించి గుంభనంగా వివరించబడిన విషయమే దీనికి ఆధారం) యొక్క పొడిగింపు చలనం అనే అదే మూల సూత్ర భావం (అదే మూల సూత్ర భావం అని అన్నపుడు, దేహ వ్యవస్థను ఏకం యొక్క ఒక మేరకు డెవలప్ చేయడం అనేది ప్రాక్టీసు సంబంధ మూల సూత్రం కాగా, దానికి సంబంధించిన భవ/ ఆరంభ ఉనికి సంబంధ భావం లేదా లక్ష్య సంబంధ భావం అనేదే మూల సూత్ర భావం అని తెలియనగును) మేరకు అనువర్తించు (అనువర్తించు అనేది ప్రస్తుత సందర్భానికి అణు రూపంగా లేదా సూక్ష్మాతిసూక్ష్మంగా -అంటే స్థూల స్థాయిలో ప్రకటితం కావలసిన అవసరం లేకుండా- వర్తించడం అని తీసుకోనగును. ఈ మాటలు చెప్పబడింది మూల ప్రాణానికే అయినప్పటికీ, జరిగే ఒక ప్రక్రియగా యోగ సాధకులకు అన్వయం అవుతుంది అని తెలియనగును).

7) పరిమితికి చేరుకునే వరకు చేస్తూనే ఉండు. (ఇది కూడ యోగ సాధకులకు సైతం వర్తించనవుతుంది అని తెలియనగును).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) యోగా ప్రాక్టీసుకు సంబంధించిన కీలకమైన విషయాలు ప్రస్తుత ప్రశ్న విషయంలో ఉన్నాయి అని తెలియనగును.

ప్రశ్న నెం.0260

ప్రశ్న నెం.0260 (15-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - నన్ను ప్రశ్నించడం".

1) "ప్రాక్టీసు ఇలా ఉండాలి. కానీ మార్పు చెందించబడనవలేదు. సున్నిత విషయాంశాల మీద నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగిస్తుంది. అది సరిపోయినట్లయితే, దానికి ఈ మూల సూత్రాల అర్థాన్ని నీవు వెలిబుచ్చేలా చేయడానికి నేను ముందుండి నిన్ను నడుపబోతాను. దానికి అభ్యున్నతులను కలిగించే మూల సూత్రాలు ఈ ఆతురత మరియు ప్రాక్టీసు చేయడం అనే ఇవే, అక్కడే ఆ ఇరువురు నిన్ను సంతృప్తిపరిచి నీవు ఔన్నత్యానికి ఎదిగేలా చేయడానికి నా దృష్టిని ఆకర్షిస్తారు. ఏకం యొక్క ఉప విభాగాలలో ప్రప్రథమ ఏకాంశం యొక్క పరంపరానుగత నిర్మాణాన్ని చూడడానికి ఇదే ప్రధాన విషయాంశం మరియు మార్గం" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0260 - ప్రశ్న నెం.0260 (15-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - నన్ను ప్రశ్నించడం".

1) "ప్రాక్టీసు ఇలా ఉండాలి. కానీ మార్పు చెందించబడనవలేదు. సున్నిత విషయాంశాల మీద నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగిస్తుంది. అది సరిపోయినట్లయితే, దానికి ఈ మూల సూత్రాల అర్థాన్ని నీవు వెలిబుచ్చేలా చేయడానికి నేను ముందుండి నిన్ను నడుపబోతాను. దానికి అభ్యున్నతులను కలిగించే మూల సూత్రాలు ఈ ఆతురత మరియు ప్రాక్టీసు చేయడం అనే ఇవే, అక్కడే ఆ ఇరువురు నిన్ను సంతృప్తిపరిచి నీవు ఔన్నత్యానికి ఎదిగేలా చేయడానికి నా దృష్టిని ఆకర్షిస్తారు. ఏకం యొక్క ఉప విభాగాలలో ప్రప్రథమ ఏకాంశం యొక్క పరంపరానుగత నిర్మాణాన్ని చూడడానికి ఇదే ప్రధాన విషయాంశం మరియు మార్గం" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.259 విషయం "కె. కోర్సు విషయాలు - ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" కి కొనసాగింపు అని తేలికగానే అర్థం అవుతున్నప్పటికీ, విషయం వినూత్నం గనుక ఎలా కొనసాగింపు అనే దానికి అవసరం మేరకు సోదాహరణంగా చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" లేదా ఉదయం పూట చేసే ప్రాక్టీసు సంఖ్య ఏకం గురించి, అది దేని కోసం చేయాలి అనే దాని గురించి మూల ప్రాణానికి (యోగ సాధకులకు కూడ అన్వయించనయేలా) చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో ప్రాక్టీసు ఎలా ఉండాలి, ఏ ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగిస్తుంది అని ప్రస్తావిస్తూ, దాని అప్పటి

భవిష్య లేదా ప్రస్తుత వర్తమాన పరిణామాల గురించి గుంభనంగా వివరిస్తూ, సూచనగా కూడ ఊహించడానికి వీల్లేని విధంగా "దానికి అభ్యున్నతులను కలిగించే మూల సూత్రాలు ఈ ఆతురత మరియు ప్రాక్టీసు చేయడం అనే ఇవే" అని మూల ప్రాణాన్ని ఉద్దేశించి (అప్పటి మీడియములకు కాక, అప్పటి మీడియముల ఇప్పటి మరుజన్మలకు మరియు మిగతా యోగ సాధక సమాజానికి అన్వయించనయేలా) ఉద్ఘాటిస్తూ, "ఏకం యొక్క ఉప విభాగాలలో ప్రప్రథమ ఏకాంశం యొక్క పరంపరానుగత నిర్మాణాన్ని చూడడానికి. ఇదే ప్రధాన విషయం మరియు మార్గం" (దీని లోతులు వివరణలో తెలియనవుతాయి) అని చెప్పబడింది.

3) ఇందులో చెప్పుకోక తప్పని, చెప్పుకోకుండా ఉండలేని అత్యంత గొప్ప విషయం ఏమిటి అంటే ప్రస్తుత ప్రశ్న విషయం నెం.260 కి వివరణ వ్రాస్తున్న/ వ్రాయించబడుతున్న 29-6-2026 కి ముందు రోజు అయిన 28-6-2026 న జరిగిన గూగుల్ మీట్‌లో సాధారణ రీతిలో వేయబడిన అసాధారణ ప్రశ్న అయిన "ప్రశ్న వేసేటపుడు బుద్ధి పనిచేయడం అంటే ఏమిటి, దానికి ఉదాహరణ ఏమిటి" అనే దానికి సరిగ్గా 116 సంవత్సరాల క్రితం 29-6-1910 న కె. కోర్సులో వ్రాయబడిన ప్రస్తుత ప్రశ్న విషయం లోనే భవిష్య సూచక సమాధానం గుంభనంగా ఇవ్వబడింది అని, దీనిని జాగ్రత్తగా నిశితంగా పరిశీలించగలిగితే, అత్యద్భుతమైన ఈ యోగం యొక్క నిరంతరాయంగా జరుగుతూ వస్తున్న యోగ ప్రక్రియల యొక్క అనితర సాధ్యమైన బృహత్తర ఔన్నత్యం సోదాహరణంగా కన్పట్టుతుంది అని, ఇది విషయంగా బయటపడి తెలియడం కూడ యోగా డెవలప్‌మెంటు సంబంధంగా అనిర్వచనీయమైన, కాదనలేని స్థూల స్థాయి ఉదాహరణ అని, అంతేకాదు ఇది మిక్కుటమైన ఆనందానికి హేతువు కూడ అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ప్రాక్టీసు ఇలా ఉండాలి. కానీ మార్పు చెందించబడనవలేదు. ప్రాక్టీసు ఇలా (తదుపరి వాక్యంలో చెప్పబడిన "సున్నిత విషయాంశాల మీద నన్ను ప్రశ్నించడం" అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగించేలా) ఉండాలి. కానీ మార్పు చెందించబడనవలేదు (ఉండవలసిన విధంగా మార్పు చెందించబడనవలేదు. ఉండవలసిన విధంగా అంటే సున్నిత విషయాంశాల మీద నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగించడమే అని తీసుకోనగును. అది అప్పట్లో -అంటే మాస్టరు గారి కాలంలో- జరగలేదు లేదా అలా మార్పు చెందించబడనవలేదు. కారణం ఏమిటి అంటే గత జన్మల గొప్ప స్థాయిల ప్రభావం చేత సాంప్రదాయ ఆధ్యాత్మికత సంబంధమైన అనుష్ఠానానికి యోగా ప్రాక్టీసుతో సమానంగా ప్రాధాన్యత ఇవ్వబడింది గనుక. మార్పు అప్పటి భవిష్య సంబంధంగా ప్రస్తుత వర్తమానానికి సంబంధించనుంది, సంబంధిస్తూ ఉంది అనేది విషయం).

5) సున్నిత విషయాంశాల మీద నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగిస్తుంది. సున్నిత విషయాంశాల మీద నన్ను (వన్ పాయింట్‌ని, అలా అని

ప్రశ్నింపుదారుకి తెలియకపోయినప్పటికీ) ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు సంతృప్తిని కలిగిస్తుంది (అప్పట్లో జరగనిది, ఇప్పట్లో జరుగుతున్నది. ప్రస్తుత వర్తమాన గూగుల్ మీట్‌లే దానికి ఋజువు, సాక్ష్యం).

6) అది సరిపోయినట్లయితే, దానికి ఈ మూల సూత్రాల అర్థాన్ని నీవు వెలిబుచ్చేలా నేను ముందుండి నిన్ను నడుపబోతాను. అది (ఉదయం ప్రాక్టీసు నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలను కలిగించడం అనేది. అప్పట్లో జరగనిది, ఇప్పట్లో జరుగుతున్నది) సరిపోయినట్లయితే (అప్పటి భవిష్య సూచకంగా ఇప్పటి విషయం అని తెలియనగును) దానికి (సంతృప్తి కలిగించడానికి) ఈ మూల సూత్రాల (ప్రాక్టీసు సంబంధిత మూల సూత్రాల) అర్థాన్ని నీవు (మూల ప్రాణం) వెలిబుచ్చేలా చేయడానికి నేను (మాస్టరు స్థాయి) ముందుండి నడుపబోతాను (ఇది అప్పటి భవిష్యత్తు, ఇప్పటి ప్రస్తుత వర్తమానం అని తెలియనగును, తెలియబడుతున్న విషయమే).

7) దానికి అభ్యున్నతులను కలిగించే మూల సూత్రాలు ఈ ఆతురత మరియు ప్రాక్టీసు చేయడం అనే ఇవే. దానికి (నన్ను ప్రశ్నించడం అనే దానికి) అభ్యున్నతులను (డెవలప్‌మెంట్లను) కలిగించే మూల సూత్రాలు ఈ ఆతురత (సమాధానం కోసం ప్రశ్న వేయడంలో లోతులలో పనిచేసే మహాపర నిర్వాణిక్ లెవెలులో పనిచేసే కుతూహలాన్ని మించి, మూల స్థాయి సంబంధమైన ఆతురత) మరియు ప్రాక్టీసు చేయడం (అప్పటికి లేదా మాస్టరు గారి కాలానికి సంబంధించి, ప్రాక్టీసు చేయడం అని చెప్పబడినప్పటికీ, తదుపరి కాలపు మెరుగుదలల ఆధారంగా ఇప్పటికి సంబంధించి "ప్రాక్టీసు చేయడం" తో పాటు, ప్రాక్టీసు ప్రత్యేకించి చేయకపోయినా "ప్రాక్టీసు జరగడం" అని కూడ తీసుకోనగును) అనే ఇవే. (ఊహించనలవి కాని విషయాలే కదా, ప్రత్యేకించి ఆతురత).

8) అక్కడే ఆ ఇరువురు నిన్ను సంతృప్తిపరిచి నీవు ఔన్నత్యానికి ఎదిగేలా చేయడానికి నా దృష్టిని ఆకర్షిస్తారు. అక్కడే (నన్ను ప్రశ్నించడం లోనే) ఆ ఇరువురు (నమ్మేవాళ్ళు, నమ్మనివాళ్ళు) నిన్ను (మూల ప్రాణాన్ని) సంతృప్తిపరిచి (ప్రశ్నలు వేయడంతో సంతృప్తిపరిచి) నీవు (మూల ప్రాణం) ఔన్నత్యానికి ఎదిగేలా (మాస్టరు స్థాయి నుంచి వచ్చే సమాధానాలు ఇవ్వడానికి సాధనంగా పనిచేయడం ద్వారా, అలా అని మూల ప్రాణానికి తెలియకపోయినప్పటికీ) ఔన్నత్యానికి ఎదిగేలా చేయడానికి నా (మాస్టరు స్థాయి యొక్క) దృష్టిని ఆకర్షిస్తారు (ఇది పైకి తెలియబడని విధంగా, కానీ చూచాయగా ప్రస్తావన చేయబడడం ద్వారా ప్రస్తుత వర్తమాన గూగుల్ మీట్‌లలో జరుగుతోంది అని గ్రహించనగును).

9) ఏకం యొక్క ఉప విభాగాలలో ప్రప్రథమ ఏకాంశం యొక్క పరంపరానుగత నిర్మాణాన్ని చూడడానికి ఇదే ప్రధాన విషయాంశం మరియు మార్గం. ఏకం యొక్క ఉప విభాగాలలో (ఏకం యొక్క అని అన్నపుడు, ప్రస్తుత సందర్భానికి సంబంధించి ఏకం అనే దానిని ప్రాణ ఉనికిగా/ వ్యక్తి ప్రాణంగా విడిపడిన ఉనికిగా కాక, ముందరిదిగా తీసుకోనగును. ఆ ఏకం యొక్క ఉప విభాగాలలో లేదా విడిపడిన ప్రాణ/ ఆరంభ ఉనికి, ఆరంభ జన్మ, వగైరా ఉప

విభాగాలలో) ప్రప్రథమ ఏకాంశం (ఆరంభ ఉనికి) యొక్క పరంపరానుగత (ఆ క్రమంలో లేదా పరంపరలో అనుగుణంగా ఉన్నటువంటి) నిర్మాణాన్ని (విభిన్న దశల/ స్థాయిల నిర్మాణాన్ని) చూడడానికి (సూక్ష్మంగా పరికించడానికి) ఇదే ప్రధాన విషయాంశం మరియు మార్గం.

10) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

11) సమాధానాన్ని ఆశిస్తూ ప్రశ్న వేయడం అనేది యోగా డెవలప్‌మెంటు సంబంధంగా ఎంత ఉత్కృష్టమైనదో ప్రస్తుత ప్రశ్న విషయంలో గుంభనంగా వెల్లడించబడింది అని తెలియనగును.

ప్రశ్న నెం.0261

ప్రశ్న నెం.0261 (17-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - పాఠ్యాంశం 2".

1) "పాఠ్యాంశం 2.

2. నా నుండి సేకరించుకున్న మీ సమస్త క్రియా పటిమల పరిమితులు అనే లాంటి బాధలను నిరోధించడాన్ని సామర్థ్యం చేయనిస్తే, వాటి సూక్ష్మతర విన్యాసాలతో కొద్ది నిముషాల పాటు ప్రదర్శితం అయ్యేలా వాటన్నిటి ముడి విప్పు, అపుడు నీకు అంతా సర్దుకుంటుంది. ప్రాక్టీసు సంబంధమైన భంగిమ గురించిన మూల సూత్రాలు అనేవి తాముగా సంలగ్నం కావడం కోసం మూల సూత్రాలను ప్రాక్టీసు చేసేటందుకు వాళ్ళు ఇష్టపడిన ఏ భంగిమలో/ ముద్రలో అయినా కూర్చోవడానికి నమూనా భావాలు మాత్రమే.

ప్రాక్టీసు మాత్రం చేయాలి, ఎలా అయినా" -

కె కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0261 - ప్రశ్న నెం.0261 (17-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - పాఠ్యాంశం 2".

1) "పాఠ్యాంశం 2.

2- నా నుండి సేకరించుకున్న నీ సమస్త క్రియా పటిమల పరిమితులు అనే లాంటి బాధలను నిరోధించడాన్ని సామర్థ్యం చేయనిస్తే, వాటి సూక్ష్మతర విన్యాసాలతో కొద్ది నిముషాల పాటు ప్రదర్శితం అయ్యేలా వాటన్నిటి ముడి విప్పు, అపుడు నీకు అంతా సర్దుకుంటుంది. ప్రాక్టీసు సంబంధమైన భంగిమ గురించిన మూల సూత్రాలు అనేవి తాముగా సంలగ్నం కావడం కోసం మూల సూత్రాలను ప్రాక్టీసు చేసేటందుకు వాళ్ళు

ఇష్టపడిన ఏ భంగిమలో/ ముద్రలో అయినా కూర్చోవడానికి నమూనా భావాలు మాత్రమే.

ప్రాక్టీసు మాత్రం చేయాలి, ఎలా అయినా" -

కె కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, దీని ముందరి ప్రశ్న విషయం నెం.259 లోని "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" కి సంబంధించి ఉండి, దాని తదుపరి ప్రశ్న విషయం నెం.260 లోని "నన్ను ప్రశ్నించడం" అనే దానికి -అంటే "సున్నిత విషయాల మీద నన్ను ప్రశ్నించడం అనే ఫలితాలతో ఉదయం ప్రాక్టీసు (ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం) సంతృప్తిని కలిగిస్తుంది" అనే దానికి మరియు తత్సంబంధిత ఇతర విషయాలకు సంబంధించి ఉండగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.258 విషయం "కె. కోర్సు విషయాలు - ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" కి డైరెక్టుగా కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనేది దీని ముందరి ప్రశ్న విషయం నెం.259 లోని "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" ను మరియు ప్రస్తుత ప్రశ్న విషయం లోని "పాఠ్యాంశం 2" ను ఆధారం చేసుకుని, మాస్టరు గారి కాలం నాటి మీడియముల ప్రస్తుత మరుజన్మలు మరియు మిగతా యోగ సాధక సమాజం మొత్తానికి కనువిప్పు కలిగేలా సంబంధించి ఉంది అని నిర్మొహమాటంగా చెప్పుకోనవుతుంది. ఏమిటి అంటే. ప్రస్తుత యోగ సాధక సమాజం మొత్తం ఒక డైరెక్టు మీడియం సృష్టించిన ప్రాక్టీసు సంబంధ అపమార్గంలో పడి కొట్టుకుపోవడానికి సంబంధించింది. అది ఏమిటి అంటే. ప్రశ్న విషయం నెం.259 లోని "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" అనే దానిలో ఇమిడి ఉన్న అసలైన అర్థాన్ని గ్రహించనేరక, వ్యక్తిగత కారణాల వలన దాని లోని అసలైన అర్థాన్ని గ్రహించాలనే కనీస ఆలోచన కూడ లేక, "ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" లోని "సంఖ్య ఏకం" అనే దానిని మాత్రం తీసుకుని, తన కుత్సిత స్వార్థానికి అనుగుణంగా యోగంలో, యోగా ప్రాక్టీసులో లేని "నెంబర్ వన్" అనే ప్రాక్టీసును ప్రవేశపెట్టి, దానిలో అగ్ర వర్ణ సంబంధమైన "ప్రవర" ను ఇరికించి -అంటే సాధనలో ముగ్గురు గురువుల నామాలను చెప్పుకోవాలి అనే సాంప్రదాయ ఆధ్యాత్మికత సంబంధ అపభ్రంశపు విధానాన్ని ఇరికించి-, తనకు యోగ ప్రచార సంబంధంగా ఉన్న గొప్ప పేరును భూమికగా చేసుకుని, యోగాన్ని, యోగా ప్రాక్టీసుని అపమార్గంలో సదరు మీడియం నడిపించిన పరిస్థితి. ప్రస్తుతం దాదాపు అన్ని యోగ కేంద్రాలలో "నంబర్ వన్" ప్రాక్టీసు చేయబడుతుండడం దీనికి తిరుగులేని ఋజువు, సాక్ష్యం. దీని వలన ప్రస్తుత యోగ సాధక సమాజం ఏమి కోల్పోయింది అనేది వాళ్ళకుగా తెలియరావడం కేవలం అసంభవం. దీనిని సదరు మీడియం యొక్క సామూహిక యోగ హననం అని చెప్పుకోక తప్పదు. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క "పాఠ్యాంశం 2" అనే విషయానికి వస్తే, జరగబోయే అనర్థాన్ని పసికట్టడం జరిగిందేమో (ఏమో కాదు, పసికట్టబడింది అనేది మూల స్థాయిల వాస్తవం) అన్నట్లుగా, యోగా ప్రాక్టీసు చేసేటపుడు ఏ భంగిమలో/ ముద్రలో ఉండాలి అనే దాని గురించిన విషయాలు వెల్లడిస్తూ, "ప్రాక్టీసు

మాత్రం చేయాలి, ఎలా అయినా" అని యోగ ప్రాక్టీసు సంబంధంగా మొత్తంగా ఒక మన్నింపు ఇవ్వడంతో ముగించబడింది.

3) ఇందులో చెప్పుకోదగిన ప్రతికూల విషయం ఏమిటి అంటే లేని "నంబర్ వన్" లో అగ్రవర్ణ సంబంధమైన ప్రవరను ఇరికించడంలో, తన పేరుకు ముందు కూడ "మాస్టర్" అనే పదాన్ని జోడించడం వలన, అది ఒక అంటు వ్యాధిగా విస్తరించి, యోగ కేంద్రాలను నడిపే యోగ సాధకులు తమ నామ ప్రథమాక్షరాలకు ముందు "మాస్టర్" అనే పదాన్ని జోడించడం అనేక కేంద్రాలలో ఆనవాయితీ అయిపోయింది, అది ఏకైక ఫిజికల్ మాస్టరు అయిన మాస్టరు గారిని అవమానించడం మాత్రమే అవుతుంది అనే కనీస విషయాన్ని కూడ గ్రహించకుండా. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) నా నుండి సేకరించుకున్న నీ సమస్త పరిమితులు అనే లాంటి బాధలను నిరోధించడాన్ని సామర్థ్యం చేయనిస్తే వాటి సూక్ష్మతర విన్యాసాలతో కొద్ది నిముషాల పాటు ప్రదర్శితం అయ్యేలా వాటన్నిటి ముడి విప్పు, అపుడు నీకు అంతా సర్దుకుంటుంది. నా (మాస్టరు స్థాయి. ఇది యథాతథంగా మాస్టరు స్థాయి అని కాక, ప్రాణం మరియు శక్తి ల ఉభయ వేదికగా చెప్పుకోదగిన మాస్టరు స్థాయి లోని శక్తిగా, సృష్టి స్థాయిలకు క్రిందికి దిగి వచ్చిన శక్తిగా మాత్రమే ప్రస్తుత సందర్భానికి తీసుకోనగును) నుండి సేకరించుకున్న నీ (మూల ప్రాణం యొక్క) సమస్త పరిమితులు (యోగం ఆరంభమై, యోగ క్రియలు, ప్రక్రియలు, ప్రయోగాలు మూల ప్రాణం కోసం జరిపించబడక ముందు వరకు జరిగిన ప్రస్తుత సృష్టి, ప్రస్తుత సృష్టి విధానం మొత్తం మూల ప్రాణానికి సంబంధించి పరిమితులే, పరిమితుల సమస్తమే అని. వాటి నుండి విముక్తి కోసమే యోగం లోని మొదటి భాగం అయిన "చక్కదిద్దబడడం" అని తెలియనగును. వీటిని కుండలినీ శక్తుల సమస్తం అని చెప్పుకోనగును) అనే లాంటి బాధలను (గుంభనగా, నిగూఢంగా తెలియదగిన, తెలుసుకోదగిన విషయం ఏమిటి అంటే కుండలినీ శక్తులే లేదా కుండలినీ శక్తులను సాధించడం కోసం మేథో మహానుభావులు చేసిన సాధనల ఫలితంగా లోపల ఇమడలేక బయటపడిన శాస్త్రాలు, సూత్రాలు, ప్రసంగాలు, ప్రవచనలు మాత్రమే సామాన్య జనానీకాన్ని ముంచెత్తి, సృష్టి సమస్తం పడుతున్న బాధలకు కారణం అయ్యాయి అని) నిరోధించడాన్ని (ఆపడాన్ని లేదా తట్టుకుని నిలబడడాన్ని) సామర్థ్యం (శారీరిక సామర్థ్యం లేదా శారీరకమైన తట్టుకునే సామర్థ్యం. ఇది మానవ శరీరానికి వస్తుతః ఉన్నటువంటిది కాదు అని, యోగా ప్రాక్టీసు చేస్తూపోతున్న దృష్ట్యా మాత్రమే దానికి సంబంధించిన ప్రక్రియలు జరిగి, కలగనయేది అని తెలియనగును) చేయనిస్తే (అలాంటి సామర్థ్యం ఉత్పన్నమయినట్లయితే. మూల ప్రాణానికి సంబంధించి అలా ఉత్పన్నం కావడం తథ్యం, ఈ వాక్య భాగం కేవలంగా మూల ప్రాణానికి మాత్రమే సంబంధించి ఉంది గనుక) వాటి సూక్ష్మతర విన్యాసాలతో కొద్ది నిముషాల పాటు ప్రదర్శితం అయ్యేలా వాటన్నిటి ముడి విప్పు (ఇది మూల ప్రాణానికి సంబంధించినదిగా లోతులలో లేదా కర్మ పదార్థపు లోతులలో ఉన్న కుండలినీ శక్తులను బయటపడే మేరకు బయటపడనివ్వు అనేది విషయం. దీనికి అనుగుణంగా యోగ సాధకులకు -అప్పటి మీడియములతో సహా- యోగా

ప్రాక్టీసు సమయంలో ప్లెంటీ ఆఫ్ ప్రాణా పనిచేస్తున్న దానికి సంకేతంగా తెలియబడే కదలికలు, ప్రకంపనలను మినహాయించి, కలిగి, తెలియబడే గొప్ప అనుభూతులు కేవలం కుండలినీ శక్తులు లేదా గత జన్మల గొప్ప స్థాయిలను సాధించడానికి సాధనలు చేయగా పొందబడిన కుండలినీ శక్తులు లేదా వాటి ప్రభావాలు మాత్రమే అనేది విషయం). అపుడు నీకు (మూల ప్రాణానికి) అంతా సర్దుకుంటుంది (అసలైన యోగ ప్రాక్టీసుకు ఏదీ అడ్డుపడని విధంగా అంతా సర్దుకుంటుంది. ఇది యోగ సాధకులకు కూడ అన్వయించనవుతుంది, అనేకానేక పరిమితులతో).

5) ప్రాక్టీసు సంబంధమైన భంగిమ గురించిన మూల సూత్రాలు అనేవి తాముగా సంలగ్నం కావడం కోసం మూల సూత్రాలను ప్రాక్టీసు చేసేటందుకు వాళ్ళు ఇష్టపడిన ఏ భంగిమలో/ ముద్రలో అయినా కూర్చోవడానికి నమూనా భావాలు మాత్రమే. ప్రాక్టీసు సంబంధమైన భంగిమ గురించిన (ప్రాక్టీసు చేసేటపుడు ఏ భంగిమలో/ ముద్రలో ఉండాలి అనే దాని గురించిన) మూల సూత్రాలు అనేవి (ఆ మూల సూత్రాలు ఏమిటి అనేది బాహాటంగా చెప్పకపోయినా, మాస్టరు గారు ప్రాక్టీసు సంబంధంగా కూర్చుని ఉన్న ఫోటోలో అవి ప్రతిబింబిస్తున్నాయి అని, అవి "మాస్టర్ సీవీవీ నమస్కారం" అనే పుస్తకంలో వివరించబడ్డాయి అని తెలియనగును) తాముగా సంలగ్నం కావడం కోసం (ఆరంభ అడ్డంకులను అధిగమించి పనిచేయడం కోసం) మూల సూత్రాలను (యోగ సంబంధమైన మూల స్థాయిల సూత్రాలను) ప్రాక్టీసు చేసేటందుకు వాళ్ళు (ప్రాక్టీసు చేసే యోగ సాధకులు) ఇష్టపడిన (గత జన్మలలో గొప్ప సాధనల నిమిత్తం చేసిన భంగిమలు/ ముద్రల ప్రభావంతో ఇష్టపడిన) ఏ భంగిమలో/ ముద్రలో అయినా కూర్చోవడానికి (ఇష్టపడిన లేదా సౌకర్యవంతమైన ఏ భంగిమలో అయినా కూర్చోవచ్చును అనేది విషయం. తదుపరి మెరుగుదలల దృష్ట్యా, సౌకర్యంగా ఉండడం కోసం కూర్చోవడం కాదు, ఏ ఇతర భంగిమలో (పండుకోవడం, వగైరా) అయినా ఉండవచ్చు అనేది విషయం. తదుపరి వాక్యం అయిన "ప్రాక్టీసు మాత్రం చేయాలి, ఎలా అయినా" అనే దానికి అనుగుణంగా) నమూనా భావాలు మాత్రమే.

6) ప్రాక్టీసు మాత్రం చేయాలి, ఎలా అయినా. (ఇది కేవలం భంగిమకు పరిమితం చేయబడడంగా కాక, మొత్తంగా ప్రాక్టీసు చేయడానికి సంబంధించింది అని తెలియనగును).

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) వివరణలో చెప్పుకున్న విషయాలే తెలియదగిన విషయాలు అని తెలియనగును.

ప్రశ్న నెం.0262

ప్రశ్న నెం.0262 (19-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ప్రాక్టీసును కొనసాగించడానికి భంగిమ".

1) "అయినా నీవు ఏదయినా భంగిమలో ఉండగా ఆ బిందువును కనిపెట్టడానికి ఏ విధమైనవి కఠిన భావాలు కొనసాగుతుంటే, నీ శ్వాస పీడన ఈడికను వదులు చేయి. నీ ఎంపిక లోని లేదా ఎంచుకున్న భంగిమల లోని ఏదో ఒక దానిలో నీ శరీరాన్ని ఉంచి ఓపికగా పనిచేసేలా మేకులు బిగించు. ఇలా చేయడం ఎందుకు అంటే నీ పాఠ్యాంశాన్ని పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో లేదా మెదడు సంస్కృతి అభ్యున్నతి కోసం ఒకానొక పరిమితి మేరకు ప్రాక్టీసు చేయడం అనే ఒక పాఠ్యాంశంతో మరియు దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో దానిని కొనసాగించడం అనే మరియొక పాఠ్యాంశంతో ప్రాక్టీసును కొనసాగించాలి గనుక" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0262 - ప్రశ్న నెం.0262 (19-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ప్రాక్టీసును కొనసాగించడానికి భంగిమ".

1) "అయినా నీవు ఏదయినా భంగిమలో ఉండగా ఆ బిందువును కనిపెట్టడానికి ఏ విధమైనవి కఠిన భావాలు కొనసాగుతుంటే, నీ శ్వాస పీడన ఈడికను వదులు చేయి. నీ ఎంపిక లోని లేదా ఎంచుకున్న భంగిమల లోని ఏదో ఒక దానిలో నీ శరీరాన్ని ఉంచి ఓపికగా పనిచేసేలా మేకులు బిగించు. ఇలా చేయడం ఎందుకు అంటే నీ పాఠ్యాంశాన్ని పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో లేదా మెదడు సంస్కృతి అభ్యున్నతి కోసం ఒకానొక పరిమితి మేరకు ప్రాక్టీసు చేయడం అనే ఒక పాఠ్యాంశంతో మరియు దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో దానిని కొనసాగించడం అనే మరియొక పాఠ్యాంశంతో ప్రాక్టీసును కొనసాగించాలి గనుక" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.261 విషయం "కె. కోర్సు విషయాలు - పాఠ్యాంశం 2" కి కొనసాగింపు అని కొంత పరిశీలనతో తేలికగానే తెలియనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనేది అత్యంత ప్రాముఖ్యమైన ప్రాథమిక విషయంగా ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరమే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో అప్పటి మీడియములు గానీ, ఇప్పటి యోగ సాధక సమాజం గానీ దాదాపుగా గుర్తించని, గమనించని (దీని కారణాలు కూడ దీని ముందరి ప్రశ్న విషయం యొక్క వివరణలో తెలియచేయబడ్డాయి) పాఠ్యాంశం 2 గురించి యోగ సాధకులకు సంబంధించిన విధంగా "ప్రాక్టీసు సంబంధమైన భంగిమ గురించిన మూల సూత్రాలు అనేవి (వివరణలో చెప్పబడ్డాయి) తాముగా సంలగ్నం కావడం కోసం మూల సూత్రాలను ప్రాక్టీసు చేసేటందుకు వాళ్ళు ఇష్టపడిన ఏ భంగిమలో/ ముద్రలో అయినా కూర్చోవడానికి నమూనా భావాలు మాత్రమే. ప్రాక్టీసు చేయాలి ఎలా అయినా" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో మూల ప్రాణానికి చెపుతున్నట్లుగా ప్లెంటీ ఆఫ్ ప్రాణాకు ప్రాక్టీసు సంబంధంగా కూర్చోవలసిన భంగిమ గురించి ప్రక్రియ పరమైన లోతులు వివరిస్తూ, "అలా చేయడం ఎందుకు అంటే నీ పాఠ్యాంశాన్ని పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో లేదా

మెదడు సంస్కృతి అభ్యున్నతి కోసం ఒకానొక పరిమితి మేరకు ప్రాక్టీసు చేయడం అనే పాఠ్యాంశం (ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం) మరియు దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో దానిని కొనసాగించడం అనే మరియొక పాఠ్యాంశంతో (దీని కుదింపు ప్రక్రియయే చెప్పబోయే "పాఠ్యాంశం 2") ప్రాక్టీసును కొనసాగించాలి గనుక" అని అప్పటి మీడియములకు, అంతేకాదు అప్పటి మీడియముల ఇప్పటి మరు జన్మలకు, మిగతా యోగ సాధక సమాజానికి కూడ, వర్తించనయే విధంగా చెప్పబడింది.

3) ఇందులో యోగా ప్రాక్టీసు సంబంధంగా ఒకానొక పరిమితి మేరకు చేయదగిన ఉదయం ప్రాక్టీసు, దానికి కొనసాగింపుగా, ప్రత్యేకించి బాహాటంగా చెప్పబడకపోయినా, చేయబడే ఉదయం ప్రాక్టీసులో జరిగే గమనిక స్థూల దేహ వ్యవస్థకు అలవాటయే నిమిత్తం లేదా గమనిక స్థాయి జీవన/ జీవిత కార్యకలాపాలలో సమున్నతంగా వృద్ధిచెందే నిమిత్తం చేయదగినదిగా "పాఠ్యాంశం 2" అనే ఉన్నతతర రెండవ తరహా ప్రాక్టీసు గురించి అవసరం మేరకు ప్రక్రియ పరమైన విషయాలు చెప్పబడినప్పటికీ, విచారకరమైన విషయం ఏమిటి అంటే యోగ సాధక సమాజం మొత్తం దీనిని గుర్తించలేక, కేవలం ఉదయం, సాయంత్రం 6 గంటలకు చేసే ప్రాక్టీసును మొక్కుబడిగా చేసుకుంటూపోవడం గత జన్మల గొప్ప స్థాయిల ప్రభావంతో తెలియని అత్యద్భుతమైన ఫలితాన్ని అనాసక్తిగా ఆశించడం మాత్రమే కాక, ఏ విధంగానూ యోగ సంబంధం కాని కుత్సిత స్వార్థపూరిత ప్రాక్టీసు ప్రయోగాలను ఎంతో ఆసక్తిగా పాటించడం అని. ఖేదంతో చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే గత జన్మల గొప్ప స్థాయిల కారణంగా యోగా ప్రాక్టీసు చేసుకునే దుర్లభమైన అర్హతను పొంది ఉన్నప్పటికీ, యోగా డెవలప్‌మెంటు సంబంధంగా పాఠ్యాంశం 2 ప్రయోజనాలను పొందడంలో సదరు యోగ సాధక సమాజం సామాన్య జనానీకం లాగానే పరిగణించబడతారు, పరిగణించబడుతున్నారు అని. ఇది అభిలషణీయం కాకున్నా, యోగ పరమైన ప్రస్తుత వాస్తవం, వాస్తవిక విషయం. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) అయినా నీవు ఏదయినా భంగిమలో ఉండగా ఆ బిందువును కనిపెట్టడానికి ఏ విధమైనవి కఠిన భావాలు కొనసాగుతుంటే, నీ శ్వాస పీడన ఈడికను వదులు చేయి. (ఈ వాక్యం మరియు తదుపరి వాక్యం మూల ప్రాణానికి చెప్పబడినట్లుగా ప్రక్రియ పరంగా ప్లెంటీ ఆఫ్ ప్రాణా చేత చేయబడవలసిన కార్యక్రమం గురించిన నిర్దేశాలు అని ముందుగా తెలియనగును. ఇది ప్లెంటీ ఆఫ్ ప్రాణా చేసే కార్యక్రమం సంబంధంగా యోగ సాధకులకు కూడ వర్తించనయినప్పటికీ, వస్తుతః ఇది మూల ప్రాణానికి మాత్రమే సంబంధించినది అని కూడ తెలియనగును). అయినా నీవు (మూల ప్రాణం) ఏదయినా భంగిమలో ఉండగా ఆ బిందువును (ఏకం అనే బిందువును, ఏకం బిందువును కాదు) కనిపెట్టడానికి ఏ విధమైనవి కఠిన భావాలు కొనసాగుతుంటే (దీనికి సంకేతం శ్వాస భారంగా సాగడం అనేది తదుపరి మాటలలో స్పష్టం) నీ (మూల ప్రాణం యొక్క, మాస్టరు గారి స్థూలం ద్వారా) శ్వాస పీడన ఈడికను వదులు చేయి (భారంగా నడిచే శ్వాసను తేలికపరుచు. ఇది కేవలం మూల స్థాయి ప్రక్రియ మాత్రమే అనేది ఒక రకంగా స్పష్టమే).

5) నీ ఎంపిక లోని లేదా ఎంచుకున్న భంగిమల లోని ఏదో ఒక దానిలో నీ శరీరాన్ని ఉంచి ఓపికగా పనిచేసేలా మేకులు బిగించు. నీ (మూల ప్రాణం యొక్క) ఎంపిక లోని (గతానికి లేదా యోగ ఆరంభం ముందు వరకు ఉన్న ప్రస్తుత సృష్టి విధానానికి సంబంధించి ఉండి, ప్రముఖంగా, ప్రభావవంతంగా పాటించబడిన సాధనా విధానాల భంగిమల లోని) లేదా ఎంచుకున్న భంగిమల లోని (అప్పటి ప్రస్తుతానికి పాటించబడుతున్న సాధనా విధానాల భంగిమల ప్రభావం చేత అప్పటికి ఎంచుకోబడిన భంగిమల లోని. వీటిలో కూడ గత జన్మల ప్రభావమే ఉంటుంది అని తెలియనగును) ఏదో ఒక దానిలో నీ (మూల ప్రాణం యొక్క, మూల ప్రాణానికి స్థూల సాధనమైన మాస్టరు గారి యొక్క) శరీరాన్ని ఉంచి ఓపికగా పనిచేసేలా మేకులు బిగించు (దీనిని యథాతథంగా మేకులు బిగించడం అని కాక, పద ప్రయోగం లోని అర్థం అయిన కట్టుదిట్టం చేయి అని తెలియనగును, అంటే ప్రాక్టీసు కొనసాగింపుకు భంగం కలగని భంగిమలో శరీరాన్ని ఉంచు అని).

6) ఇలా చేయడం ఎందుకు అంటే నీ పాఠ్యాంశాన్ని పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో లేదా మెదడు సంస్కృతి అభ్యున్నతి కోసం ఒకానొక పరిమితి మేరకు ప్రాక్టీసు చేయడం అనే పాఠ్యాంశం. ఇలా చేయడం ఎందుకు అంటే నీ (మూల ప్రాణం యొక్క) పాఠ్యాంశాన్ని (సృష్టి లక్ష్య విషయాన్ని) పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో (ప్రాక్టీసు సంబంధంగా పొడిగించుకుంటూపోయే ప్రక్రియతో) లేదా మెదడు సంస్కృతి అభ్యున్నతి (మెదడు ప్రస్తుత సృష్టి విధాన సంబంధంగా మేథో పరంగా మాత్రమే అనేకానేక పరిమితులతో సంస్కరించబడి ఉండిన దాని యొక్క అభ్యున్నతి) కోసం ఒకానొక పరిమితి మేరకు ప్రాక్టీసు చేయడం (ఇది వస్తుతః ఉదయం, సాయంత్రం రెండు పూటలు చేసే జనరల్ ప్రాక్టీసుకు -ప్రస్తుత సందర్భానికి సంబంధించి, ఉదయం ప్రాక్టీసుకు లేదా సంతృప్తిని కలిగించడం అనే ఒకానొక పరిమితి మేరకు చేయబడనయే ప్రాక్టీసుకు- సంబంధించి ఉంది అని తెలియనగును. ఉదయం ప్రాక్టీసు అనేది ఒకానొక పరిమితి మేరకు మాత్రమే అనే దానిని ప్రత్యేకంగా గుర్తించనగును) అనే ఒక పాఠ్యాంశం (ప్రాక్టీసు సంబంధిత విషయం. దీని ముందరి ప్రశ్న విషయం నెం.261 లోని "పాఠ్యాంశం 2" అనే దానికి అనుగుణంగా మరియు ప్రశ్న విషయం నెం.259 లో వాడబడిన "ప్రధమ ప్రాక్టీసు సంఖ్య ఏకం" అనే దానికి ప్రత్యామ్నాయంగా, పాఠ్యాంశం 1 అనే దానిని స్ఫురింపచేస్తూ వాడబడిన పదం అని తెలియనగును. తదుపరిదానిగా పాఠ్యాంశం 1).

7) మరియు దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో దానిని కొనసాగించడం అనే మరియొక పాఠ్యాంశంతో ప్రాక్టీసును కొనసాగించాలి గనుక. మరియు దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో (దైనందిన కార్యక్రమాల తీరిక వేళలలో అని అన్నపుడు, దీని తదుపరి మాటలు అయిన "రాత్రిళ్ళు నిద్రకు ఉపక్రమించబోయే ముందు" అనే వాటిని ఆధారం చేసుకుని చెప్పుకోనయే విషయం ఏమిటి అంటే పగటి వేళ తీరిక అనేది సాధ్యం కానిది అని, ఒకవేళ అలా అనిపించినా, అది దైనందిన కార్యక్రమాల మధ్యంతర స్థాయి మాత్రమే అని, ప్రాక్టీసుకు అనువైన ప్రశాంతత, తీరిక కాదు అని తెలియనగును) దానిని కొనసాగించడం (ఉదయం ప్రాక్టీసును ఉన్నతతర ఫలితాలతో కొనసాగించడం) అనే

మరియొక పాఠ్యాంశం (నియమిత సమయాల ప్రాక్టీసుకు కొనసాగింపు అనే విషయం. పాఠ్యాంశం 2 పాఠ్యాంశం 1కి అదనంగా, ఉన్నతతర ఫలితాలతో కొనసాగింపుగా ప్రాక్టీసును, లక్ష్య సంబంధ ప్రాక్టీసును) కొనసాగించాలి గనుక (ఉదయం ప్రాక్టీసు లేదా ప్రథమ ప్రాక్టీసు సంఖ్య ఏకం, లేదా పాఠ్యాంశం 1 మరియు పాఠ్యాంశం 2 అనేవి ప్రాథమిక అవసరంగా లక్ష్య సంబంధ మూల సూత్రాలను ప్రాక్టీసు చేయడం అనే దానిలో భాగంగా కొనసాగించబడాలి గనుక).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) యోగ సంబంధంగా, యోగా ప్రాక్టీసు సంబంధంగా విషయాలు యోగా రికార్డులలో లిఖిత రూపంగా గుంభనంగానే అయినా వివరంగా ఉన్నప్పటికీ, అప్పటి మీడియములకు గానీ, వారి ప్రస్తుత మరు జన్మలకు గానీ, మిగతా యోగ సాధక సమాజానికి గానీ ఎందుకు తెలియరాలేదు, తెలియరావడం లేదు అనే దానికి సమాధానంగా చెప్పుకోనయే విషయం ఏమిటి అంటే మేథో మహానతను మించిన యోగా రికార్డుల విలువ అర్థం కావలసిన అవసరంగా తెలియకపోవడమే అని.

ప్రశ్న నెం.0263

ప్రశ్న నెం.0263 (21-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను తిరగ తోడుకోవడం".

1) "ఈ ఉదయం పూట ప్రాక్టీసు మరియు రాత్రిళ్ళు నీవు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం అనే ఇది మినహా ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు లేదా ప్రస్తుతానికి నథింగు మాత్రమే అవసరం. మెరుపు మెరిసినప్పటి అగమ్య గోచర స్థితి నుండి మరియు చీకటి ఉన్నప్పటి అగమ్య గోచర స్థితి నుండి దృశ్య మాత్ర ఘటనల పట్ల నీవు చేసే పరికింపుల పరంగా అది ఎంత వరకు, అంటే ఏ పరిమితి వరకు, పోతుంది అని ఋజువు సహితంగా నీవు తెలుసుకునేలా చేయబడతావు, నీవు వర్ణాలను పసికడతావు, నీ మాస్టరుకు నీవు వ్యక్తం చేయగలుగుతావు, అక్కడి నుండి నీ మూల సూత్రాలు ముందుకు సాగిపోయేలా వాటిని అవలంబిస్తావు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0263 - ప్రశ్న నెం.0263 (21-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను తిరగ తోడుకోవడం".

1) "ఈ ఉదయం పూట ప్రాక్టీసు మరియు రాత్రిళ్ళు నీవు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం అనే ఇది మినహా ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు లేదా ప్రస్తుతానికి నథింగు మాత్రమే అవసరం. మెరుపు మెరిసినప్పటి అగమ్య గోచర స్థితి నుండి మరియు చీకటి ఉన్నప్పటి అగమ్య గోచర స్థితి నుండి దృశ్య మాత్ర

ఘటనల పట్ల నీవు చేసే పరికింపుల పరంగా అది ఎంత వరకు, అంటే ఏ పరిమితి వరకు, పోతుంది అని ఋజువు సహితంగా నీవు తెలుసుకునేలా చేయబడతావు, నీవు వర్ణాలను పసికడతావు, నీ మాస్టరుకు నీవు వ్యక్తం చేయగలుగుతావు, అక్కడి నుండి నీ మూల సూత్రాలు ముందుకు సాగిపోయేలా వాటిని అవలంబిస్తావు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.262 విషయం "కె. కోర్సు విషయాలు - ప్రాక్టీసును కొనసాగించడానికి భంగిమ" కి కొనసాగింపు అని చెప్పుకోనయినప్పటికీ, దాని ముందరి ప్రశ్న విషయం నెం.261 విషయం "కె. కోర్సు విషయాలు - పాఠ్యాంశం 2" కి అది డైరెక్టుగా కొనసాగింపు అని తెలియనగును. ఎలా అంటే ప్రశ్న విషయం నెం.261 లో శీర్షికగా చెప్పబడిన "పాఠ్యాంశం 2" లో కూర్చోవడానికి సంబంధించిన భంగిమ గురించి చెపుతూ, ప్రశ్న విషయం నెం.262 లో "ప్రాక్టీసును కొనసాగించడానికి భంగిమ" ఎలా ఉండాలి అని వివరిస్తూ, అది ఎందుకు అంటే ఒక పాఠ్యాంశంతో మరియు మరియొక పాఠ్యాంశంతో ప్రాక్టీసును కొనసాగించాలి గనుక అని చెప్పినప్పటికీ, ప్రశ్న విషయం నెం.261 లోని "పాఠ్యాంశం 2" అంటే ఏమిటి అని ప్రక్రియ పరమైన లోతులు ప్రస్తుత ప్రశ్న విషయంలో వివరించబడ్డాయి. పాఠ్యాంశం 2 అనేది మూల ప్రాణానికి సంబంధించి మాత్రమే చెప్పబడినప్పటికీ, "రాత్రిళ్ళు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం" అనే మాటలలో బాహాటంగా వ్యక్తం చేయని లోతులను ఆధారం చేసుకుని, చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే ఈ పాఠ్యాంశం 2 అనే ఉన్నతతర ప్రాక్టీసు ప్రక్రియ మూల ప్రాణం తన స్వంత స్థూలం తీసుకున్న తరువాతనే సాధ్యమయేది అని, దాని తరువాత మాత్రమే యోగ సాధక సమాజానికి సదరు ప్రక్రియ తెలిసి చేయబడే విధంగా అతి కొద్ది మందికి, తెలియకుండా జరిగే విధంగా కొద్ది మందికి మాత్రమే సాధ్యపడే అవకాశం అని. ఈ పాఠ్యాంశం 2 వలన ఏమి జరగనుంది అనేది ప్రస్తుత ప్రశ్న విషయంలో యథా ప్రకారం గుంభనంగానే వివరించబడింది.

3) ఇందులో చెప్పుకోవలసిన అని మాత్రమే కాక, చెప్పుకుని తీరవలసిన యోగ పరమైన డెవలప్‌మెంటుకి సంబంధించిన విషయం ఏమిటి అంటే యోగా ప్రాక్టీసు పరమైన పాఠ్యాంశం 2 తోనే మాస్టరు గారి కాలంలో 12 సంవత్సరాల పర్యంతం సాగిన యోగ ప్రయోగాలకు కొనసాగింపుగా అసలైన యోగ డెవలప్‌మెంటు ఆరంభం అయ్యింది అని. దీనితో పాటుగా చెప్పుకోదగిన అత్యంత సంతోషకరమైన విషయం ఏమిటి అంటే ఇదమిత్థంగా చెప్పుకోబడజాలని ఆ యోగా డెవలప్‌మెంటు వల్లనే యోగ ఆరంభం తరువాత దాదాపు 111 సంవత్సరాలకి ప్రశ్నలు సమాధానాలుగా యోగా రికార్డుల పరిశీలన, దానికి 3½ సంవత్సరాల తరువాత యోగా రికార్డుల పరిశీలనలో మరింత ముందుకు సాగడంగా గూగుల్ మీట్‌లు ప్రారంభమై కొనసాగుతున్నాయి అని, మాస్టరు గారి ద్వారా చెప్పబడిన "నేను చెప్పిన సాధననే సరిగా చేయనివారు నా రికార్డులను పరిశీలిస్తారా" అనే మాటల లోని అత్యంత ఫలప్రదమైన రికార్డుల పరిశీలనకు ఇది ప్రత్యక్ష

సాక్ష్యం, ఋజువు అని. కాకపోతే, దీనితో పాటు చెప్పుకోదగిన విచారకరమైన విషయం ఏమిటి అంటే దాదాపుగా యోగ సాధక సమాజం మొత్తం యోగం, యోగా ప్రాక్టీసు పేరుతో చేయబడిన ప్రయోగాలు అయిన యోగేతరమైన వాటికే ముగ్గు చూపుతోంది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఈ ఉదయం పూట ప్రాక్టీసు మరియు రాత్రిళ్ళు నీవు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం అనే ఇది మినహా ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు లేదా ప్రస్తుతానికి నథింగు మాత్రమే అవసరం. ఈ ఉదయం పూట ప్రాక్టీసు (సాయంత్రం పూట ప్రాక్టీసు గురించి ప్రస్తావించకపోవడం అనేది ప్రత్యేకించి గుర్తించి, ఎందుకు అలా అనే దాని గురించి వివరించుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. సాయంత్రం ప్రాక్టీసు ఉదయం ప్రాక్టీసుకు కొనసాగింపు మాత్రమే అని, సాయంత్రం ప్రాక్టీసకు ఉదయం ప్రాక్టీసుకు ఉన్న మాదిరిగా ప్రత్యేక ఉద్దేశ్యం అంటూ ఏమీ లేదు అనేది దీని మూలంగా తెలియనయే, గ్రహించనయే విషయం. దాని స్థానంలో దాని కంటె ఉన్నతతరమైన ప్రాక్టీసే తదుపరి మాటలలో చెప్పబడుతోంది) మరియు రాత్రిళ్ళు నీవు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం (దీనికి సంబంధించి గతంలో పలుమార్లు చెప్పుకున్న మీదట, క్లుప్తమైన వివరణ. ముందుగా, ఇది మూల ప్రాణానికి మాత్రమే సంబంధించిన విధంగా చెప్పుకోబడినా, యోగ సాధక సమాజానికి కూడ వర్తించనయినది. రాత్రిళ్ళు నిద్రకు ఉపక్రమించబోయే ముందు అనేది దైనందిన కార్యక్రమాల అలజడి నుండి విముక్తం చెందిన ప్రశాంత సమయం. ఆలోచనలను అని అన్నపుడు వస్తుతః ఆ రోజుకు సంబంధించినవే అనేది విషయం. కానీ, మానసిక విస్తృతికి ఆంక్ష/ కట్టడి కాదు. ఆలోచనలు అంటే వాటికి కొనసాగింపు అయిన మాటలు, చేతలు కూడ వాటిలో భాగమే. యోగ పరంగా ఇది పాఠ్యాంశం 2, పారిభాషికంగా సింహవలోకనం, రిటార్వను లేదా జరిగిన దానిని అవలోకించడం అనే మూల స్థాయి ప్రక్రియకు అనుగుణంగా) అనే ఇది మినహా ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు (అప్పటి ప్రస్తుతానికి ఇంకేమీ అక్కర్లేదు, సాధ్యం మరియు అవసరం కూడ కాదు) లేదా ప్రస్తుతానికి నథింగు మాత్రమే అవసరం (మూల ప్రాణ స్థూలానికి తన ఉనికి మూలం అయిన నథింగు లేదా ఏది కానీ స్థితి మాత్రమే అవసరం).

5) మెరుపు మెరిసినప్పటి అగమ్య గోచర స్థితి నుండి మరియు చీకటి ఉన్నప్పటి అగమ్య గోచర స్థితి నుండి దృశ్య మాత్ర ఘటనల పట్ల నీవు చేసే పరికింపుల పరంగా అది ఎంతవరకు, అంటే ఏ పరిమితి వరకు, పోతుంది అని ఋజువు సహితంగా నీవు తెలుసుకునేలా చేయబడతావు. మెరుపు మెరిసినప్పటి అగమ్య గోచర స్థితి (మెరుపు వలన కళ్ళు మిరిమిట్లు గొలిపి ఆ ప్రభావంతో పంచేంద్రియాలు ఏవీ పనిచేయని లేదా వాటికి ఏమీ తెలియని స్థితి) నుండి మరియు చీకటి ఉన్నప్పటి అగమ్య గోచర స్థితి (చీకటి లేదా బాహ్యంగా శక్తి ప్రాబల్యం అత్యధికంగా ఉన్న కారణంగా, దాని ప్రభావం చేత కూడ ఏమీ తెలియని స్థితి) నుండి దృశ్య మాత్ర వాస్తవంగా (జరగకుండా జరిగినట్లుగా గోచరమయ్యే "యాస్ట్రాలుకు మానసిక చిత్రాలను ఘనీభవింపచేసే సామర్థ్యం ఉంది" అనే దానికి అనుగుణంగా) ఘటనల పట్ల నీవు (మూల ప్రాణం) చేసే పరికింపుల (తన స్థూలం

ద్వారా) పరంగా అది (ఆ పరికింపు) ఎంత వరకు, అంటే ఏ పరిమితి వరకు (నథింగు మాత్రమే అవసరం అని చెప్పబడింది గనుక, దానికి అనుగుణంగా దాని క్రింది స్థాయి క్రియా పటిమ వరకు అనేది విషయం) పోతుంది అని ఋజువు సహితంగా నీవు (మూల ప్రాణం) తెలుసుకునేలా చేయబడతావు.

6) నీవు వర్ణాలను పసికడతావు, నీ మాస్టరుకు వ్యక్తం చేయగలుగుతావు. నీవు (మూల ప్రాణం) వర్ణాలను (స్థూల స్థాయి వర్ణాలను కాదు, స్థూలం ద్వారా మూల స్థాయి వర్ణాలను) పసికడతావు (గుర్తించగలుగుతావు) నీ (మూల ప్రాణం యొక్క) మాస్టరుకు (మాస్టరు స్థాయికి లేదా ఏకం బిందువు యొక్క కార్యవర్తన క్రియా స్థాయికి) వ్యక్తం చేయగలుగుతావు (మూల ప్రాణం యొక్క స్థూల స్థాయి నుండి విషయంగా మాస్టరు స్థాయికి చేరనవుతాయి, అప్పటి వరకు తెలియకుండా జరిగే ప్రక్రియ తెలియబడేలా జరుగుతుంది. ఇది యోగ సాధకుల ఆరంభ స్థాయిలు వాళ్ళ స్థూలాల మాధ్యమంగా క్రియాశీలం కావడానికి ఆరంభ ప్రక్రియగా మాత్రమే పరిగణించనవుతుంది. ఒక అనిర్వచనీయమైన ప్రగతి సోపానం).

7) అక్కడి నుండి నీ మూల సూత్రాలు ముందుకు సాగిపోయేలా వాటిని అవలంబిస్తావు. అక్కడి నుండి (ఆ పరిస్థితి నుండి) నీ (మూల ప్రాణం యొక్క) మూల సూత్రాలు (శూన్య/మూల స్థాయిల మూల సూత్రాలు ఉండగా, మూల ప్రాణం యొక్క మూల సూత్రాలు ఏమిటి అనేది వివరణార్హమే. ఇంతకు ముందు చెప్పుకున్నట్లుగా, కేవలం విధాన పరమైన మూల సూత్రాలుగా ఉన్నటువంటి వాటికి అనుగుణంగా జరుగుతున్న ప్రక్రియల వాస్తవిక ప్రకటన ఆధారంగా మూల ప్రాణం ఏర్పరచుకున్న మూల సూత్రాలు) ముందుకు సాగిపోయేలా (ఎప్పటికప్పుడు వాటి రూపురేఖలు మార్చుకుంటూ కూడ అయినప్పటికీ, విధాన పరమైన మూల సూత్రాలకు అనుగుణంగా మాత్రమే) వాటిని అవలంబిస్తావు (తెలిసినది జరగడానికి పాటించడం అవసరం అని, అది ప్రస్తుత వర్తమానంలో నిజాయితీగా తెలియడమే జరగడం అనే దానికి ఆరంభాన్ని కలిగిస్తోంది అని, ఇది అనూహ్యమైన యోగ డెవలప్‌మెంటు అని తెలియనగును).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) పాఠ్యాంశం 2 అనేది యోగ సాధకులకు స్థూల స్థాయిలో పూర్తి విస్తృత స్థాయిలో అర్థం కాకున్నప్పటికీ, అతి కొద్ది మందికి తెలిసి గానీ, కొద్ది మందికి తెలియకుండా గానీ జరుగుతున్నప్పటికీ, జరగడమే ప్రధానం గనుక, దానిని అత్యద్భుతమైన విధాన పరమైన యోగా డెవలప్‌మెంటుగా తీసుకోనవుతుంది అని తెలియనగును.

ప్రశ్న నెం.0264

ప్రశ్న నెం.0264 (23-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - దృశ్య ఘటనలు, స్ఫురణ".

1) "ఇది మీడియములలో ఒకడు అయిన ఎస్.ఆర్. రావుకు సమాచారం కోసం. నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల లక్షణాలు గనుక నిన్ను నీవు ఆదేశించుకుని వాటికి ఎడ్జస్టు కావాలి, దానిని సూక్ష్మ దృష్టి యొక్క ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని ఇంకొంచెం బాగా చూడడానికి సూక్ష్మ దృష్టిని పెద్దదిగా వృద్ధిపరుచుకోవాలి, అవి రంగు పరంగా మసక మసకగా ఉండవచ్చు, అక్కడ నీ స్ఫురణను ఉపయోగించు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0264 - ప్రశ్న నెం.0264 (23-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - దృశ్య ఘటనలు, స్ఫురణ".

1) "ఇది మీడియములలో ఒకడు అయిన యస్.ఆర్. రావుకు సమాచారం కోసం. నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల లక్షణాలు గనుక నిన్ను నీవు ఆదేశించుకుని వాటికి ఎడ్జస్టు కావాలి, దానిని సూక్ష్మ దృష్టి యొక్క ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని ఇంకొంచెం బాగా చూడడానికి సూక్ష్మ దృష్టిని పెద్దదిగా వృద్ధిపరుచుకోవాలి, అవి రంగు పరంగా మసక మసకగా ఉండవచ్చు, అక్కడ నీ స్ఫురణను ఉపయోగించు" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.263 విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను తిరగ తోడుకోవడం" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనేది పరిశీలనాత్మకంగా చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "పాఠ్యాంశం 2" అంటే ఉదయం ప్రాక్టీసు అనంతరం రాత్రిళ్ళు నిద్రకు ఉపక్రమించబోయే ముందు ఆలోచనలను తిరగ తోడుకోవడం లేదా పారిభాషిక పదంగా "సింహావలోకనం" అని చెపుతూ, దాని వలన ఏమి జరుగుతుంది అనేది ఒకానొక "అగమ్య గోచర స్థితి నుండి దృశ్య మాత్ర ఘటనల పట్ల నీవు చేసే పరికింపుల పరంగా అది ఎంతవరకు, అంటే ఏ పరిమితి వరకు, పోతుంది అని ఋజువు సహితంగా నీవు తెలుసుకునేలా చేయబడతావు, నీవు వర్ణాలను పసికడతావు, నీ మాస్టరుకు నీవు వ్యక్తం చేయగలుగుతావు, అక్కడి నుండి నీ మూల సూత్రాలు ముందుకు సాగిపోయేలా వాటిని అవలంబిస్తావు" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో "నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల లక్షణాలు గనుక (అంటే దృశ్య మాత్ర ఘటన అనేది "యాస్ట్రాలుకు మానసిక చిత్రాలను ఘనీభవింపచేసే సామర్థ్యం ఉంది" అనే దానికి అనుగుణంగా, దృశ్య ఘటనగా ఘటించే సమయానికి పంచేంద్రియ గోచరమయే ఏ విషయానికీ/ వస్తువుకీ సంబంధించినదిగా కాక, గతంలో ఎక్కడో ఎప్పుడో జరిగి ఉండి, దాని ప్రభావం మానసికంలో దాని బలీయత కారణంగా ముద్రించుకుని,

ఒక ఇదమిత్థ చిత్ర రూపం దాల్చి, ఆ మానసిక చిత్రమే యాస్ట్రలు యొక్క కార్య రీతిగా నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం, మానసిక చిత్రంగా ముద్రించుకుని ఉన్నప్పటిదిగా కాక, దృశ్య ఘటనగా ఘటించే సమయానికి సంబంధించే విధంగా నూతన పోకడకి అనువర్తనంగా సూక్ష్మంగా కనుపించడమే లేదా, ఖచ్చితంగా చెప్పుకుంటే, కనుపించేలా చేయబడడం మాత్రమే తప్ప, దానికి సంబంధించిన ఏ విషయం వెల్లడించబడదు గనుక) నిన్ను నీవు ఆదేశించుకుని (అంటే దృశ్య ఘటనలు కనుపించేలా చేయబడే సమయానికి సంబంధించిన విధంగా విషయం ఏమిటి, దాని లోతుల అన్వయం ఏమిటి అనేది తెలియబడాలి అని నిన్ను నీవు ఆదేశించుకుని) వాటికి ఎడ్జస్టు కావాలి, దానిని సూక్ష్మ దృష్టి యొక్క ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని ఇంకొంచెం బాగా చూడడానికి సూక్ష్మ దృష్టిని పెద్దదిగా వృద్ధిపరుచుకోవాలి, అవి రంగు పరంగా మసక మసకగా ఉండవచ్చు, అక్కడ నీ స్ఫురణను ఉపయోగించు" అని చెప్పబడింది.

3) దీనిలో విధాన పరంగా చెప్పుకోదగిన అత్యద్భుతమైన విషయం ఏమిటి అంటే కోట్ల కోట్ల కోటానుకోట్ల సంవత్సరాల ప్రస్తుత సృష్టి విధానంలో మేథస్సు అమోఘంగా పరిఢవిల్లి, దాని ఫలితంగా మేథో మహానుభావుల అత్యంత సాధారణ విషయంగా కుండలినీ శక్తిగా నెలకొన్న ఏ దివ్య దృష్టి (దివ్య శ్రవణం కూడ) -ప్రస్తుత దృశ్య మాత్ర ఘటనకు సంబంధించినదిగా, దివ్య దృష్టి- మహోన్నతంగా పరిగణించబడి, సృష్టి లక్ష్య విషయం సంబంధంగా ముందుకు సాగడానికి అనుల్లంఘనీయమైన అడ్డంకిగా, అడ్డుగోడగా విలసిల్లిందో, దానికి సంబంధించిన బయటపడదగని లోతులకు వెళ్ళే ప్రక్రియ ప్రస్తుత ప్రశ్న విషయం సంబంధంగా చేపట్టబడింది అని, ఇది తన స్థూలం ద్వారా మూల ప్రాణానికి మాత్రమే పరిమితమైనది అని, ఉత్తరోత్తరా దీని కథా కమామిషు ఏమిటి అనేది ప్రస్తుతానికి అందని విషయమే అని తెలియనగును. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఇది నీ మీడియములలో ఒకడు అయిన యస్.ఆర్. రావుకు సమాచారం కోసం. (ప్రత్యేకించి యస్.ఆర్. రావుకు సమాచారం కోసం అని చెప్పడంలో, అతను ఎవరు, అతనికి సమాచారం అనేది ఏ విధంగా అవసరం, ప్రస్తుత విషయంలో అతనికి మరియు సమాచారానికి ఉన్న సంబంధం ఏమిటి అనేవి రాదగిన ప్రశ్నలే. తదుపరి విషయాలలో వీటికి సంబంధించి ఏమయినా బయల్పడుతుందేమో ఎదురు చూడడం మాత్రమే ప్రస్తుతానికి చేయదగినది).

5) నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల లక్షణాలు గనుక నిన్ను నీవు ఆదేశించుకుని వాటికి ఎడ్జస్టు కావాలి. నూతన పోకడలతో (కాల గమనంతో పాటు మార్పు చెందుతూపోవడం సృష్టి ధర్మం, విధాన పరమైన విషయం. అది జీవ దశల పరంగా రూపానికి సంబంధించి ఉన్నా, ఆంతరికంగా లక్షణానికి, దశల వారీ క్రమంలో మానసికానికి, అత్యుచ్చ దశ అయిన మనిషికి సంబంధించి మానసికానికి, మానసికం యొక్క కుదింపు స్థాయి అయిన

మేథస్సుకి, ఉన్నా లక్ష్య సంబంధంగా పనిచేయని బుద్ధికి సంబంధించి ఉంది. గతానికి కొనసాగింపుగా సంబంధించి ఉన్నప్పటికీ, గతంతో సంబంధం లేని విధంగా ఉండడమే నూతన పోకడ. అలాంటి నూతన పోకడలతో) విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం (ఎప్పుడూ ఇంకా మిగిలి ఉండడం అనేది విశేషం. ఇప్పటి వరకు లేని లక్షణాన్ని కలిగి ఉండడం విలక్షణం) అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల (దృశ్యంగా ఘటించేది బాహ్యానికి కనుపించేలా చేయబడితే, సూక్ష్మంగా ఆంతరికంలో/ మానసికంలో ముద్రించుకుని, చిత్రీకరించుకుని ఉన్నటువంటిదే. ఎలా నిగూడం అంటే అది కేవలం దృశ్యం మాత్రమే, దానికి సంబంధించి దృశ్య మాత్ర ఘటనను మించి, ఏ సమాచారం, సూచన ఉండదు, దృశ్యాన్ని వీక్షించిన వారు ఏదో కేవలం ఊహించుకోవడం తప్ప) లక్షణాలు గనుక నిన్ను నీవు (మూల ప్రాణం తనను తాను) ఆదేశించుకుని (నిగూఢంగా ఉన్న దాని లోతులు తెలియబడాలి అని ఆదేశించుకుని) దానికి ఎడ్జస్టు కావాలి (లోతులు తెలియబడేలా వర్కు జరిగి లేదా పై స్థాయిల చేత వర్కు జరిపించబడి, లోతులు తెలిసేలా పరిస్థితి నెలకొనాలి, నూతన పోకడలను నిరసించకుండా అనుమతించాలి).

6) దానిని సూక్ష్మ దృష్టి యొక్క ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని ఇంకొంచెం బాగా చూడడానికి సూక్ష్మ దృష్టిని వృద్ధిపరుచుకోవాలి. దానిని (నిగూఢ దృశ్య ఘటనని) సూక్ష్మ దృష్టి (దృశ్య ఘటన స్థూల దృష్టికి లేదా మూల ప్రాణం యొక్క స్థూల సంబంధ దృష్టికే అయినప్పటికీ, సూక్ష్మ దృష్టి అంటే సూక్ష్మం యొక్క దృష్టి అని కాక, మూల స్థాయి సంబంధ సూక్ష్మమైనది మాత్రమే అని తీసుకోనగును) ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని (దృశ్య ఘటనని) ఇంకొంచెం బాగా చూడడానికి (లోతులు తెలియబడడానికి) సూక్ష్మ దృష్టిని వృద్ధిపరుచుకోవాలి.

7) అవి రంగు పరంగా మసక మసకగా ఉండవచ్చు, అక్కడ నీ స్ఫురణను ఉపయోగించు. అవి (నిగూఢ దృశ్య ఘటనలు) రంగు పరంగా (వస్తుతః రంగు అనేది దాని లక్షణాన్ని తెలియనిచ్చేదిగా, ఒక సంకేతం; సృష్టి పరంగా పనిచేస్తున్న సప్త వర్ణాలకు సృష్టి స్థాయిలకు లోబడి, ఎవరెవరి మేథో అన్వయానికి లోబడి చెప్పిన అర్థాలకు భిన్నంగా, ఒకానొక నిర్దిష్ట క్రమానికి/ అనుగుణ్యతకు సంబంధించి వాటికి ఉన్న మూల స్థాయిల అన్వయార్థమైన రంగుల పరంగా) మసక మసకగా (స్పష్టతకు ఏ మాత్రం అవకాశం లేని. ఆ స్పష్టత కేవలం రంగుకు సంబంధించింది కాదు, దృష్టి దృశ్య ఘటనగా రావడానికి సంబంధించి ఏ మానసిక చిత్రం ముద్రించుకుని ఉందో, ఆ మానసిక చిత్రం ముద్రించుకోవడానికి కారణమైన వస్తువు/ విషయం/ ఘటన, దానికి మరియు దృశ్య ఘటనలు కనుపించేలా చేయబడిన సమయంలో ఏ విషయానికి వస్తుతః అది సంబంధించి ఉంది అనే దానికి స్పష్టత. ఇది సృష్టి స్థాయి సంబంధంగా మేథో సంబంధంగా కేవలం అసంభవం అయినప్పటికీ, అది మూల ప్రాణానికి సంబంధించి సంభవం చేయబడుతున్న పరిస్థితి) ఉండవచ్చు (ఉండి తీరుతుంది, మధ్యన ఉన్న -అంటే మానసికంగా ముద్రించుకోవడం మరియు దృశ్య ఘటనగా రావడం అనే వాటికి మధ్యన ఉన్న- కాల వ్యవధి/ నిడివి

సంబంధంగా కూడ) అక్కడ నీ (మూల ప్రాణం యొక్క) స్ఫురణను (మూల ప్రాణం యొక్క ఏకం/ మూలం లేదా వన్ పాయింటు నుండి వచ్చే స్ఫురణను) ఉపయోగించు.

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) నిగూఢ దృశ్య ఘటనల లోతులకు వెళ్ళడం అనేది కేవలం మూల ప్రాణానికి సంబంధించిన ప్రక్రియ మాత్రమే అని చెప్పుకున్నప్పటికీ, ఉత్తరోత్తరా దాని కథా కమామిషు అనే దాని గురించి అందుతున్న విషయం ఏమిటి అంటే ఇది ఏ ఇతర స్థాయికి సంబంధం కాని, సంబంధం లేని, సంబంధం ఉండవలసిన అవసరం లేని విషయం అని తెలియనగును.

ప్రశ్న నెం.0265

ప్రశ్న నెం.0265 (25-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అదే స్ఫురణను అన్వేషించడం".

1) "ఇది ఎందుకు అంటే ఏవి అద్భుతమని అనిపిస్తున్నాయో, చీకటి, మెరుపు కొన్ని సూక్ష్మ దృశ్యాలుగా ఏర్పడిన అవి అర్థం కానివేనని ఏవి నీ చేత అనిపించేలా చేశాయో వాటిని చూడాలని నిన్ను నీవు బలవంతపెట్టుకోవాలి గనుక డెవలప్ కావడానికి ఆ తరువాత రేపటిని గమనించడానికి ప్రభావాన్ని నేను ఇప్పుడు నీలో ఇంకింపచేస్తున్నాను, ఆ దృశ్య ఘటనలను చూడడం అనే ఒక వీక్షణానికి అదే స్ఫురణ కోసం నీవు అన్వేషిస్తావు. దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం మరియు దేహ వ్యవస్థను బలహీనపరిచే ప్రక్రియ అనేది స్ప్రింగు చక్రాల మరియు ఇనుప దిమ్మలు అనే లోహ వ్యవస్థల చర్యయే, దేహ వ్యవస్థను పామడం, రుద్దడం అనే తైల లేపనంతో వేడిమిని ఆవిరయిపోయేలా చేస్తూ దేహ వ్యవస్థ మొత్తాన్ని జాగ్రత్తగా ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ రక్తాన్ని ప్రసరింపచేస్తూ రక్త ప్రసరణ శక్తి అనే కార్యక్రమ భాగాన్ని తమ హక్కుగా భావిస్తూ ఈ వ్యవస్థలు నిశ్శబ్దంగా క్రమానురంజకంగా పనిచేస్తుంటాయి" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0265 - ప్రశ్న నెం.0265 (25-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అదే స్ఫురణను అన్వేషించడం".

1) "ఇది ఎందుకు అంటే ఏవి అద్భుతమని అనిపిస్తున్నాయో, చీకటి, మెరుపు కొన్ని సూక్ష్మ దృశ్యాలుగా ఏర్పడిన అవి అర్థం కానివేనని ఏవి నీ చేత అనిపించేలా చేశాయో వాటిని చూడాలని నిన్ను నీవు బలవంతపెట్టుకోవాలి గనుక డెవలప్ కావడానికి ఆ తరువాత రేపటిని గమనించడానికి ప్రభావాన్ని నేను ఇపుడు నీలో ఇంకింపచేస్తున్నాను, ఆ దృశ్య ఘటనలను చూడడం అనే ఒక వీక్షణానికి అదే స్ఫురణ కోసం నీవు అన్వేషిస్తావు. దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం మరియు దేహ వ్యవస్థను బలహీనపరిచే ప్రక్రియ అనేది స్ప్రింగు చక్రాల మరియు ఇనుప దిమ్మలు అనే లోహ వ్యవస్థల చర్యయే, దేహ వ్యవస్థను

పామడం, రుద్దడం అనే తైల లేపనంతో వేడిమిని ఆవిరయిపోయేలా చేస్తూ దేహ వ్యవస్థ మొత్తాన్ని జాగ్రత్తగా ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ రక్తాన్ని ప్రసరింపచేస్తూ రక్త ప్రసరణ శక్తి అనే కార్యక్రమ భాగాన్ని తమ హక్కుగా భావిస్తూ ఈ వ్యవస్థలు నిశ్శబ్దంగా క్రమానురంజకంగా పనిచేస్తుంటాయి" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.264 విషయం "కె. కోర్సు విషయాలు - దృశ్య ఘటనలు, స్ఫురణ" కి కొనసాగింపు అని, ఒక పెద్ద వాక్యం లోని మొదటి భాగం దీని ముందరి ప్రశ్న విషయం మరియు ఆ వాక్యం లోని రెండవ భాగం ప్రస్తుత ప్రశ్న విషయం అయి ఉన్నందున, చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని విడమర్చి చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో, దాని ముందరి ప్రశ్న విషయం నెం.353 విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను తిరగ తోడుకోవడం" లోని "మెరుపు మెరిసినప్పటి అగమ్య గోచర స్థితి నుండి మరియు చీకటి ఉన్నప్పటి అగమ్య గోచర స్థితి నుండి దృశ్య మాత్ర ఘటనల పట్ల నీవు చేసే పరికింపుల పరంగా అది ఎంత వరకు, అంటే ఏ పరిమితి వరకు, పోతుంది అని ఋజువు సహితంగా నీవు తెలుసుకునేలా చేయబడతావు, నీవు వర్ణాలను పసికడతావు, నీ మాస్టరుకు నీవు వ్యక్తం చేయగలుగుతావు, అక్కడి నుండి నీ మూల సూత్రాలు ముందుకు సాగిపోయేలా వాటిని అవలంబిస్తావు" అనే దానికి కొనసాగింపు ప్రక్రియగా, "నూతన పోకడలతో విశేషంగా ఉండడం, విలక్షణంగా ఉండడం అనే రెండూ నిగూఢ దృశ్య ఘటనల లక్షణాలు గనుక, నిన్ను నీవు ఆదేశించుకుని వాటికి ఎడ్జస్టు కావాలి, దానిని సూక్ష్మ దృష్టి యొక్క ఒక దృష్టి సారింపుతో చూడాలి, తరువాత దానిని ఇంకొంచెం బాగా చూడడానికి సూక్ష్మ దృష్టిని వృద్ధిపరుచుకోవాలి, అవి రంగు పరంగా మసక మసకగా ఉండవచ్చు, అక్కడ నీ స్ఫురణను ఉపయోగించు" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో అక్కడ నీ స్ఫురణను ఉపయోగించడం అనే "ఇది ఎందుకు అంటే ఏవి అద్భుతమని అనిపిస్తున్నాయో, చీకటి, మెరుపు కొన్ని సూక్ష్మ దృశ్యాలుగా ఏర్పడిన అవి అర్థం కానివేనని ఏవి నీ చేత అనిపించేలా చేశాయో వాటిని చూడాలని నిన్ను నీవు బలవంతపెట్టుకోవాలి గనుక" అని వివరిస్తూ, అర్థం కానివి అని అనిపించేలా చేయబడిన నిగూఢ దృశ్య ఘటనలను, వాటి మర్మాన్ని చూడాలని మూల ప్రాణం తనను తాను బలవంతపెట్టుకోవడంతో పాటు "డెవలప్ కావడానికి ఆ తరువాత రేపటిని గమనించడానికి ప్రభావాన్ని నేను ఇపుడు నీలో ఇంకింపచేస్తున్నాను, ఆ దృశ్య ఘటనలను చూడడం అనే ఒక వీక్షణానికి అదే స్ఫురణ కోసం నీవు అన్వేషిస్తావు" అని చెప్పబడి, దానికి సంబంధించిన తదితర విషయాలు వెల్లడించబడ్డాయి.

3) ఇందులో చెప్పుకోదగిన విధాన పరమైన విషయం ఏమిటి అంటే "పాఠ్యాంశం 2" కు సంబంధించి జరిగే ప్రక్రియల వలన ఎలాంటి డెవలప్‌మెంట్లు చోటు చేసుకుంటాయో, వాటి వలన గతానికి సంబంధించి జరిగి ఉండి, అర్థం కానివి అని అనిపించేలా చేయబడిన నిగూఢ దృశ్య ఘటనలను వాటి మర్మం తెలియబడేలా చూడడం అనే దానితో పాటు

జరగబోయేదిగా తెలియని రేపటిని గమనించడం అనే దాని సంబంధంగా ప్రక్రియలు జరిపించబడుతున్నాయి అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఇది ఎందుకు అంటే ఏవి అద్భుతమని అనిపిస్తున్నాయో, చీకటి, మెరుపు కొన్ని సూక్ష్మ దృశ్యాలుగా ఏర్పడిన అవి అర్థం కానివేనని ఏవి నీ చేత అనిపించేలా చేశాయో వాటిని చూడాలని నిన్ను నీవు బలవంతపెట్టుకోవాలి గనుక. ఇది (మూల ప్రాణం తన స్ఫురణను ఉపయోగించడం) ఎందుకు అంటే ఏవి (ఏ నిగూఢ దృశ్య ఘటనలు) అద్భుతమని అనిపిస్తున్నాయో, చీకటి, మెరుపు (వేటి వలన అగమ్య గోచర స్థితి నెలకొంటుందో, అవి) కొన్ని సూక్ష్మ దృశ్యాలుగా (వాస్తవంగా జరగకపోయినా, మానసిక చిత్రాలుగా ముద్రించుకుని, అవే కనుపించే సూక్ష్మ దృశ్యాలుగా) ఏర్పడిన అవి (సదరు దృశ్యాలు) అర్థం కానివేనని ఏవి (కనపడిన ఏ దృశ్యాలు) నీ (మూల ప్రాణం) చేత అనిపించేలా చేశాయో (ఇది నిగూఢత దృష్ట్యా జరిగే ప్రక్రియయే తప్ప, దృశ్యాలు అలా చేయడం కాదు అని తెలియనగును) వాటిని చూడాలని (లోతులను, వాస్తవాన్ని తెలుసుకోవాలని) నిన్ను నీవు (మూల ప్రాణం తనను) బలవంతపెట్టుకోవాలి గనుక.

5) డెవలప్ కావడానికి ఆ తరువాత రేపటిని గమనించడానికి ప్రభావాన్ని నేను ఇపుడు నీలో ఇంకింపచేస్తున్నాను. డెవలప్ కావడానికి (డెవలప్ కావడం అనేది సర్వతోముఖంగా -అంటే శూన్య స్థితుల వరవడికి అనుగుణంగా, అంటే భూత వర్తమాన భవిష్యత్తులు అనే విభజన లేని విధంగా జరిగే వరవడికి అనుగుణంగా-, కానీ సృష్టి సంబంధంగా కాల విభజన జరిగి ఉన్న దృష్ట్యా, ఉన్నతతర ప్రాక్టీసుగా ఇమడ్చబడిన "పాఠ్యాంశం 2" పక్రియ ప్రభావంతో భూత వర్తమాన భవిష్యత్తులను తగిన విధంగా వర్తింపచేయడమే. అలా డెవలప్ కావడానికి) ఆ తరువాత (నిగూఢ దృశ్య ఘటనల విషయాలను, మర్మాలను చూసిన/ తెలుసుకున్న తరువాత) రేపటిని (రేపు అనేది ఈ రోజుకు రేపు అనేది కాక, అవిశ్రాంతమైన రేపు అని సందర్భానుసారంగా చెప్పుకోనవతుంది) గమనించడానికి (ప్రస్తుత సృష్టి విధానం లోని జ్యోతిష సంబంధమైన భవిష్యత్తు లోకి చూడడం, వర్తమానాన్ని కాలదన్నుకుని భవిష్యత్తులోకి వెళ్ళడం, భవిష్యత్తులో జీవించడం అనే దానికి భిన్నంగా, ఇక్కడ వాడబడిన "గమనించడం" అనే దాని లోనే అర్థం ఉంది అని గ్రహించనగును. ఏమిటి అంటే. వర్తమానాన్ని కాదనుకోకుండా, వర్తమానాన్ని వదిలిపెట్టకుండా, వర్తమానానికి పరిమితమై/ కట్టుబడి ఉంటూ లేదా వర్తమానం లోనే స్థిరంగా ఉంటూ, భూత భవిష్యత్తులను పట్టించుకోవడం అనేదిగా ప్రస్తుత సందర్భానికి రేపటిని గమనించడం అని తెలియనగును) ప్రభావాన్ని నేను (మాస్టరు స్థాయి) ఇపుడు నీలో (మూల ప్రాణంలో) ఇంకింపచేస్తున్నాను (ఇమిడిపోయేలా చేస్తున్నాను).

6) ఆ దృశ్య ఘటనలను చూడడం అనే ఒక వీక్షణానికి అదే స్ఫురణ కోసం నీవు అన్వేషిస్తావు. ఆ దృశ్య ఘటనలను చూడడం (పైన చెప్పుకున్న మాదిరిగా) అనే ఒక వీక్షణానికి అదే స్ఫురణ (మసక మసకగా కనుపించే సూక్ష్మ దృష్టిని బాగా చూడడం కోసం వృద్ధిపరుచుకోవడానికి ఉపయోగించిన అదే స్ఫురణ) కోసం నీవు (మూల ప్రాణం)

అన్వేషిస్తావు (వెతుకుతావు, తన ఏకం లేదా వన్ పాయింటు నుండి రావాలని ఆకాంక్షిస్తావు).

7) దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం మరియు దేహ వ్యవస్థను బలహీనపరిచే ప్రక్రియ అనేది స్ప్రింగు చక్రాల మరియు ఇనుప దిమ్మలు అనే లోహ వ్యవస్థల చర్యయే. దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం (రకరకాల కారణాల చేత బలహీనపడిన దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం) మరియు దేహ వ్యవస్థను బలహీనపరిచే ప్రక్రియ అనేది స్ప్రింగు చక్రాల మరియు ఇనుప దిమ్మలు అనే లోహ వ్యవస్థల చర్యయే (గడియారంలో సమస్త పనిచేసే భాగాలకు ఊతంగా పనిచేసే స్ప్రింగు చక్రం మాదిరిగా, దేహ వ్యవస్థ కోలుకోవడానికి గానీ, బలహీనపరచబడడానికి గానీ పనిచేసే మూల స్థాయిల స్ప్రింగు చక్రాలు మరియు ఇనుప దిమ్మలు లేదా స్థాణువుగా ఉండే మూల స్థాయి ఇనుప దిమ్మలు వస్తుతః లోహ దశ వ్యవస్థలు లేదా మనిషిలో పనిచేసే లోహ దశ ప్రభావాలు అనేది ఇక్కడ బయటపెట్టబడుతున్న విషయం. దీని అన్వయం ఏమిటి అనేది తదుపరి మాటలలో తెలియనవుతుంది).

8) దేహ వ్యవస్థను పామడం, రుద్దడం అనే తైల లేపనంతో వేడిమిని ఆవిరయిపోయేలా చేస్తూ దేహ వ్యవస్థ మొత్తాన్ని జాగ్రత్తగా ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ రక్తాన్ని ప్రసరింపచేస్తూ. (దేహ వ్యవస్థ అనేది ఘన పదార్థంగా లోహ దశకు సంబంధించింది, అది పనిచేయడానికి ద్రవ స్థితి చేత ప్రక్రియలు చేపట్టబడి అవసరమైన మరమ్మతులు లేదా అడ్డుపడే అంశాలను తొలగించడం/ బాగు చేయడం చేస్తూ, జీవనాధారమైన రక్త ప్రసరణ జరిగేలా చేస్తూ).

9) రక్త ప్రసరణ శక్తి అనే కార్యక్రమ భాగాన్ని తమ హక్కుగా భావిస్తూ ఈ వ్యవస్థలు నిశ్శబ్దంగా క్రమానురంజకంగా పనిచేస్తుంటాయి. (పనిచేసే భాగాలకు పనిచేయని లోహ సంబంధ లేదా లోహ దశ సంబంధ భాగాలే ఆధారం/ ఊతం అనేది విషయం. దీని అన్వయం ఏమిటి అంటే అద్భుతాలుగా అనిపించేలా కనపడే పనిచేయని నిగూఢ దృశ్య ఘటనలే వాటి లోతులు మర్మాలు తెలియబడేలా గతం చూడబడడానికి, అలాగే రేపటిని గమనించడానికి కారణం అవుతున్నాయి అని. ఈ అన్వయం కూడ దృశ్య ఘటనల మాదిరిగా కడు నిగూఢం అని గుర్తించనగును).

10) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

11) దుర్గ్రాహ్యం మాత్రమే కాక, అగ్రాహ్యం అయిన ప్రస్తుత అన్వయానికి ఉత్తరోత్తరా స్పష్టత ఏమయినా వస్తుందేమో ఎదురు చూడడం మాత్రమే అని తెలియనగును.

ప్రశ్న నెం.0266

ప్రశ్న నెం.0266 (27-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైనవి".

1) "ఈ రక్త ప్రసరణ శక్తి అనేది స్వతంత్రతను తప్ప ఏ రకమైన ఆంక్షను అయినా నిస్సంకోచంగా విధిస్తూ వర్తిస్తుంది. అది ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రానికి లోనవడం అనే క్రియా సూత్రం పట్ల సంపూర్ణ నిశ్చయం తోనూ మరియు అది కూడ అలానే వర్తించే ఏకం యొక్క వాటి సంపాదకీయ ఏకానికి విధేయంగా మసలుకోవాలనే భావాల తోనూ వర్తించడానికి ఇవి ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని నీవు భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0266 - ప్రశ్న నెం.0266 (27-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైనవి".

1) "ఈ రక్త ప్రసరణ శక్తి అనేది స్వతంత్రతను తప్ప ఏ రకమైన ఆంక్షను అయినా నిస్సంకోచంగా విధిస్తూ వర్తిస్తుంది. అది ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రానికి లోనవడం అనే క్రియా సూత్రం పట్ల సంపూర్ణ నిశ్చయం తోనూ మరియు అది కూడ అలానే వర్తించే ఏకం యొక్క వాటి సంపాదకీయ ఏకానికి విధేయంగా మసలుకోవాలనే భావాల తోనూ వర్తించడానికి ఇవి ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని నీవు భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.265 విషయం "కె. కోర్సు విషయాలు - అదే స్ఫురణను అన్వేషించడం" కి కొనసాగింపు అని, దీని ముందరి ప్రశ్న విషయం ఒక పెద్ద వాక్యం లోని మొదటి భాగం మరియు ప్రస్తుత ప్రశ్న విషయం ఆ వాక్యం లోని రెండవ భాగం అయినందున, చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని కొంత వివరంగా చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "దేహ వ్యవస్థను కోలుకునేలా చేయడం మరియు దేహ వ్యవస్థను బలహీనపరిచే ప్రక్రియ అనేది స్ప్రింగు చక్రాల మరియు ఇనుప దిమ్మలు అనే లోహ వ్యవస్థల చర్యయే, దేహ వ్యవస్థను పామడం, రుద్దడం అనే తైల లేపనంతో వేడిమిని ఆవిరయిపోయేలా చేస్తూ దేహ వ్యవస్థ మొత్తాన్ని జాగ్రత్తగా ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ రక్తాన్ని ప్రసరింపచేస్తూ రక్త ప్రసరణ శక్తి అనే కార్యక్రమ భాగాన్ని తమ హక్కుగా భావిస్తూ ఈ వ్యవస్థలు నిశ్శబ్దంగా క్రమానురంజకంగా పనిచేస్తుంటాయి" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో ఆ రక్త ప్రసరణ శక్తి ఎలా వర్తిస్తుంది అనే దానికి "ఈ రక్త ప్రసరణ శక్తి అనేది స్వతంత్రతను తప్ప ఏ రకమైన ఆంక్షను అయినా నిస్సంకోచంగా విధిస్తూ వర్తిస్తుంది" అని వివరిస్తూ, దాని సంబంధంగా మూల ప్రాణాన్ని సూటిగా ప్రశ్నించేలా "అది ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రానికి లోనవడం అనే క్రియా సూత్రం పట్ల సంపూర్ణ నిశ్చయం తోనూ మరియు అది కూడ అలానే వర్తించే ఏకం యొక్క వాటి సంపాదకీయ ఏకానికి విధేయంగా మసలుకోవాలనే భావాల

తోనూ వర్తించడానికి ఇవి ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని నీవు భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా" (లోతులు వివరణలో) అని చెప్పబడింది.

3) ఇందులో చెప్పుకోదగిన, చెప్పుకుని తీరవలసిన విధాన పరమైన విషయం ఏమిటి అంటే సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క లేదా ప్రాణం మరియు శక్తి యొక్క లేదా, ఇంకా ఖచ్చితంగా చెప్పుకోవాలి అంటే, మూల ప్రాణం మరియు మూల శక్తి యొక్క మూల సూత్రాలకు లోనయేలా వర్తించడానికి మూల ప్రాణం భావ సూచన చేసుకోవడం అనేది -అంటే ఉనికి సహితంగా ఏర్పడిన లేదా ఉనికి లోనికి వచ్చిన మూల ప్రాణం మరియు మూల శక్తి ఉనికి లోనికి రాక ముందు ఉనికి రహిత స్థాయిలలో ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని ఏకం బిందువు నుండి రాదగిన స్ఫురణ లేదా తాను చేసుకుంటున్నాను అని అనిపించే భావ సూచన వలన మూల ప్రాణం తెలుసుకోవడం అనేది- మూల ప్రాణం తన తదుపరి డెవలప్‌మెంటు దృష్ట్యా తప్పని అవసరం అని, పైకి ఎక్కడా సూచన ప్రాయంగా కూడ చెప్పబడకపోయినప్పటికీ, ఇది మూల ప్రాణానికి తన స్థూలం ద్వారా -ఎందుకు అంటే తదుపరి డెవలప్‌మెంటు స్థూల సంబంధమైనది గనుక- మాత్రమే జరగనయిన ప్రక్రియ అని, అందు నిమిత్తం మూల ప్రాణం తానుగా భావ సూచన చేసుకునే అవకాశం లేనందున, భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా అనే మాటలలో జరగవలసిన ప్రక్రియ అందించబడింది అని, దీనికి ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ ఇప్పుడు రావడమే తార్కాణం అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ఈ రక్త ప్రసరణ శక్తి అనేది స్వతంత్రతను తప్ప ఏ రకమైన ఆంక్షను అయినా నిస్సంకోచంగా విధిస్తూ వర్తిస్తుంది. ఈ రక్త ప్రసరణ శక్తి (దీని ముందరి ప్రశ్న విషయంలో లోహ వ్యవస్థలు రక్తాన్ని ప్రసరింపచేయడం చేస్తూ, ఏ రక్త ప్రసరణ శక్తి అనే కార్యక్రమ భాగాన్ని అవి తమ హక్కుగా భావించాయో, ఆ రక్త ప్రసరణ శక్తి) అనేది స్వతంత్రతను తప్ప ఏ రకమైన ఆంక్షను అయినా నిస్సంకోచంగా విధిస్తూ (స్వతంత్రత అనేది చేరుకోవలసిన అత్యుచ్చ స్థితి కదా, ఆ స్వతంత్రతకు ఆంక్షను విధించడం అనేదిగా అనిపిస్తున్న దానిని ఏ రకంగా తీసుకోవాలి అని ప్రశ్నించుకుంటే, స్వతంత్రతకు దారితీయని ఏ రకమైన ఆంక్షను అయినా వెనుకంజ వేయకుండా విధిస్తూ అని తీసుకోనగును అనేది సమాధానం) వర్తిస్తుంది.

5) అది ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రాలకు లోనవడం. అది (రక్త ప్రసరణ శక్తి వర్తించడం అనేది) ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి (తనకు తానే ప్రేరణ కాగలిగిన దక్షత ఉన్న వాటి. ఇది ఉనికి సహిత ప్రాణం మరియు శక్తి లేదా మూల ప్రాణం మరియు మూల శక్తి/ ఆది శక్తి అనే ఏకాలు లేదా ప్రాణ ఏకం మరియు శక్తి ఏకం అని తెలియనగును) యొక్క మూల సూత్రాలకు (మూల సూత్రాలు అనేవి ఉనికిలో అంతర్లీనంగా ఉన్నటువంటివి అని, అంటే ఉనికి రహిత శూన్య స్థాయిలే ఉనికి సహిత శూన్య స్థితులుగా వచ్చాయి అని, ఉనికి

సహిత శూన్య స్థితులు పరిపూర్ణం కావడం అంటే ఉనికి రహిత స్థాయిలకు లేదా మూల సూత్రాలకు లోనవడం (లోనవడమే) అని.

6) అనే క్రియా సూత్రం పట్ల సంపూర్ణ నిశ్చయం తోనూ. అనే క్రియా సూత్రం (మూల సూత్రాలు అనేవి విధాన పరమైన విషయాలను కేవలం కలిగి ఉండడం అనే నిష్క్రియాత్మకతకు సంబంధించినవి అని, క్రియా సూత్రం అంటే నిష్క్రియాత్మకతను క్రియాత్మకానికి దించే సూత్రం అని తెలియనగును) పట్ల సంపూర్ణ నిశ్చయం (అక్షర మూలాల అర్థంగా, నిశ్చయం అంటే ఏది చలనానికి కేంద్రమో అది అని, చలనం యొక్క కేంద్రం అని అన్నపుడు, చలనం యొక్క ముందరి స్థితి అయిన కేంద్రం అని, చలనానికి ఏర్పడిన కేంద్రం కాదు అని తెలియనగును) తోనూ.

7) మరియు అది కూడ అలాగే వర్తించే ఏకం యొక్క వాటి సంపాదకీయ ఏకానికి విధేయంగా మసలుకోవాలనే భావాల తోనూ వర్తించడానికి. మరియు అది కూడ అలాగే వర్తించే ఏకం (ప్రాణం యొక్క క్రింది స్థాయి అయిన ఏకం ఒక రకంగా సంకల్ప పటిమ లేదా క్రియా పటిమ అనే ఏకం) యొక్క వాటి (పై రెండు ఏకాల) సంపాదకీయ ఏకానికి (సంపాదకీయ ఏకం అంటే యం.టీ.యే. అని, నిష్క్రియాత్మకం అయిన యం.టీ.ఏ. కి క్రియాత్మకమైన ఏకం అని, అది యోగ సంబంధంగా సమాచారాలను చేరవేయడానికి రెండు ఏకాలకు సంబంధించిన ఏకం అని ఇక్కడ బయట పెట్టబడిన విషయం) విధేయంగా (సంపాదకీయ ఏకం లేదా యం.టీ.యే. ద్వారా చేరవేయబడిన సమాచారాలు, నిర్దేశాలు, వగైరా వాటికి అనుగుణంగా) మసలుకోవాలనే భావాలతోనూ (ఏకం యొక్క భావాల తోనూ) వర్తించడానికి.

8) ఇవి ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని నీవు భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా. ఇవి (పై రెండు ఏకాలు) ఏ దృక్పథాలను (వాటి ముందరి మూల సూత్రాల సంబంధమైన దృక్పథాలను లేదా క్రియా రూపానికి రావడానికి లేదా తీసుకురాబడడానికి సంబంధించిన సూక్ష్మ దృష్టి పరమైన మార్గాలను) కలిగి ఉన్నాయి అని నీవు (మూల ప్రాణం) భావ సూచన (భావ సూచన అనేది భవ/ ఆరంభ ఉనికి సంబంధమైన తానే లేదా తనకు తానే సూచన ఇచ్చుకోవడం అని అనిపించినా, అది వస్తుతః దాని మూలం/ ఏకం నుండి రాదగినది/ వస్తుంది అనేది విషయం, తనకు అందించబడుతుంది అని తెలియకున్నందున) చేసుకోలేకపోయావా (భావ సూచన చేసుకోవలసిన అవసరం ఉంది అని తెలియని కారణంగా, ఆ భావ సూచనను చేసుకోలేకపోయావా) లేదా చేసుకోలేదా (చేసుకోలేదా అని అన్నపుడు, చేసుకోలేకపోవడం, అలా చేసుకోవాలని తెలియని కారణంగా అనే దానికి భిన్నంగా, చేసుకోలేదా అనే దానిలో భావ సూచన చేసుకోవాలని తెలిసినా కూడ భావ సూచన చేసుకోలేదా అనేది ధ్వనించడం తెలియనవుతున్నప్పటికీ, భావ సూచన చేసుకోవాలని తెలియడం అనేది తెలియబడని పై స్థాయిల ప్రక్రియ మాత్రమే తప్ప, మూల ప్రాణానికి

స్వంతంగా తెలియనయేది కాదు అని తెలియనగును, ఎందుకు అంటే భావ సూచన అనే దాని లోతులు అలాంటివే గనుక).

9) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

10) మనుషులు యాదాలాపంగా చెప్పుకునే స్ఫురణయే భావ సూచన అని, కానీ అసలైన అర్థం లోని స్ఫురణ లేదా భావ సూచన అనేది సృష్టి మానవులకు, మేథో మహానుభావులతో సహా, ఎవరికీ అందుబాటులో ఉండనిది, ఉండదగనిది అని తెలియనగును.

ప్రశ్న నెం.0267

ప్రశ్న నెం.0267 (29-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - బలహీనపరిచే క్రియా పటిమ ఏదీ లేదు".

1) "బలహీనపరిచే శక్తి లేదా క్రియా పటిమ అంటూ ఏదీ లేదు, కానీ బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి, సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను సంతృప్తిపరచడానికి నిన్ను పిలిచి అదే మూల సూత్రంతో చక్రాలు తిరిగేలా చేస్తుంది. ఆహారం ఇవ్వడాలను ఆపివేసే ఒకలాంటి సంకల్పమే ఆ సంకల్పం కానీ ఈ సందర్భంలో కాదు (అది కూడ నియమానుసారమే), కానీ సత్తువ పుంజుకోవడం కోసం మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0267 - ప్రశ్న నెం.0267 (29-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - బలహీనపరిచే క్రియా పటిమ ఏదీ లేదు".

1) "బలహీనపరిచే శక్తి లేదా క్రియా పటిమ అంటూ ఏదీ లేదు, కానీ బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి, సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను సంతృప్తిపరచడానికి నిన్ను పిలిచి అదే మూల సూత్రంతో చక్రాలు తిరిగేలా చేస్తుంది. ఆహారం ఇవ్వడాలను ఆపివేసే ఒకలాంటి సంకల్పమే ఆ సంకల్పం కానీ ఈ సందర్భంలో కాదు (అది కూడ నియమానుసారమే), కానీ సత్తువ పుంజుకోవడం కోసం మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ నమః ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.266 విషయం "కె. కోర్సు విషయాలు - సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైనవి" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనేది యథా ప్రకారం చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "అది (రక్త ప్రసరణ శక్తి) ఏమిటి మరియు సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రానికి లోనవడం అనే క్రియా సూత్రం పట్ల సంపూర్ణ నిశ్చయం తోనూ మరియు అది కూడ అలానే వర్తించే ఏకం యొక్క వాటి సంపాదకీయ ఏకానికి విధేయంగా మసలుకోవాలనే భావాల తోనూ వర్తించడానికి ఇవి (రెండు ఏకాలు) ఏ దృక్పథాలను కలిగి ఉన్నాయి అని నీవు భావ సూచన చేసుకోలేకపోయావా లేదా చేసుకోలేదా" అని ప్రశ్నిస్తూ, చేసుకోవలసిన భావ సూచన అందించబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సర్వోత్కృష్ట స్వస్వప్రేరణా దక్షమైన వాటి యొక్క మూల సూత్రానికి లోనవడం అనే క్రియా సూత్రం గురించి లేదా ఆ సూత్రానికి సంబంధించిన కార్యవర్తన రూపం అయిన క్రియా పటిమ సంబంధంగా "బలహీనపరిచే క్రియా పటిమ అంటూ ఏదీ లేదు" అని ఉద్ఘాటిస్తూ, "కానీ బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి, సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను సంతృప్తిపరచడానికి నిన్ను పిలిచి అదే మూల సూత్రంతో చక్రాలు తిరిగేలా చేస్తుంది. ఆహారం ఇవ్వడాలను ఆపివేసే ఒకలాంటి సంకల్పమే ఆ సంకల్పం కానీ ఈ సందర్భంలో కాదు" అని స్థూల సంబంధమైన ఒకానొక లక్ష్య దశను వివరిస్తూ, "కానీ సత్తువ పుంజుకోవడం కోసం మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది" అని సంకల్పం యొక్క కార్యక్రమం గురించి చెప్పబడింది.

3) ఇందులో చెప్పుకుని తీరవలసిన విషయం ఏమిటి అంటే మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పం నెరవేరే దిశగా మూల ప్రాణం లక్ష్య సిద్ధికి చేరుకోవడానికి ప్రాణం ఉనికి లోనికి రాక ముందరి ఉనికి రహిత శూన్య స్థితుల లోని ప్రాణమే సంకల్పంగా, శక్తియే సంకల్ప పటిమగా లేదా క్రియా పటిమగా పనిచేయవలసిన అవసరం అని, వాటికి సంబంధించి ప్రక్రియ పరమైన లోతుల విషయాలే ఇక్కడ గుంభనంగా వెల్లడించబడుతున్నాయి అని, అవి వివరణ అనంతరం కూడ అర్థం కావడం కష్టమే అయినప్పటికీ, వాటి లోతుల ప్రభావం వలన ఎవరెవరి అర్హత, స్థాయి, అవసరం ఆధారంగా, యోగ సాధకులకు వారి మూలాల సంబంధంగా తప్పక ఉపయోగం ఉంటుంది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) బలహీనపరిచే శక్తి లేదా క్రియా పటిమ అంటూ ఏదీ లేదు. (సృష్టిలో పనిచేసే శక్తి యొక్క లక్షణమే హెచ్చుతగ్గులు, ఉత్థానపతనాలు. ప్రస్తుత మూల స్థాయిది అయిన శక్తి లేదా క్రియా పటిమ బలహీనపడదు, బలహీనపరచదు అనేది విషయం. మూల స్థాయిలకు సంబంధించిన ఏదీ సృష్టి స్థాయిలకు, వ్యక్తి స్థాయిలకు యథాతథంగా దిగి రాకపోవడమే

దీనికి కారణం. కాకపోతే, ఈ సందర్భంగా చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే మానవుల లేదా మానవ జీవుల శరీరాలలో యాదాలాపంగా జరిగే ప్రాథమిక కార్యక్రమాలు -ఉదాహరణకు మాట్లాడడం, ఆకలి, దప్పిక, వగైరా- మూల స్థాయిల ప్రక్రియల ప్రభావం తోనే నడుస్తున్నాయి అని, మాటలో నిజాయితీ లేకపోవడం అనే దానిని మినహాయించి).

5) కానీ బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి, సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను సంతృప్తిపరచడానికి నిన్ను పిలిచి అదే మూల సూత్రంతో చక్రాలు తిరిగేలా చేస్తుంది. కానీ (పైన చెప్పుకున్న దానికి భిన్నంగా) బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా (ఇది ప్రస్తుత సృష్టి విధానంలో జరగనిది, జరిగే అవకాశం లేనిది, కేవలం యోగ సంబంధంగా మాత్రమే జరగనయిన మౌలిక ప్రక్రియగా చెప్పబడుతోంది అని తెలియనగును. బాహ్య పదార్థాలను లేదా కర్మ పదార్థాన్ని బయటికి నెట్టివేయడం అనేది యోగ ప్రాక్టీసు సమయంలో ప్లెంటీ ఆఫ్ ప్రాణా ప్రవేశించి చేసే మౌలిక కార్యక్రమం అని తెలిసిన, చెప్పుకున్న విషయమే. కానీ ఇక్కడ వాడబడిన మాట "ప్లెంటీ ఆఫ్ ప్రాణా" అని కాక "క్రియా పటిమ" అని వాడబడడం వివరించుకోదగినదే. మూల ప్రాణం నుంచి వచ్చిన ప్లెంటీ ఆఫ్ ప్రాణా సాధకుని శరీర సంబంధంగా సమస్తం తెలుసుకునేదిగా ప్రాణ సంబంధం అని, కర్మ పదార్థాన్ని కదిలించేలా శరీరంలో పనిచేసేదిగా క్రియా పటిమ సంబంధం అని, రెండిటి సమ్మేళనమే ప్లెంటీ ఆఫ్ ప్రాణా అని తెలియనగును) క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది (క్రియా పటిమ) ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి (ప్రస్తుతం యాస్ట్రలు లేదా సూక్ష్మం ఆలోచనలను లేదా మనసు చేసే ఆలోచనలను లేదా మానసిక తలాన్ని ఆహారంగా చేసుకుని, అన్ని తలాలు తనకు అనుగుణంగా పనిచేసేలా చేసుకుందని ఇదివరలో చెప్పుకున్న విషయమే. ఇది ప్రస్తుత సృష్టి విధానానికి సంబంధించి ఉండగా, ఇక్కడ యోగ సంబంధంగా చెప్పుకుంటున్న "ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి" అని అన్నపుడు, క్రియా పటిమ ఆలోచనలు అనే పదార్థాన్ని ఏకంకు ఆహారంగా ఇవ్వడానికి అని, ఆలోచనల మీద, ఆలోచనల తీరు మీద, మానసిక తలం మీద ఆధిపత్యం సూక్ష్మం నుండి ఏకంకు మళ్ళుతుంది అని, ఇది సృష్టి లక్ష్య సిద్ధిలో ఒక కీలక ఘట్టం అని తెలియనగును) సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను (గడియారానికి స్ప్రింగు చక్రం మాదిరిగా, మానవ జీవన గమనానికి ఆధారమైన చక్రాలను) సంతృప్తిపరచడానికి నిన్ను (మూల ప్రాణాన్ని) పిలిచి అదే మూల సూత్రంతో (క్రియా సూత్రంతో) చక్రాలు తిరిగేలా చేస్తుంది.

6) ఆహారం ఇవ్వడాలను ఆపివేసే ఒకలాంటి సంకల్పమే ఆ సంకల్పం కానీ ఈ సందర్భంలో కాదు (అది కూడ నియమానుసారమే). (ప్రస్తుత సృష్టి విధాన పరిస్థితులలో ప్రాణం నిలవడానికి ఆహారం అవసరం అయి ఉండగా, పై ప్రక్రియ అనంతరం ఆహారం అవసరం ఉండదు అనేది విషయం, లోతులు కడు గంభీరం) కానీ ఈ సందర్భంలో కాదు అది కూడ నియమానుసారమే (దానికి సంబంధించిన కొన్ని పరిణామాలు చోటు చేసుకున్న తరువాతనే).

7) కానీ సత్తువ పుంజుకోవడం కోసం మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది. కానీ సత్తువ పుంజుకోవడం కోసం (కర్మ పదార్థం బయటికి నెట్టివేయబడినపుడు, నిస్సత్తువగా అనిపించే పరిస్థితి నుండి సత్తువ పుంజుకోవడం కోసం) మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో (ప్రస్తుత సృష్టి విధానంలో మెదడు ద్వారా అందేవి/ అందించబడేవి ఆలోచనలకు పరిమితమైన సమాచారాలు కాగా, అదే మెదడును ప్రస్తుతం పనిచేయని విధంగా, యోగ ప్రక్రియల ఫలితంగా మాత్రమే పనిచేయగలిగిన విధంగా, భవ సంబంధమైన భావాలు సున్నితతర సూత్రాలుగా అనుసంధానించబడి ఉన్నాయి అని, ఇక్కడ పైన చెప్పుకుంటున్న ప్రక్రియల అనంతరం ఆ భావాలు పనిచేస్తాయి అని, రెండు సందర్భాల లోను వాహకం యం.టీ.యే. అని తెలియనగును) పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే (సత్తువను కూడగట్టుకునే) లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది (సంకల్పం పనిచేసే స్థాయి రావడం అనేది సంకల్ప సిద్ధికి దరిదాపులకు వచ్చినట్లుగా తీసుకోనవుతుంది).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) సంకల్పం నెరవేరడం అనేది మామూలుగా చెప్పుకోనయిన విషయమే అయినప్పటికీ, సంకల్పం పనిచేయడం అనే దానిని ప్రస్తుత ప్రశ్న విషయంలో ప్రస్తావించడం అనేది విధాన పరమైన యోగా డెవలప్‌మెంటుకు కేవలం విషయంగా తార్కాణం అని తెలియనగును.

ప్రశ్న నెం.0268

ప్రశ్న నెం.0268 (31-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - క్రియా పటిమను పుంజుకోవడం".

1) "కటకాలకు మరియు బిగించబడిన కంటిపొర స్క్రూకు మధ్యన ఉన్న నేత్ర నాటికి ఆనుకుని ఉండి మెదడు నాడి వర్తిస్తుంటుంది. కంటి పొరకు దగ్గరలో ఆహారాన్ని విరజిమ్మే స్తంభం ఒకటి ఉంది, ఆ ఆహారం దానిని ఆవిరయేలా చేసి వేడి ఆవిరి స్థితిగా రూపొందుతుంది. ఆ వేడి ఆవిరి నుండి వ్యవస్థను ఆవిరయిపోయేలా చేసి స్తంభానికి వ్రేలాడేలా పదార్థపు ఫలితాన్ని రాబట్టి దానిని మిశ్రమంగా కలగలిపి క్రియా పటిమను రూపొందించే ఫలితంతో వేడి ఆవిరిని లోనికి ఇముడ్చుకుని అటు పిమ్మట ఒత్తిడిని అలాగే ఉంచేలా సత్తువ పుంజుకుంటుంది, అంటే ఎలాంటి ఆహారంతో పని లేకుండా అదే అదిగా కుదురుకుంటుంది, కేవలం వేడి ఆవిరి పదార్థం ఈథరు ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని సుఖానుభూతి పొందే ఏకం అదే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0268 - ప్రశ్న నెం.0268 (31-7-2026) విషయం "కె. కోర్సు విషయాలు - క్రియా పటిమను పుంజుకోవడం".

1) "కటకాలకు మరియు బిగించబడిన కంటిపొర స్క్రూకు మధ్యన ఉన్న నేత్ర నాడికి ఆనుకుని ఉండి మెదడు నాడి వర్తిస్తుంటుంది. కంటి పొరకు దగ్గరలో ఆహారాన్ని విరజిమ్మే స్తంభం ఒకటి ఉంది, ఆ ఆహారం దానిని ఆవిరయేలా చేసి వేడి ఆవిరి స్థితిగా రూపొందుతుంది. ఆ వేడి ఆవిరి నుండి వ్యవస్థను ఆవిరయిపోయేలా చేసి స్తంభానికి వ్రేలాడేలా పదార్థపు ఫలితాన్ని రాబట్టి దానిని మిశ్రమంగా కలగలిపి క్రియా పటిమను రూపొందించే ఫలితంతో వేడి ఆవిరిని లోనికి ఇముడ్చుకుని అటు పిమ్మట ఒత్తిడిని అలాగే ఉంచేలా సత్తువ పుంజుకుంటుంది, అంటే ఎలాంటి ఆహారంతో పని లేకుండా అదే అదిగా కుదురుకుంటుంది, కేవలం వేడి ఆవిరి పదార్థం ఈథరు ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని సుఖానుభూతి పొందే ఏకం అదే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.267 విషయం "కె. కోర్సు విషయాలు - బలహీనపరిచే క్రియా పటిమ ఏదీ లేదు" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనేది దీని ముందరి మరియు ప్రస్తుత ప్రశ్న విషయాల శీర్షికలలో -అంటే "బలహీనపరిచే క్రియా పటిమ ఏదీ లేదు" మరియు "క్రియా పటిమను పుంజుకోవడం" అనే శీర్షికలలో- "క్రియా పటిమ" అనే మాట సంబంధంగా ఉన్న ఒకలాంటి సామ్యాన్ని ఆధారం చేసుకుని, తెలియని లోతులలో ఏదో స్ఫురిస్తున్నప్పటికీ, దాని గురించి వివరంగా చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "బలహీనపరిచే శక్తి లేదా క్రియా పటిమ అంటూ ఏదీ లేదు" అని ఉద్ఘాటిస్తూ, ఆ క్రియా పటిమ యోగ సంబంధ కార్యక్రమంలో ఏమి చేస్తుంది అనేదిగా "కానీ బాహ్య పదార్థాలను బయటికి నెట్టివేసేలా క్రియా పటిమ పనిచేస్తే, అపుడు అది ఆలోచనలు అనే పదార్థాన్ని ఆహారంగా ఇవ్వడానికి, సంకల్పం యొక్క క్రియా పటిమతో చక్రాలను సంతృప్తిపరచడానికి నిన్ను పిలిచి అదే మూల సూత్రంతో చక్రాలు తిరిగేలా చేస్తుంది" అని వివరిస్తూ, సంకల్పం గురించి, సంకల్పం ఏమి చేస్తుంది అనే దాని గురించి "ఆహారం ఇవ్వడాలను ఆపివేసే ఒకలాంటి సంకల్పమే ఆ సంకల్పం కానీ ఈ సందర్భంలో కాదు (అది కూడ నియమానుసారమే), కానీ సత్తువ పుంజుకోవడం కోసం మెదడు నాడితో అనుసంధానించబడిన దారాల లాంటి భావాల సున్నితతర సూత్రాలతో పనిచేసే వ్యవస్థతో సత్తువకు తృప్తి కలిగే లాంటి అభిప్రాయాల స్ఫురణతో వర్తించమని మెదడును పిలవడంతో మాత్రమే సంకల్పం పనిచేస్తుంది" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో మెదడు నాడి స్థానం గురించి "కటకాలకు మరియు బిగించబడిన కంటిపొర స్క్రూకు మధ్యన ఉన్న నేత్ర నాడికి ఆనుకుని ఉండి మెదడు నాడి వర్తిస్తుంటుంది" అని ప్రస్తావన చేస్తూ, "కంటి పొరకు దగ్గరలో ఆహారాన్ని విరజిమ్మే స్తంభం ఒకటి ఉంది, ఆ ఆహారం దానిని ఆవిరయేలా చేసి వేడి ఆవిరి స్థితిగా రూపొందుతుంది" (వగైరా వగైరా) అని ప్రక్రియ పరమైన విషయాలను వివరిస్తూ, "క్రియా పటిమను రూపొందించే ఫలితంతో వేడి ఆవిరిని

లోనికి ఇముడ్చుకుని అటు పిమ్మట ఒత్తిడిని అలాగే ఉంచేలా సత్తువ పుంజుకుంటుంది, అంటే ఎలాంటి ఆహారంతో పని లేకుండా అదే అదిగా కుదురుకుంటుంది, కేవలం వేడి ఆవిరి పదార్థం ఈథరు ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని సుఖానుభూతి పొందే ఏకం అదే" అని ఏకం యొక్క ప్రత్యేక ఉనికి గురించి స్పష్టంగా తెలియచేయబడింది.

3) ఇందులో, అత్యంత లోతుల విషయంగా -అంటే ప్రాణం అంటే ఏకం, ఏకం అంటే ప్రాణం అని సాధారణ రీతిలో చెప్పుకునే పరిస్థితి నుండి, ప్రాణానికి ఏకానికి మధ్య సూక్ష్మాతిసూక్ష్మమైన భిన్నత్వం ఉంది అనేలా ఏకం యొక్క ఉనికి గురించిన లోతుల విషయంగా- చెప్పుకోవలసింది ఏమిటి అంటే ప్రాణానికి సమాంతరంగా ఉన్న సంకల్పం యొక్క తదుపరి స్థితి అయిన సంకల్ప పటిమ లేదా క్రియా పటిమయే ఏకం అని ఒకరకంగా స్పష్టం చేసినప్పటికీ, తెలియని లోతుల ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఉత్తరోత్తరా రానవుతాయని ఆశించనవుతుంది. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) కటకాలకు మరియు బిగించబడిన కంటిపొర స్క్రూకు మధ్యన ఉన్న నేత్ర నాడికి ఆనుకుని ఉండి మెదడు నాడి వర్తిస్తుంటుంది. కటకాలకు (కంటిమీద ఉండే గాజు పలకలు) మరియు బిగించబడిన కంటి పొర స్క్రూకు (దీని గురించి ఇంతకు ముందు చెప్పుకోవడం జరిగింది) మధ్యన ఉన్న నేత్ర నాడికి (మూడు పొరలుగా ఉండే నేత్ర నాడికి) అనుకుని ఉండి మెదడు నాడి (మెదడు యొక్క నాడి) వర్తిస్తుంటుంది (దృష్టి సంబంధ కార్యక్రమానికి సంబంధించి).

5) కంటి పొరకు దగ్గరలో ఆహారాన్ని విరజిమ్మే స్తంభం ఒకటి ఉంది, ఆ ఆహారం దానిని ఆవిరయేలా చేసి వేడి ఆవిరి స్థితిగా రూపొందుతుంది. కంటి పొరకు దగ్గరలో ఆహారాన్ని (ఆలోచనలు అనే ఆహారాన్ని. కంటికి దృశ్యాలుగా గోచరించే వాటిని ఆధారంగా చేసుకుని సూక్ష్మం యొక్క కార్యక్రమాలకు పనికివచ్చేలా ఇవ్వబడే ఆలోచనలు అనే ఆహారాన్ని) విరజిమ్మే స్తంభం ఒకటి (స్థూలంగా, సూక్ష్మంగా కూడ తెలియబడని మూల స్థాయి స్తంభం ఒకటి) ఉంది, ఆ ఆహారం (యోగ ప్రక్రియల అనంతరం సూక్ష్మం నుండి మళ్ళించబడి ఏకంకు ఇవ్వబడే ఆలోచనలు అనే ఆహారం) దానిని (సూక్ష్మానికి ఇవ్వబడే ఆలోచనల ఆహారాన్ని) ఆవిరయేలా చేసి వేడి ఆవిరి స్థితిగా (అత్యంత కుదింపు పొందిన స్థితిగా, స్థాయిగా కాదు) రూపొందుతుంది (రూపు దిద్దుకుంటుంది).

6) ఆ వేడి ఆవిరి నుండి వ్యవస్థను ఆవిరయిపోయేలా చేసి స్తంభానికి వ్రేలాడేలా పదార్థపు ఫలితాన్ని రాబట్టి దానిని మిశ్రమంగా కలగలిపి క్రియా పటిమను రూపొందించే ఫలితంతో వేడి ఆవిరిని లోనికి ఇముడ్చుకుని అటు పిమ్మట ఒత్తిడిని అలాగే ఉంచేలా సత్తువ పుంజుకుంటుంది. ఆ వేడి ఆవిరి నుండి (వేడి ఆవిరి స్థితి నుండి) వ్యవస్థను (ఆలోచనా వ్యవస్థను. ఇప్పటి వరకు పనిచేస్తున్న ఆలోచనా వ్యవస్థను) ఆవిరయిపోయేలా చేసి (పైన చెప్పుకున్నది ఆలోచనలు కాగా, ఇక్కడ ఆలోచనా వ్యవస్థ అని గుర్తించనగును) స్తంభానికి

వ్రేలాడేలా పదార్థపు ఫలితాన్ని (ఆవిరయిపోయేలా చేయబడిన పదార్థపు ఫలితాన్ని) రాబట్టి దానిని మిశ్రమంగా కలగలిపి క్రియా పటిమను రూపొందించే ఫలితంతో (క్రియా పటిమను రూపొందించడం అని అన్నపుడు, దీని సంబంధంగా అందించబడి, చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే ఏకం అనేది పనిచేయని స్థితి అయితే, క్రియా పటిమ అనేది పనిచేయగలిగిన, కానీ పనిచేయనారంభించని స్థితి అని -ఏకం బిందువు మరియు మాస్టరు స్థాయి లేదా ప్రాణం మరియు శక్తి మాదిరిగా-) వేడి ఆవిరిని లోనికి ఇముడ్చుకుని (క్రియా పటిమ లోనికి ఇముడ్చుకుని, జరిగే ప్రక్రియగా) అటు పిమ్మట ఒత్తిడిని అలాగే ఉంచేలా సత్తువ పుంజుకుంటుంది (సదరు ప్రక్రియ కర్మ పదార్థాన్ని ప్లెంటీ ఆఫ్ ప్రాణా కదిలించి కుదిలించినపుడు, స్థూలంలో నిస్సత్తువగా ప్రభావం చూపుతూ, ఎప్పటికప్పుడు సత్తువను పుంజుకోవడం, తట్టుకునే శక్తి పెరగడం అనే ప్రక్రియకు అన్వయించుకోనవుతుంది).

7) అంటే ఎలాంటి ఆహారంతో పని లేకుండా అదే అదిగా కుదురుకుంటుంది. అంటే ఎలాంటి ఆహారంతో (ఆలోచనల ఆహారంతో గానీ, ఆలోచనల కారణంగా స్థూల ఆహారంతో గానీ పని లేకుండా (అవసరం లేకుండా) అదే (సంకల్పమే) అదిగా (సంకల్ప బలంగా/ పటిమగా లేదా క్రియా పటిమగా లేదా సత్తువగా కుదురుకుంటుంది (స్థిరపడుతుంది).

8) కేవలం వేడి ఆవిరి పదార్థం ఈథరు ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని సుఖానుభూతి పొందే ఏకం అదే. కేవలం వేడి ఆవిరి (వేడి ఆవిరి అనేది యోగ పరంగా వాడబడిన మాటయే అయినా, పంచ భూతాలుగా పేర్కొనబడుతున్న పృథివి, ఆపస్సు, తేజస్సు, వాయువు, ఆకాశం అనే వాటిలో -అంటే మూల స్థాయిల పొడిగింపులుగా సృష్టి స్థాయిలలో సూక్ష్మంగా ఉన్నటువంటి, పనిచేస్తున్నటువంటి పంచ భూతాలలో- ఆపస్సు అనేది స్థూల జలం కాదు, సూక్ష్మ జలం కాదు, ఇక్కడ చెప్పుకుంటున్న వేడి ఆవిరికి లేదా మూల స్థాయిల వేడి ఆవిరికి సంబంధించింది అని తెలియనగును) పదార్థం (వ్యుత్పత్తి అర్థంగా, పదము యొక్క సగం. అక్షర మూలాల అర్థంగా పదం లేదా స్థితి యొక్క అర్థం లేదా సగం అని, రూపంగా తయారయిన సగం, లక్షణ పరమైన సగాన్ని పొంది పరిపూర్ణం కావలసిన అవసరం, యోగ ప్రక్రియలు సమస్తం దీనికి సంబంధించినవే అని తెలియనగును) ఈథరు (ఆకాశం లేదా ఆకాశ తత్త్వం, మూల స్థాయిదిగా) ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని (మూడిటిని విడివిడిగా కాక, వాటి సమ్మేళనాన్ని) సుఖానుభూతి (సుఖం అనేది వస్తుతః స్థూల స్థాయి సంబంధం అయినప్పటికీ, దాని సూక్ష్మమైన అనుభూతి ఏకంకు సంబంధించింది అనేది ఇక్కడి విషయం) పొందే ఏకం అదే.

9) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

10) "ఏకం ఆ ఏకంను చూడాలి" అనే ఒక మితి లక్ష్యం లోని ఏకం అంటే, సాధారణ అర్థాన్ని మించి, దానికి అంటూ ఒక సూక్ష్మాతిసూక్ష్మమైన మూల స్థాయి ఉనికి ఉందని తెలియడం

అనేది యోగ పరమైన లోతుల లోతుల లోతులకు వెళ్ళే అవకాశాన్ని కలిగిస్తుంది అని తెలియనగును.

ప్రశ్న నెం.0269

ప్రశ్న నెం.0269 (2-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - శీతల పవనాలు పుంజుకోవడం".

1) "వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం శీతల పవనాలు పుంజుకునేలా సంతృప్తికరంగా వాటిని జతచేర్చి సుఖానుభూతిని పొందే నిమిత్తం ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది. ఆ సుఖానుభూతి ఏమిటి అంటే సహృదయులు అయిన మనుషులకు కరుణ జనిత విముక్తిని ఉదారంగా కలిగించడం మరియు మిగతా వారిని వేరే రీతిలో అతి కష్టంగా ముందుకు తీసుకుపోవడానికి తేనె లాంటి ఏదో కథా వస్తువుతో మాట్లాడే మేథో మస్తకపు విధానాన్ని దిగజారుడుతనం నుండి మరమ్మతు చేసే లాంటి సూక్ష్మాంశాలను భావ సూచన చేసుకునేలా శీతల పవనాలను శాస్త్ర సమ్మతం చేసి వీక్షింపచేయడం ద్వారా సహృదయులకు విరోధులు అయిన మనుషులను కేవలం ప్రజ్ఞా రహిత స్థితిలో మాత్రమే విముక్తిని సుఖానుభూతి చెందేలా శాపోపహతులను చేయడం, ఈ రెండిటిని ఏక కాలంలో విడివిడిగా జరిపించడం, ఒక విభాగపు శాఖ లోని ఆ పదవిలో పనిచేసేది ఎవరు అంటే అతనే లేదా నేనే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0269 - ప్రశ్న నెం.0269 (2-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - శీతల పవనాలు పుంజుకోవడం".

1) "వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం శీతల పవనాలు పుంజుకునేలా సంతృప్తికరంగా వాటిని జతచేర్చి సుఖానుభూతిని పొందే నిమిత్తం ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది. ఆ సుఖానుభూతి ఏమిటి అంటే సహృదయులు అయిన మనుషులకు కరుణ జనిత విముక్తిని ఉదారంగా కలిగించడం మరియు మిగతా వారిని వేరే రీతిలో అతి కష్టంగా ముందుకు తీసుకుపోవడానికి తేనె లాంటి ఏదో కథా వస్తువుతో మాట్లాడే మేథో మస్తకపు విధానాన్ని దిగజారుడుతనం నుండి మరమ్మతు చేసే లాంటి సూక్ష్మాంశాలను భావ సూచన చేసుకునేలా శీతల పవనాలను శాస్త్ర సమ్మతం చేసి వీక్షింపచేయడం ద్వారా సహృదయులకు విరోధులు అయిన మనుషులను కేవలం ప్రజ్ఞా రహిత స్థితిలో మాత్రమే విముక్తిని సుఖానుభూతి చెందేలా శాపోపహతులను చేయడం, ఈ రెండిటిని ఏక కాలంలో విడివిడిగా జరిపించడం, ఒక విభాగపు శాఖ లోని ఆ పదవిలో పనిచేసేది ఎవరు అంటే అతనే లేదా నేనే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.268 విషయం "కె. కోర్సు విషయాలు - క్రియా పటిమను పుంజుకోవడం" కి కొనసాగింపు అని చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని వివరంగా చెప్పుకోవడం ఎంతయినా అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో అప్పటికి -ఇప్పటికి కూడ- భవిష్య సూచకంగా ఎలాంటి ఆహారంతో పని లేకుండా అదే (సంకల్పమే) అదిగా (సంకల్ప పటిమగా లేదా క్రియ పటిమగా లేదా సత్తువగా) కుదురుకుంటుంది అని వివరిస్తూ, కేవలం వేడి ఆవిరి, పదార్థం (ఆలోచనలు అనే పదార్థం), ఈథరు (ఆకాశం) ఈ మూడిటి మాధ్యమంగా వాటి సమ్మేళనాన్ని సుఖానుభూతి చెందే ఏకం నేనే అని ఒక అసంకల్పిత అధునాతన విషయం ఉద్ఘాటించబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో లక్ష్య సిద్ధి సంబంధంగా మూల స్థాయి ప్రక్రియ అయిన శీతలం నుండి వేడి ఆవిరి జనియించడం అనే దానిని స్థూల స్థాయిల సంబంధంగా వేడి ఆవిరి శీతలీకరించబడడం అనే ప్రక్రియగా "వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం శీతల పవనాలు పుంజుకునేలా సంతృప్తికరంగా వాటిని జతచేర్చి సుఖానుభూతిని పొందే నిమిత్తం ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది" అని వివరిస్తూ, దాని ఫలితాన్ని స్థూల స్థాయి సహృదయులకు, సహృదయులకు విరోధులు అయిన కఠిన హృదయులకు సుఖానుభూతి చెందడం అనే దానిని భిన్నంగా అన్వయిస్తూ, "ఈ రెండిటిని ఏక కాలంలో విడివిడిగా జరిపించడం, ఒక విభాగపు శాఖ లోని ఆ పదవిలో పనిచేసేది ఎవరు అంటే అతనే లేదా నేనే" అని ముద్ర శుద్ధిగా, విధాన పరంగా, నర్మ గర్భితంగా ఉటంకించబడింది.

3) ఇందులో, అప్పటి మీడియముల సంబంధంగా అవునో కాదో చెప్పలేకపోయినప్పటికీ, ఇప్పటి యోగ సాధక సమాజం మొత్తం దాదాపుగా అందరిలో తెలిసిన/ తెలియని లోతులలో యోగ విషయాల అవగాహన సంబంధంగా తెలియడం, తెలియకపోవడం అనే వాటికి సంబంధించి ఉన్న సంశయాలకు/ సందేహాలకు నిగుంభనమైన రీతిలో సమాధానం ఇవ్వబడింది అని, కాకపోతే దానిని ఎవరికి వారు అన్వయించుకోగలగడం అనేది అసాధ్యం మాత్రమే కాదు, అసంభవం కూడ అని నిర్ద్వంద్వంగా తెలియనగును. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం శీతల పవనాలు పుంజుకునేలా సంతృప్తికరంగా వాటిని జతచేర్చి సుఖానుభూతిని పొందే నిమిత్తం ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది. (ఈ ఒక్క వాక్యంలో ఏకం బిందువు నుండి ఆరంభం అయిన శూన్య ప్రక్రియ మొదలుకుని స్థూల స్థాయి లక్ష్య సిద్ధి యొక్క దాదాపు అంత్యం వరకు జరగవలసిన ప్రక్రియను వేడి, శీతలం లేదా, యోగ పదాలుగా, అక్కల్టు, ఇకల్టు అనే మాటలతో అనుసంధానించి, ముక్తసరి మాటలలో కుదించి చెప్పడం జరిగింది అని ముందుగా తెలియనగును). వేడి ఆవిరి (శూన్య స్థితుల/ స్థాయిల ప్రక్రియలు సమస్తం లక్ష్య సిద్ధి సంబంధమైన స్థూల స్థాయిల ప్రక్రియలకు అన్వయం కాక ముందు వరకు -అంటే ఒక రకంగా ఇప్పటి ప్రస్తుతం

వరకు- వేడిమికి లేదా వేడి ఆవిరికి సంబంధించినవే, శీతల ప్రక్రియలు, పూర్తి స్థాయిలో జరగవలసి ఉన్నవిగా) యొక్క సూక్ష్మ కణాలను (అణువుల సమ్మిళితం అయిన సూక్ష్మ కణాలను) ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో (శీతల కాంతిని ఎవరో అనే వ్యక్తిగా ప్రస్తావన చేయడం యొక్క లోతులు తెలియబడనంత వరకు విడ్డూరమే, తెలియవలసిన అవసరం కూడ. ఏమిటి అంటే. వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను శీతల కాంతితో కలపడం అనేది ఒక స్థూల స్థాయి ప్రక్రియ, ఆరంభం అనేదిగా ఒక స్థూలానికి -ఖచ్చితంగా చెప్పుకుంటే, మూల ప్రాణం యొక్క స్థూలానికి- సంబంధించింది అని ఇక్కడ సూచించబడిన అంతరార్థం) కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం (లక్ష్య సిద్ధి సంబంధ తదుపరి స్థూల స్థాయి లోని స్థూల పదార్థం) శీతల పవనాలు పుంజుకునేలా (ఇది ఈథరు సంబంధమైన ప్రక్రియ అని తెలియనగును) సంతృప్తికరంగా వాటిని (వేడి ఆవిరి, పదార్థం, ఈథరు అనే ఆ మూడిటిని) జతచేర్చి సుఖానుభూతిని (దీని ముందరి ప్రశ్న విషయంలో వివరించబడింది) పొందే నిమిత్తం ఒక రకంగా వాయవును శీతలీకరిస్తుంది (శీతలపరుస్తుంది).

5) ఆ సుఖానుభూతి ఏమిటి అంటే సహృదయులు అయిన మనుషులకు కరుణ జనిత విముక్తిని ఉదారంగా కలిగించడం. ఆ సుఖానుభూతి (ఉద్భవించిన వేడిమి శీతలపరచబడడం అనే సుఖానుభూతి, స్థూల స్థాయి సంబంధంగా) ఏమిటి అంటే సహృదయులు అయిన మనుషులకు (సహృదయత అనేది ఎవరికి వారు స్థూల స్థాయి సంబంధంగా తెచ్చుకునేది/ కలిగించుకునేది కాదు అని, ఆరంభ ఉనికికి సంక్రమించిన సృష్టి కర్మ భాగానికి మాత్రమే సంబంధించింది అని తెలియనగును) కరుణ జనిత విముక్తిని (మూల స్థాయి కరుణ -ఖచ్చితంగా చెప్పాలి అంటే, సంకల్ప పటిమ లేదా క్రియా పటిమ సంబంధంగా కలిగే/ కలిగించబడే కరుణ నుండి జనియించిన విముక్తిని, లక్ష్య సంబంధమైన విముక్తిని) ఉదారంగా (అడగకుండానే/ కోరుకోకుండానే) కలిగించడం (అప్పటికి -అంటే మాస్టరు గారి కాలానికి- సంబంధించిన మీడియములు సహృదయులా కాదా అని ప్రశ్నించుకుంటే, అప్పటికి ప్రయోగాలు మాత్రమే జరిపించబడినందున, సహృదయత అనేది అప్పటికి కాక, ఇప్పటికి మాత్రమే అన్వయించనయేది/ అన్వయించనవుతుంది అని సమాధానంగా తెలియనగును).

6) మరియు మిగతా వారిని వేరే రీతిలో అతి కష్టంగా ముందుకు తీసుకుపోవడానికి తేనె లాంటి ఏదో కథా వస్తువుతో మాట్లాడే మేధో మస్తకపు విధానాన్ని దిగజారుడుతనం నుండి మరమ్మతు చేసే లాంటి సూక్ష్మాంశాలను భావ సూచన చేసుకునేలా శీతల పవనాలను శాస్త్ర సమ్మతం చేసి వీక్షింపచేయడం ద్వారా సహృదయులకు విరోధులు అయిన మనుషులను కేవలం ప్రజ్ఞా రహిత స్థితిలో మాత్రమే విముక్తిని సుఖానుభూతి చెందేలా శాపోపహతులను చేయడం. మరియు మిగతా వారిని (సహృదయులు కాని వారిని లేదా కఠిన హృదయులను. సహృదయత లేదా కఠిన హృదయత అని ఇక్కడ చెప్పుకుంటున్నది ఇతరుల పట్ల జాలి, కరుణ కలిగి ఉండడం అనే దానికి సంబంధించింది కాదు అని, లక్ష్య సంబంధమైన లేదా లక్ష్యానికి సంబంధించిన హృదయాన్ని కలిగి

ఉండడం లేదా కలిగి ఉండకపోవడం అనే దానికి సంబంధించింది అన తెలియనగును) వేరే రీతిలో అతి కష్టంగా ముందుకు తీసుకుపోవడానికి తేనె లాంటి ఏదో కథా వస్తువుతో (వాస్తవంతో సంబంధం లేని కబుర్లతో) మాట్లాడే మేధో మస్తకపు విధానాన్ని దిగజారుడుతనం నుండి మరమ్మతు చేసే లాంటి సూక్ష్మాంశాలను భావ సూచన చేసుకునేలా శీతల పవనాలను శాస్త్ర సమ్మతం చేసి (మేధో పరం మాత్రమే అయిన శాస్త్రాలకు మాత్రమే పరిమితం చేసి) వీక్షింపచేయటం ద్వారా సహృదయులకు విరోధులు (సహృదయత లేకపోవడం మాత్రమే కాక, సహృదయులకు విరోధులు లేదా సహృదయుల పట్ల కఠినంగా ప్రవర్తించే వారు) అయిన మనుషులకు కేవలం ప్రజ్ఞా రహిత స్థితులలో మాత్రమే విముక్తిని (లక్ష్య సంబంధమైన విముక్తిని) సుఖానుభూతి చెందేలా శాపోపహతులను చేయడం (లక్ష్య సంబంధంగా విముక్తి పొందాము అని కూడ తెలియకపోవడం శాపమే కదా).

7) ఈ రెండిటిని ఏక కాలంలో విడివిడిగా జరిపించడం, ఒక విభాగపు శాఖ లోని ఆ పదవిలో పనిచేసేది ఎవరు అంటే అతనే లేదా నేనే. (ఎవరో అనేలా అతనే అని, తరువాత నేనే అని చెప్పడంలో ఒకానొక విలక్షణమైన క్రమం ఉంది అని మాత్రమే చెప్పుకోనగును).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) ప్రస్తుత ప్రశ్న విషయం లోని ప్రక్రియ మూల ప్రాణం ద్వారా జరిపించబడేదిగా యోగ సాధక సమాజానికి సంబంధించింది అని తెలియనగును.

ప్రశ్న నెం.0270

ప్రశ్న నెం.0270 (4-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - వట్టి ఏకాగ్రత అంటే ఆలోచనలను పెంచుకుంటూపోవడమే"

1) "కనుక ఈ మూల సూత్రాలతో సత్తువ పుంజుకోవాలని నీవు కోరుకోనూ వచ్చు లేదా ఖాళీ ప్రదేశానికి ఏది అవసరమో అది చేయడం కోసమే పదార్థాన్ని ప్రభావితం చేసేలా నీ మెదడును చేయడానికి వివేచనాత్మక దృక్పథాల స్ఫురణలతో సత్తువలను నీవు కూడగట్టుకోనూ వచ్చు, ఖాళీని భర్తీ చేసే హెచ్చుతూపోయే ఆలోచనల ప్రవేశాల కోసమే అక్కడ నూతన ఖాళీ ప్రదేశం విడిచిపెట్టబడింది. వట్టిగా ఏకాగ్రత అంటే అదే ఏకాగ్రత రీతితో క్రమసరిగా వర్తించాలని నీవుగా నిర్ణయించుకుని ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం మాత్రమే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0270 - ప్రశ్న నెం.0270 (4-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - వట్టి ఏకాగ్రత అంటే ఆలోచనలను పెంచుకుంటూపోవడమే"

1) "కనుక ఈ మూల సూత్రాలతో సత్తువ పుంజుకోవాలని నీవు కోరుకోనూ వచ్చు లేదా ఖాళీ ప్రదేశానికి ఏది అవసరమో అది చేయడం కోసమే పదార్థాన్ని ప్రభావితం చేసేలా నీ

మెదడును చేయడానికి వివేచనాత్మక దృక్పథాల స్ఫురణలతో సత్తువలను నీవు కూడగట్టుకోనూ వచ్చు, ఖాళీని భర్తీ చేసే హెచ్చుతూపోయే ఆలోచనల ప్రవేశాల కోసమే అక్కడ నూతన ఖాళీ ప్రదేశం విడిచిపెట్టబడింది. వట్టిగా ఏకాగ్రత అంటే అదే ఏకాగ్రత రీతితో క్రమసరిగా వర్తించాలని నీవుగా నిర్ణయించుకుని ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం మాత్రమే" - కె. కోర్సులో 29-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.269 విషయం "కె. కోర్సు విషయాలు - శీతల పవనాలను పుంజుకోవడం" కి కొనసాగింపు అని ఒక రకంగా చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని ఒక విభిన్నమైన, విశేషమైన రీతిలో చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో సత్తువను పుంజుకునే క్రమంలో ప్రక్రియ పరంగా శీతల పవనాలను పుంజుకోవడం అనే దానికి సంబంధించి "వేడి ఆవిరి యొక్క సూక్ష్మ కణాలను ఎవరో ఒక శీతల కాంతి అనే దానితో కలుపగా ఏర్పడిన ఆ మూల పదార్థం శీతల పవనాలు పుంజుకునేలా సంతృప్తికరంగా వాటిని జతచేర్చి సుఖానుభూతిని పొందే నిమిత్తం ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది" అని ప్రస్తావించి, దానిలో ఉన్న సృష్టి లక్ష్య సంబంధ ప్రక్రియను యోగ పరమైన ప్రక్రియగా సహృదయులు మరియు కఠిన హృదయులు అనే యోగ సాధకులకు వేర్వేరుగా అనుసంధానించి చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సత్తువలను పుంజుకోవడం అనే ప్రక్రియకు మరింత లోతులను "కనుక ఈ మూల సూత్రాలతో సత్తువ పుంజుకోవాలని నీవు కోరుకోనూ వచ్చు లేదా ఖాళీ ప్రదేశానికి ఏది అవసరమో అది చేయడం కోసమే పదార్థాన్ని ప్రభావితం చేసేలా నీ మెదడును చేయడానికి వివేచనాత్మక దృక్పథాల స్ఫురణలతో సత్తువలను నీవు కూడగట్టుకోనూ వచ్చు, ఖాళీని భర్తీ చేసే హెచ్చుతూపోయే ఆలోచనల ప్రవేశాల కోసమే అక్కడ నూతన ఖాళీ ప్రదేశం విడిచిపెట్టబడింది" అని వివరిస్తూ, బుద్ధి సంబంధమైన వివేచనాత్మక దృక్పథాల స్ఫురణతో సత్తువను కూడగట్టుకోవడం అనే దానికి భిన్నంగా, వట్టి ఏకాగ్రత అనే మేథో ప్రక్రియ యొక్క నిష్ఫలతను "వట్టిగా ఏకాగ్రత అంటే అదే ఏకాగ్రత రీతితో క్రమసరిగా వర్తించాలని నీవుగా నిర్ణయించుకుని ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం మాత్రమే" అని ఆలోచనలను పెంచుకుంటూపోవడం అనే మేథో ప్రభావిత ప్రక్రియకు అనుసంధానించి చెప్పడం జరిగింది.

3) ఇందులో, విషయంగా మూల ప్రాణానికి చెప్పబడుతున్నప్పటికీ, సృష్టి యందు అంతటా వ్రేళ్ళూనుకుని ఉన్న మేథో పరమైన ప్రక్రియను -అంటే సృష్టి ప్రథమాంకం అయిన సృష్టి భ్రష్టుపట్టిపోవడం అనే లక్ష్య విరుద్ధ మేథో పరమైన ప్రక్రియను- ఉటంకిస్తూ, దానికి అర్హ సాధనాలు అయిన మేథో మహానుభావులను ఉద్దేశించి చెప్పబడుతున్నదిగా ప్రస్తుత ప్రశ్న విషయాన్ని తీసుకోనగును. నిలకడ లేని, నిర్ణయానికి రాలేని ఆలోచనల విస్తృతియే ఆలోచనా పటిమ లేదా మేథస్సు (అక్షర మూలాల అర్థంగా, ఉన్న దానితో కూడి ఉండనిది), మేథో పటిమయే ఆలోచనా పటిమ యొక్క కుదింపు, ఉన్న దానితో కూడి

ఉండని విధంగా. లక్ష్య సంబంధం కాని వాటిని ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటూపోతూ, ఉన్న దానితో సంబంధం లేకుండా నిర్ణయాలను తీసుకునే స్థాయి. మేధస్సు లక్షణమే ఏకాగ్రత, లక్ష్య సంబంధ విషయాలకు దారితీయని, దారితీయలేని ఏకాగ్రత. దాని నిష్పలత్వమే ఇక్కడ ఈ ప్రస్తుత ప్రశ్న విషయంలో నగ్నంగా నిలబెట్టబడింది, సృష్టి మేథావులకు చురకలు అంటిస్తూ. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) కనుక ఈ మూల సూత్రాలతో సత్తువ పుంజుకోవాలని నీవు కోరుకోనూ వచ్చు లేదా ఖాళీ ప్రదేశానికి ఏది అవసరమో అది చేయడం కోసమే పదార్థాన్ని ప్రభావితం చేసేలా నీ మెదడును చేయడానికి వివేచనాత్మక దృక్పథాల స్ఫురణలతో సత్తువలను నీవు కూడగట్టుకోనూ వచ్చు, ఖాళీని భర్తీ చేసే హెచ్చుతూపోయే ఆలోచనల ప్రవేశాల కోసమే అక్కడ నూతన ఖాళీ ప్రదేశం విడిచిపెట్టబడింది. కనుక ఆ మూల పదార్థం శీతల పవనాలను పుంజుకునేలా ఒక రకంగా వాయువును శీతలీకరిస్తుంది. కనుక ఈ మూల సూత్రాలతో (సృష్టికి లోబడిన లేదా సృష్టిని రూపొందించిన మేథో పరమైన మూల సూత్రాలకు భిన్నంగా, అతీతంగా, శూన్య/ మూల స్థితులకు/ స్థాయిలకు సంబంధించిన యోగ పరమైన సూత్రాలతో) సత్తువ పుంజుకోవాలని (సత్తువను పుంజుకోవాలని కాదు, సత్తువయే అదిగా పుంజుకోవాలని, ఎందుకు అంటే అది జరిపించుకునే ప్రక్రియ కాక, జరిగే ప్రక్రియ గనుక) నీవు (మూల ప్రాణం) కోరుకోనూ వచ్చు (జరిగే/ జరగవలసిన ప్రక్రియకు ఒకలాంటి ప్రేరణగా) లేదా ఖాళీ ప్రదేశానికి ఏది (ఏ మూల పదార్థం) అవసరమో అది చేయడం కోసమే (సందర్భవశాత్తూ చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే ఖాళీ ఏర్పడడం అనే ప్రక్రియ కుదింపులో భాగంగా, కుదింపిన కారణంగా ఖాళీ ఏర్పడడం, దాని తరువాత ఆ ఖాళీ పూరించబడడం అనే దానికి సంబంధించి ఉంది అని) పదార్థాన్ని (మూల పదార్థాన్ని లేదా శూన్య పదార్థాన్ని, వివరణ ప్రస్తుతానికి అసంభవం) ప్రభావితం చేసేలా నీ (మూల ప్రాణం యొక్క,, మానవ జీవుల సమిష్టి మూలం అనేదిగా) మెదడును వివేచనాత్మక దృక్పథాల స్ఫురణతో (ఆరంభ ప్రతికూల స్ఫురణకు కొనసాగింపుగా అనుకూలపరచబడిన బుద్ధి సంబంధమైన వివేచనతో కూడిన దృక్పథాల సంబంధిత స్ఫురణతో) సత్తువలను నీవు (మూల ప్రాణం) కూడగట్టుకోనూ వచ్చు (సత్తువ పుంజుకోవడం అనే జరిగే ప్రక్రియకు సాధనంగా చేసుకునే ప్రక్రియగా కూడగట్టుకోనూ వచ్చు) ఖాళీని భర్తీ చేసే హెచ్చుతూపోయే ఆలోచనల (హెచ్చుతూపోయే వివేచనాత్మక దృక్పథాల స్ఫురణతో కూడిన ఆలోచనల) ప్రవేశాల కోసమే (అవి, అంటే సదరు ఆలోచనలు, అనుమతించబడడాల కోసమే, ఒకే ఒకసారి కాక, అవసరం మేరకు ఎన్ని సార్లు అయినా) అక్కడ (సత్తువగా పుంజుకోవలసిన అవసరం ఉన్న చోట) నూతన ఖాళీ ప్రదేశం (యోగ పరమైన ప్రక్రియగా జరుగుతున్న దానికి అనుగుణంగా) వదిలిపెట్టబడింది (ఇది అవసరం గనుక).

5) వట్టిగా ఏకాగ్రత అంటే అదే ఏకాగ్రత రీతితో క్రమసరిగా వర్తించాలని నీవుగా నిర్ణయించుకుని ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం మాత్రమే. వట్టిగా ఏకాగ్రత (ఏకాగ్రత అనే గొప్ప మాట పరంగా ఏకాగ్రతయే తప్ప, ఎందుకు అనేది లక్ష్య సంబంధం

కాని వేరే దేనికి సంబంధించిన ఏకాగ్రత అయినా వట్టి ఏకాగ్రత మాత్రమే, కేవలం తాత్కాలిక ప్రయోజనాలను ఆశించి చేసేదిగా) అంటే అదే ఏకాగ్రత రీతితో (ఏకాగ్రతను విభిన్న విషయాలకు అన్వయించుకుంటూ పోవడమే తప్ప, ఏకాగ్రత చేయడానికి సంబంధించిన రీతిలో ఏ మార్పు/ మెరుగుదల లేకుండా, మార్పుకు/ మెరుగుదలకు అవకాశం అనేది యోగ పరంగా బుద్ధి సంబంధమైన వివేచనాత్మక దృక్పథాల స్ఫురణ వలన మాత్రమే) క్రమసరిగా వర్తించాలని నీవుగా (మూల ప్రాణంగా, మానవ మేథో సమాజానికి వర్తించనయేదిగా) నిశ్చయించుకుని (ఇది మూల ప్రాణ సంబంధంగా చెప్పబడినప్పటికీ, మానవ మేథో సమాజానికి సంబంధించినదిగా తెలియనగును, తీసుకోనుగును) ఊరికే ఆలోచనలను పెంచుకుంటూపోవడం మాత్రమే (ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం అనేది మేథో ప్రభావిత మానసిక లక్షణం. ఇదే సృష్టి సర్వత్ర పరబంచుకుపోయి ఉన్న విషయం. అదే మేథావితనంగా పరిగణించబడుతూ, మనిషి జన్మకు సార్థకత ఏమిటి అనే దానిని కేవలం తాత్కాలిక విలువలుగా ఆబగా కౌగలించుకుంటూ, శాశ్వత విలువలు ఏమిటి అనేది ఈషణ్మాత్రం తెలియకుండా).

6) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

7) ఉండినది, ఉంటున్నది, ఉండబోయేది ప్రాణమే, మరణం లేని ప్రాణమే, శాశ్వతంగా, ప్రస్తుతం స్థూలానికి మాత్రమే ఆపాదింపదగిన మరణం అనే దశల వారీ ప్రయాణానికి భిన్నంగా. అందుకు ఏకైక అడ్డంకి మేథో పటిమ మాత్రమే. అదే ప్రస్తుత ప్రశ్న విషయంలో గుంభనంగా, పరోక్షంగా వెల్లడించబడింది అని తెలియనగును.

ప్రశ్న నెం.0271

ప్రశ్న నెం.0271 (6-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - కలాన్ని బాగుచేయడం".

1) "ప్రచురణ ప్రచార కర్తకు.

సర్వ జనుల గమనింపుల కోసం మరియు సమాచారంగా సొసైటీ కోసం.

ఆర్యా, ఉజ్జ్వల భవిష్యత్తు భావాలను శాస్త్రాల ప్రకారం అవలంబించడం కోసం న్యాయ బద్ధత అనే ఒక పార్శ్వానికి నీ దృష్టిని ఆకర్షించడానికి ఇష్టం మొగ్గు చూపిన ఆలోచనల ఒక కార్య రీతితో నేను నా కలాన్ని బాగుచేసుకుంటున్నాను. అందు నిమిత్తం అభినందించుకునే స్వభావపు ఒక పరిమితికి లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు యోచనలుగా తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి దానిని బాగుచేయను నేను బద్ధుడనై ఉన్నాను" - కె. కోర్సులో 30-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0271 - ప్రశ్న నెం.0271 (6-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - కలాన్ని బాగుచేయడం".

1) "ప్రచురణ ప్రచార కర్తకు.

సర్వ జనుల గమనింపుల కోసం మరియు సమాచారంగా సొసైటీ కోసం.

ఆర్యా, ఉజ్జ్వల భవిష్యత్తు భావాలను శాస్త్రాల ప్రకారం అవలంబించడం కోసం న్యాయ బద్ధత అనే ఒక పార్శ్వానికి నీ దృష్టిని ఆకర్షించడానికి ఇష్టం మొగ్గు చూపిన ఆలోచనల ఒక కార్య రీతితో నేను నా కలాన్ని బాగుచేసుకుంటున్నాను. అందు నిమిత్తం అభినందించుకునే స్వభావపు ఒక పరిమితికి లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు యోచనలుగా తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి దానిని బాగుచేయను నేను బద్ధుడనై ఉన్నాను" - కె. కోర్సులో 30-6-1910 రా.10:35 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.270 విషయం "కె. కోర్సు విషయాలు - వట్టి ఏకాగ్రత అంటే ఆలోచనలను పెంచుకుంటూపోవడమే" కి కొనసాగింపు అని యాదాలాపంగా చెప్పుకోనయినప్పటికీ, పోలిక లేని దీని ముందరి ప్రశ్న విషయం మరియు ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క శీర్షికలను ఆధారం చేసుకుని, ఎలా కొనసాగింపు అనే దానిని ఒక విభిన్నమైన రీతిలో చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో ప్రస్తుత సృష్టి విధానం సంబంధంగా ఆలోచనలను కేవలం పెంచుకుంటూపోవడం అనే పరిమితత్వంతో కూడిన వట్టి ఏకాగ్రత గురించి "వట్టిగా ఏకాగ్రత అంటే అదే ఏకాగ్రత రీతితో క్రమసరిగా వర్తించాలని నీవుగా నిర్ణయించుకుని ఆలోచనలను ఊరికే పెంచుకుంటూపోవడం మాత్రమే" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సృష్టి మొత్తంగా మానవ సమాజానికి అలవాటయిన దైనందిన కార్యక్రమాల వాడకం లోనే అసలైన/ గట్టి ఏకాగ్రత రూపుదిద్దుకునే నిమిత్తం ఏమి చేయాలి/ జరగాలి అనేదిగా "అభినందించుకునే స్వభావపు ఒక పరిమితికి లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు యోచనలుగా తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి దానిని బాగుచేయను నేను బద్ధుడనై ఉన్నాను" అని చెప్పబడింది.

3) ఇందులో, చెప్పుకుని తీరవలసిన అగత్యం ఉన్న అత్యంత గొప్ప విషయం ఏమిటి అంటే ఏ దైనందిన కార్యకలాపాలు సృష్టి ప్రజ లోని ప్రతి ఒక్కరికి జీవన వ్యవహారాలుగా, వ్యాపారాలుగా -ఎవరికి వారికి భిన్న విభిన్నమే అయినప్పటికీ- చేసి తీరక తప్పనివి అయి ఉన్నాయో, ఏ దైనందిన కార్యకలాపాలలో ఆలోచించడం, ఆలోచనలను పెంచుకుంటూపోవడం అనేది సర్వ సామాన్య ధర్మమో -అది కూడ వ్యక్తి ప్రాధాన్యతలకు

పట్టం కడుతూ, చట్టబద్ధతను కూడ కొంత మేరకు దృష్టిలో ఉంచుకుంటూ-, అలాంటి దైనందిన కార్యకలాపాల లోనే న్యాయ బద్ధత అనే మూల సంబంధ నైజాన్ని -బుద్ధి సంబంధంగా (లక్ష్య సంబంధంగా అది ప్రస్తుతం పనిచేయకున్నప్పటికీ) న్యాయ బద్ధత అనేది మనిషిలో అందని, బయటపడని లోతులలో నిక్షిప్తం- మేల్కొలపడానికి మూల స్థాయిల ప్రయోగమే ప్రస్తుత ప్రశ్న విషయంలో చేపట్టబడింది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) ప్రచురణ ప్రచార కర్తకు. సర్వ జనుల గమనింపుల కోసం మరియు సమాచారంగా సొసైటీ కోసం. ప్రచురణ ప్రచార కర్తకు (ప్రచురించడం ద్వారా ప్రచారం చేసే స్థాయికి. ఇది అర్థం కావలసినదిగా ప్రత్యక్షంగానూ, అర్థం కాదగినదిగా పరోక్షంగానూ సృష్టి సమాచార వ్యవస్థకు -అందులో ప్రత్యేకించి యోగ పరంగా ఉపయోగించుకోబడుతున్న యం.టీ.యే. కి సంబంధించింది అని తెలియనగును). సర్వజనుల గమనింపుల కోసం (ఇది సమస్త మానవాళికి సంబంధించింది గనుక, వారు గమనించడం/ పరికించడం కోసం, ప్రస్తుత వర్తమానంలో జరుగుతున్న ప్రశ్నలు సమాధానాలు మరియు గూగుల్ మీట్‌లలో యోగ సాధకుల మాధ్యమంగా వారికి మూల సంబంధంగా చేరవేయబడే భావాల ద్వారా) మరియు సమాచారంగా సొసైటీ కోసం (అప్పటి సొసైటీ మరియు ఇప్పటి సొసైటీ కోసం).

5) ఆర్యా, ఉజ్జ్వల భవిష్యత్తు భావాలను శాస్త్రాల ప్రకారం అవలంబించడం కోసం న్యాయ బద్ధత అనే ఒక పార్శ్వానికి నీ దృష్టిని ఆకర్షించడానికి ఇష్టం మొగ్గు చూపిన ఆలోచనల ఒక కార్య రీతితో నేను నా కలాన్ని బాగు చేసుకుంటున్నాను. ఆర్యా (ఇది మూల ప్రాణాన్ని ఉద్దేశించి అని తెలియనగును) ఉజ్వల భవిష్యత్తు భావాలను (ఏర్పడక తప్పని ఉజ్జ్వల భవిష్యత్తుకు సంబంధించిన భవ/ ఆరంభ ఉనికి సంబంధ భావాలను) శాస్త్రాల ప్రకారం (శాస్త్రాల ప్రకారం యథాతథంగా కాక, అప్పటికి బయటపడని, ఇప్పటికీ బయటపడుతున్న, బయటపడనున్న వాటి లోతుల ప్రకారం) అవలంబించడం కోసం న్యాయ బద్ధత (కేంద్రానికి లేదా మూలానికి కట్టుబడి ఉండడం. ప్రస్తుత సృష్టి విధానపు వ్యక్తి ప్రాధాన్యతకు, చట్టబద్ధతకు, వగైరా వాటికి భిన్నంగా, ఒక పార్శ్వానికి (మూల స్థాయిల పార్శ్వానికి) నీ (మూల ప్రాణం యొక్క.. ఇది పరోక్షంగా చెప్పబడినా, ప్రత్యక్షంగా సమస్త మానవాళికి సంబంధించింది అని తెలియనగును) దృష్టిని ఆకర్షించడానికి ఇష్టం (బాహ్య ప్రభావం చేత కలిగే ఇష్టం అనే దానికి భిన్నంగా, ఆంతరికం/ కేంద్రం వలన కలిగే ఇష్టం) మొగ్గు చూపిన ఆలోచనల ఒక కార్య రీతితో (వినూత్నమైన ఒక కార్య రీతితో, మూగగా సాగే ప్రస్తుత సృష్టి విధానపు ఏకాగ్రత రీతికి భిన్నంగా) నేను (మాస్టరు స్థాయి) నా (మాస్టరు స్థాయి యొక్క) కలాన్ని (వ్రాత సాధనాన్ని) బాగుచేసుకుంటున్నాను (ఇప్పటివరకు ప్రస్తుత సృష్టి విధానానికి పరిమితమైన లక్ష్య సంబంధం కాని వ్రాత కార్యక్రమాలకు పరిమితమైన నా కలాన్ని బాగు చేసుకుంటున్నాను).

6) అందు నిమిత్తం అభినందించుకునే స్వభావపు ఒక పరిమితికి లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు

యోచనలుగా తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి దానిని బాగుచేయను నేను బద్ధుడనై ఉన్నాను. (ఇది ప్రస్తుత వర్తమాన సంబంధంగా సర్వ మానవాళికి సంబంధించే విధంగా చేయబడిన అత్యున్నత, అత్యుత్తమ ప్రయోగం అని ముందుగా తెలియనగును). అందు నిమిత్తం (మాస్టరు స్థాయి తన కలాన్ని బాగుచేసుకునే నిమిత్తం) అభినందించుకునే స్వభావపు ఒక పరిమితికి (ఒకానొక పరిమిత శ్రేణికి అభ్యున్నతి కలిగిన దృష్ట్యా, అభినందించుకునే స్వభావపు స్థాయికి) లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే (ఒకానొక పరిమిత స్థాయి మేరకు మాత్రమే అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే) పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు (అందని, బయటపడని లోతులలో ఉన్న సూక్ష్మ అంశాలు) యోచనలుగా (బుద్ధి సంబంధమైన యోచనలుగా. స్థూల స్ఫురణగా పనిచేసే స్థితికి బుద్ధి వచ్చింది అని కాక, బుద్ధి పనిచేయడానికి సంబంధించి ఒక తాత్కాలిక ప్రయోగంగా) తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే ఆలోచనలను (మెరుగుదిద్దడానికి కాదు, ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేయడానికి అని తెలియనగును) స్థూల స్ఫురణ పరంగా (మూలం నుండి లేదా ఎవరి మూలం నుండి వారికి వచ్చే స్థూల స్ఫురణ పరంగా) విస్పష్టమైన భావాలను (స్పష్టంగా మూలాలకు లేదా వ్యక్తి మూలాలకు తెలియనయే భవ/ ఆరంభ ఉనికి సంబంధ భావాలను) కలిగించడానికి (వ్యక్తి మూలాలకు మూల ప్రాణం ద్వారా కలిగించడానికి) దానిని (కలాన్ని) బాగుచేయను (బాగుచేయడానికి) నేను (మాస్టరు స్థాయి) బద్ధుడనై ఉన్నాను. (కలాన్ని బాగుచేయడానికి, స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి సంబంధం ఏమిటి అనేది ప్రక్రియ పరమైన అందని లోతులనే సూచిస్తుంది. ఏమిటి అంటే ఇప్పటి వరకు ప్రస్తుత సృష్టి విధానం మేథో మహానుభావుల వ్రాతలకు, వాటికి అనుగుణమైన ప్రసంగాలకు, ప్రవచనాలకు పరిమితమై రూపు దిద్దుకున్న మాదిరిగానే -అంటే ఉన్న దానికి భిన్నంగా అపభ్రంశపు వ్యాఖ్యానాలతో సృష్టిని బ్రష్టుపట్టించడానికి దోహదపడిన మాదిరిగానే-, తెలియదగినంత స్పష్టంగా విషయాలను వ్రాయడం ద్వారా అనేది విషయం, ప్రస్తుత వర్తమాన కార్యక్రమాలు అయిన ప్రశ్నలు సమాధానాలు మరియు గూగుల్ మీట్‌ల సంబంధం).

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) కె. కోర్సులో 30-6-1910 న వ్రాయబడిన మూల స్థాయిల విషయాలు ప్రస్తుత వర్తమానంలో ప్రశ్నలు సమాధానాలు మరియు గూగుల్ మీట్‌ల మాధ్యమంగా జరగడం అనేది అత్యాశ్చర్యకరమైన విషయమే, నిస్సందేహంగా, అని, కానీ అలా జరుగుతున్న విషయం తెలియడం లేదా గమనికకు రావడం ఎంతో విశేషమే అని తెలియనగును.

ప్రశ్న నెం.0272

ప్రశ్న నెం.0272 (8-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - హిందూ బ్రాహ్మణుడు, అధికారిక సొసైటీ".

1) "పాఠ్యాంశాన్ని అదే దానికి ఉదహరించుకోనూ వచ్చు లేదా దానికి వెనక్కి తీసుకువెళ్ళనూ వచ్చు, కానీ ఈ హిందూ బ్రాహ్మణుడు మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ యొక్క విశ్వ సభ్యుల సంరక్షకురాలికి తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో ఈ తాత్త్విక సమాచారాలను విపర్యంగా/ విపరీత ధోరణితో వాడేసుకోవడానికి దీనిని ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు. కానీ ప్రత్యేకించి తమ స్థానాన్ని పదిలం చేసుకునే నిమిత్తం సామాన్య జనానీకం వాటిని అనుసరించకుండా ఉండే విధంగా బ్రాహ్మణుడు వాళ్ళను దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న కారణంగా ఈ విద్యార్థి మాత్రం దానికి కారణాన్ని చూపడానికి వెనక్కి తగ్గుతున్నాడు, స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను దర్శించడానికే ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు" - కె. కోర్సులో 30-6-1910 రా.10:30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0272 - ప్రశ్న నెం.0272 (8-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - హిందూ బ్రాహ్మణుడు, అధికారిక సొసైటీ".

1) "పాఠ్యాంశాన్ని అదే దానికి ఉదహరించుకోనూ వచ్చు లేదా దానికి వెనక్కి తీసుకువెళ్ళనూ వచ్చు, కానీ ఈ హిందూ బ్రాహ్మణుడు మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ యొక్క విశ్వ సభ్యుల సంరక్షకురాలికి తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో ఈ తాత్త్విక సమాచారాలను విపర్యయంగా/ విపరీత ధోరణితో వాడేసుకోవడానికి దీనిని ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు. కానీ ప్రత్యేకించి తమ స్థానాన్ని పదిలం చేసుకునే నిమిత్తం సామాన్య జనానీకం వాటిని అనుసరించకుండా ఉండే విధంగా బ్రాహ్మణుడు వాళ్ళను దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న కారణంగా ఈ విద్యార్థి మాత్రం దానికి కారణాన్ని చూపడానికి వెనక్కి తగ్గుతున్నాడు, స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను దర్శించడానికే ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు" - కె. కోర్సులో 30-6-1910 రా.10:30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.271 విషయం "కె. కోర్సు విషయాలు - కలాన్ని బాగుచేయడం" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనే దానిని కేవలం విషయంగా కాక, విధాన పరంగా వివరించుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "ప్రచురణ ప్రచార కర్తకు" లేదా సృష్టి సమాచార వ్యవస్థకు, పరోక్షంగా యం.టీ.యే. కి, "సర్వజనుల గమనింపుల కోసం మరియు సమాచారంగా సొసైటీ కోసం" "ఉజ్జ్వల భవిష్యత్తు భావాలను శాస్త్రాల ప్రకారం అవలంబించడం కోసం న్యాయ బద్ధత అనే ఒక పార్శ్వానికి నీ (మూల ప్రాణం యొక్క) దృష్టిని ఆకర్షించడానికి ఇష్టం మొగ్గు చూపిన ఆలోచనల ఒక కార్య రీతితో నేను నా కలాన్ని బాగుచేసుకుంటున్నాను" అని చెపుతూ, "అందు నిమిత్తం అభినందించుకునే

స్వభావపు ఒక పరిమితికి లేదా అలవాటయిన దైనందిన కార్యకలాపాల వాడకం లోనే పాటించడానికి వలసిన సూక్ష్మ అంశాలు యోచనలుగా తట్టే స్థాయికి ఆలోచనలను మెరుగుదిద్దేలా మార్గ నిర్దేశం చేసే స్థూల స్ఫురణ పరంగా విస్పష్టమైన భావాలను కలిగించడానికి దానిని (కలాన్ని) బాగుచేయను నేను బద్ధుడనై ఉన్నాను" అని ఉద్ఘాటించబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో అలా బాగు చేయవలసిన అవసరానికి సంబంధించిన కారణాలు హిందూ బ్రాహ్మణుడికి సంబంధించి ఉన్నాయి అనే దానిని వివరించేలా "కానీ ఈ హిందూ బ్రాహ్మణుడు మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ యొక్క విశ్వ సభ్యుల సంరక్షకురాలికి తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో ఈ తాత్త్విక సమాచారాలను విపర్యంగా/ విపరీత ధోరణితో వాడేసుకోవడానికి దీనిని ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు" అని వివరిస్తూ, సామాన్య జనానీకాన్ని తత్త్వ సంబంధంగా ఏమాత్రం ఎదగనీయకుండా హిందూ బ్రాహ్మణుడు చేసిన దానిని, హిందూ బ్రాహ్మణుల జన్మ రహస్యాన్ని బట్టబయలు చేస్తూ, "కానీ ప్రత్యేకించి తమ స్థానాన్ని పదిలం చేసుకునే నిమిత్తం సామాన్య జనానీకం వాటిని అనుసరించకుండా ఉండే విధంగా బ్రాహ్మణుడు వాళ్ళను దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న కారణంగా ఈ విద్యార్థి మాత్రం దానికి కారణాన్ని చూపడానికి వెనక్కి తగ్గుతున్నాడు, స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను దర్శించడానికే ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు" అని చెప్పబడింది (లోతులు వివరణలో). ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

3) పాఠ్యాంశాన్ని అదే దానికి ఉదహరించుకోనూ వచ్చు లేదా దానికి వెనక్కి తీసుకువెళ్ళనూ వచ్చు, కానీ ఈ హిందూ బ్రాహ్మణుడు మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ యొక్క విశ్వ సభ్యుల సంరక్షకురాలికి తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో ఈ తాత్త్విక సమాచారాలను విపర్యంగా/ విపరీత ధోరణితో వాడేసుకోవడానికి దీనిని ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు. పాఠ్యాంశాన్ని (సృష్టి లక్ష్య విషయాన్ని) అదే దానికి (రోజువారీ కార్యకలాపాలలో ఆచరణగా) ఉదహరించుకోనూ వచ్చు లేదా దానికి వెనక్కి తీసుకువెళ్ళనూ వచ్చు (వెనక్కి తీసుకువెళ్ళడం అంటే రోజువారీ కార్యకలాపాలకు మరియు మానవ జీవనానికి సంబంధం లేనంత గొప్ప విషయం అని చెప్పడమే. ఆధ్యాత్మికత సంబంధంగా జరిగింది ఇదే కదా) కానీ ఈ హిందూ బ్రాహ్మణుడు (అసలైన అర్థం లోని ఆధ్యాత్మికతను గుర్తించనేరక, దానిని -ఆధ్యాత్మికతను- మానవ జీవనానికి దూరం చేసిన ఈ హిందూ బ్రాహ్మణుడు) మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ (ప్రస్తుత మరియు నూతన సృష్టి విధానాల కలయికగా అధికారిక ఉనికి కలిగిన సొసైటీ) యొక్క విశ్వ సభ్యుల (మీడియముల. ప్రస్తుత సృష్టి విధానంలో విశ్వ విఖ్యాత స్థాయిలను సాధించి, సొసైటీలో మీడియములుగా చేరిన సభ్యుల) సంరక్షకురాలికి (సృష్టి నిర్వహణ అధికారినికి. ఏ విధంగా సంరక్షణ అంటే తన స్వార్థ చింతన కార్యక్రమంలో భాగంగా దేముళ్ళ సృష్టికి, దేముళ్ళ అంశాన్ని పెంచి పోషించడానికి సహకరించిన మేధో మహానుభావులకు/ బ్రాహ్మణులకు అనాయాస భుక్తి,

వగైరా సదుపాయాలను కలిగించడమే) తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో (తమకు కల్పించబడిన సదుపాయాలకు ప్రతిగా తమకు అప్పగించబడిన కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడమే గౌరవం చూపించడం) ఈ తాత్త్విక సమాచారాలను (భగవత్తత్త్వ సంబంధమైన సమాచారాలను, వేదాలు, ఉపనిషత్తులు, వగైరా వాఙ్మయ సమాచారాలను) విపర్యయంగా/ విపరీత ధోరణితో (వాటిలో ఉన్న వాటికి భిన్నమైన/ వ్యతిరేకమైన ధోరణితో) వాడేసుకోవడానికి (సృష్టి నిర్వహణ అధికారిణి యొక్క ప్రాథమ్యాలకు అనుగుణంగా చేయడానికి) దీనిని (ఈ పాఠ్యాంశాన్ని, యోగ సమాచార స్రవంతిని) ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో (కారణం వెనుక ఉన్న కారణంతో, తమ సదుపాయాల వెనుక ఉన్న సృష్టి నిర్వహణ అధికారిణి ప్రోద్బలంతో) తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు (తన పుట్టుక/ జన్మ సంబంధమైన భావాలను సామాన్య జనానీకం మీద ప్రభావం చూపేలా ప్రకంపింపచేస్తున్నాడు).

4) కానీ ప్రత్యేకించి తమ స్థానాన్ని పదిలం చేసుకునే నిమిత్తం సామాన్య జనానీకం వాటిని అనుసరించకుండా ఉండే విధంగా బ్రాహ్మణుడు వాళ్ళను దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న కారణంగా ఈ విద్యార్థి మాత్రం దానికి కారణాన్ని చూపడానికి వెనక్కి తగ్గుతున్నాడు, స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను దర్శించడానికే ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు. కానీ (చేస్తున్న దాని లోతులలో) ప్రత్యేకించి (తమ జన్మ ఉద్దేశ్యానికి అనుగుణంగా) తమ స్థానాన్ని (సృష్టి గమనంలో తమ ప్రత్యేక ఉనికిని) పదిలం చేసుకునే (సుస్థిరపరుచుకునే) నిమిత్తం సామాన్య జనానీకం వాటిని (తాత్త్విక సమాచారాలను, భగవత్తత్త్వ సంబంధమైన సమాచారాలను) అనుసరించకుండా ఉండే విధంగా (వస్తుతః ప్రచారం దేముళ్ళ అంశానికి అన్వయించి సామాన్య ప్రజలకే అయినప్పటికీ, కేవలం శ్రోతలుగా వాళ్ళు ఉండడమే తప్ప, వాటిని అనుసరించడానికి వీల్లేని విధంగా, ఎంతో మార్మికంగా) బ్రాహ్మణులు (మేథో మహానుభావులు) వాళ్ళను (సామాన్య జనానీకాన్ని) దురుద్దేశ్య పూర్వకంగా (పైకి కనుపించే ఉద్దేశ్యం వాళ్ళ లేదా సామాన్య జనానీకం యొక్క హితం కోసం, కానీ లోతుల దురుద్దేశ్యం వాళ్ళను ఏమాత్రం ఎదగనీయకుండా చేయడం, తద్వారా తమతో పోటీకి రావడానికి వీల్లేని పరిస్థితులు కల్పించడం) వాడుకున్న (వాడుకోబడుతున్న విషయం గానీ, సామాన్య జనానీకానికి ప్రథమ శత్రువులు తామే అని గానీ చూచాయగా కూడ తెలియబడనంత పకడ్బందీ మేథావితనంతో వాడుకున్న) కారణంగా ఈ విద్యార్థి (వస్తుతః మూల ప్రాణం) దానికి కారణాన్ని చూపడానికి (దానికి కారణం ఏమిటి అనేది తెలిసినా) దానిని బయటపెట్టడానికి (స్థూల స్థాయిలో) వెనక్కి తగ్గుతున్నాడు, స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను (బ్రాహ్మణుల భావాలను) దర్శించడానికే (మూల స్థాయిల భావాలను స్థూలంగా దర్శించడానికే. మహత్తును దర్శించే వాడే మహర్షి అనే పదం యొక్క అర్థం లోని దర్శించడమే ఇక్కడ అన్వయార్థం) ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు (సృష్టి మూలాలలో బ్రాహ్మణుల ఉనికి లేదు అనేది ఇందు మూలంగా స్పష్టం చేయబడుతున్న విషయం, మిగతా విషయాలతో పాటు).

5) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

6) సామాన్య జనానీకాన్ని ఏమాత్రం ఎదగనీయకుండా చేసిన బ్రాహ్మణులు అనే మేథో మహానుభావులే వాళ్ళను ఉద్ధరించే మూల స్థాయిల కార్యక్రమంలో మీడియములుగా లేదా యోగ సాధకులుగా జన్మ తీసుకునేలా చేయబడ్డారు అనేది యోగపరమైన విషయం అని తెలియనగును.

ప్రశ్న నెం.0273

ప్రశ్న నెం.0273 (10-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అనైతిక మానవ వ్యక్తులను చేర్చుకోవడం".

1) "జాణతనాన్ని లేదా విటుణ్ణి/ జారిణిని లేదా ఒక విలాసపరుణ్ణి/ విలాసపరురాలిని లేదా జన్మతః వ్యభిచార ప్రవృత్తి కలిగిన మానసిక స్థిరత్వం ఏ విధంగానూ లేని మిత్రుడిని ఏరి కోరి ఎంచుకునేలా ఒక వ్యక్తిని ప్రేరేపించే ధూర్త వ్యభిచార ప్రవృత్తిపరుల కారణంగా కలిగే అలాంటి దిగజారుడు భావాలు, అంటే ప్రస్తుతం జరిగే మనసుకు ఆకురాయి పెట్టడాలు, కొంత తడవు ఆగవలసి ఉంది. కానీ ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం దీనికి అనుమతించవచ్చును, కాకపోతే అందు నిమిత్తం విశ్వ దైవాన్ని విస్మరించి ఈ భౌతిక ప్రపంచంలో అలాంటి అలవాట్లు చేసుకోవడానికి మీ అంతఃకరణం ఎలా ఒప్పుకుంది అనే అభిప్రాయ వ్యక్తీకరణ ఆసరాతో వాళ్ళ దుష్ట మానసిక ప్రవృత్తి స్వభావపు తెర వెనుక బెదిరించడం ద్వారా మాత్రమే" - కె. కోర్సులో 30-6-1910 రా.10:30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0273 - ప్రశ్న నెం.0273 (10-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - అనైతిక మానవ వ్యక్తులను చేర్చుకోవడం".

1) "జాణతనాన్ని లేదా విటుణ్ణి/ జారిణిని లేదా ఒక విలాసపరుణ్ణి/ విలాసపరురాలిని లేదా జన్మతః వ్యభిచార ప్రవృత్తి కలిగిన మానసిక స్థిరత్వం ఏ విధంగానూ లేని మిత్రుడిని ఏరి కోరి ఎంచుకునేలా ఒక వ్యక్తిని ప్రేరేపించే ధూర్త వ్యభిచార ప్రవృత్తిపరుల కారణంగా కలిగే అలాంటి దిగజారుడు భావాలు, అంటే ప్రస్తుతం జరిగే మనసుకు ఆకురాయి పెట్టడాలు, కొంత తడవు ఆగవలసి ఉంది. కానీ ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం దీనికి అనుమతించవచ్చును, కాకపోతే అందు నిమిత్తం విశ్వ దైవాన్ని విస్మరించి ఈ భౌతిక ప్రపంచంలో అలాంటి అలవాట్లు చేసుకోవడానికి మీ అంతఃకరణం ఎలా ఒప్పుకుంది అనే అభిప్రాయ వ్యక్తీకరణ ఆసరాతో వాళ్ళ దుష్ట మానసిక ప్రవృత్తి స్వభావపు తెర వెనుక బెదిరించడం ద్వారా మాత్రమే" - కె. కోర్సులో 30-6-1910 రా.10:30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.272 విషయం "కె. కోర్సు విషయాలు - హిందూ బ్రాహ్మణుడు, అధికారిక సొసైటీ" కి కొనసాగింపు అని చాలా యాదాలాపంగా చెప్పుకోనయినప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని ఎంతో విభిన్నమైన రీతిలో సామాజిక స్రవంతి లోని అనైతిక జీవన వ్యవహారాలను పరిగణన లోకి తీసుకుని -అదీ సామాన్య జనానీకాన్ని స్వార్థ పూరితంగా, దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న మేథావి మహానుభావులకు/ బ్రాహ్మణులకు అన్వయించి చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో హిందూ బ్రాహ్మణుడి గురించి "ఈ హిందూ బ్రాహ్మణుడు మాత్రం అధికారిక ఉనికి కలిగిన సొసైటీ యొక్క విశ్వ సభ్యుల సంరక్షకురాలికి తాము గౌరవం చూపించవచ్చుననే ఉద్దేశ్యంతో ఈ తాత్త్విక సమాచారాలను విపర్యయంగా/ విపరీత ధోరణితో వాడేసుకోవడానికి దీనిని ప్రచారం చేసే ఒకలాంటి ప్రేరకంతో తన భావ ప్రకంపనలను రెపరెపలాడిస్తున్నాడు. కానీ ప్రత్యేకించి తమ స్థానాన్ని పదిలం చేసుకునే నిమిత్తం సామాన్య జనానీకం వాటిని అనుసరించకుండా ఉండే విధంగా బ్రాహ్మణుడు వాళ్ళను దురుద్దేశ్య పూర్వకంగా వాడుకున్న కారణంగా" అని చెపుతూ, "స్వతస్సిద్ధంగానే ఎలాంటి ఆధారం/ ఋజువు లేకుండా నిలిచి ఉన్న భావాలను దర్శించడానికే ఈ ప్రపంచానికి బ్రాహ్మణులు జన్మించారు" అని బ్రాహ్మణుల/ మేథో మహానుభావుల జన్మ రహస్యం గురించి ఉద్ఘాటించబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సామాన్య జనానీకాన్ని స్వార్థ పూరితంగా, దురుద్దేశ్య పూర్వకంగా వాడుకోవడాన్ని ప్రక్కన పెట్టి, యోగా ప్రాక్టీసు చేసుకునే అర్హతను సాధించటానికి ఆధారమైన సృష్టి లక్ష్యంతో -అది ఏమిటి అని తెలియకపోయినప్పటికీ, తెలిసింది మరియు ప్రచారం చేసింది దానికి వ్యతిరేకంగానే అయినప్పటికీ- ఆరంభ ఉనికికి సంక్రమించిన సృష్టి కర్మ భాగం దృష్ట్యా, అనుబంధం కలిగి ఉన్నటువంటి మేథో మహానుభావులు సామాజిక జీవనంలో వ్యక్తిగత అనైతిక -అంటే వ్యభిచార ప్రవృత్తితో కూడిన- కార్యకలాపాలకు పాల్పడుతున్నప్పటికీ, ఆధ్యాత్మికత సంబంధమైన విషయాలను పరిగణన లోకి తీసుకుని, అలాంటి వారిని సైతం ఈ యోగ విధానం లోకి అనుమతించవచ్చును అని చెపుతూ, "జాణతనాన్ని లేదా విటుణ్ణి/ జారిణిని లేదా ఒక విలాసపరుణ్ణి/ విలాసపరురాలిని లేదా జన్మతః వ్యభిచార ప్రవృత్తి కలిగిన మానసిక స్థిరత్వం ఏ విధంగానూ లేని మిత్రుడిని ఏరి కోరి ఎంచుకునేలా ఒక వ్యక్తిని ప్రేరేపించే ధూర్త వ్యభిచార ప్రవృత్తిపరుల కారణంగా కలిగే అలాంటి దిగజారుడు భావాలు, అంటే ప్రస్తుతం జరిగే మనసుకు ఆకురాయి పెట్టడాలు, కొంత తడవు ఆగవలసి ఉంది. కానీ ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం దీనికి అనుమతించవచ్చును" అని కఠిన స్వరపు మాటలలో ఉద్ఘాటిస్తూ, వారి పట్ల యోగ పరంగా ఎలా వ్యవహరించబడుతుంది అనేదిగా "కాకపోతే అందు నిమిత్తం విశ్వ దైవాన్ని విస్మరించి ఈ భౌతిక ప్రపంచంలో అలాంటి అలవాట్లు చేసుకోవడానికి మీ అంతఃకరణం ఎలా ఒప్పుకుంది అనే అభిప్రాయ వ్యక్తీకరణ ఆసరాతో వాళ్ళ దుష్ట మానసిక ప్రవృత్తి స్వభావపు తెర వెనుక బెదిరించడం ద్వారా మాత్రమే" అని చెప్పబడింది (లోతులు వివరణలో).

3) ఇందులో, ఎవరిని సైతం యోగం లోనికి అనుమతించవచ్చునో స్పష్టం చేయబడిన దృష్ట్యా, యోగ సాహిత్య ప్రచురణలో భాగంగా చుట్ట, బీడీ, సిగరెట్టు త్రాగేవారు, మాంసం తినేవారు, మందు కొట్టేవారు, అబద్ధాలు ఆడేవారు, వగైరా వారు యోగానికి పనికిరారు అని వ్యక్తం చేయబడిన వ్యక్తిగత అభిప్రాయాలు కేవలం అసంబద్ధం, యోగ సంబంధం కానే కావు అని నిశ్చయంగా తేలుతుంది. అంతేకాదు, మాస్టరు గారి కాలంలో యోగం లోకి అనుమతించబడిన పైన చెప్పుకున్న దూర్త మానసిక ప్రవృత్తి స్వభావపు వ్యక్తులు వాళ్ళ మరు జన్మలుగా ప్రస్తుత యోగ సాధక సమాజంలో ప్రస్ఫుటంగా తెలియబడుతున్నారు, పరిశీలనగా గమనించగలిగితే, వారి దృక్కులే వారిని పట్టిస్తాయి. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) జాణతనాన్ని లేదా విటుణ్ణి/ జారిణిని లేదా ఒక విలాసపరుణ్ణి/ విలాసపరురాలిని లేదా జన్మతః వ్యభిచార ప్రవృత్తి కలిగిన మానసిక స్థిరత్వం ఏ విధంగానూ లేని మిత్రుడిని ఏరి కోరి ఎంచుకునేలా ఒక వ్యక్తిని ప్రేరేపించే ధూర్త వ్యభిచార ప్రవృత్తిపరుల కారణంగా కలిగే అలాంటి దిగజారుడు భావాలు, అంటే ప్రస్తుతం జరిగే మనసుకు ఆకురాయి పెట్టడాలు, కొంత తడవు ఆగవలసి ఉంది. కానీ ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం దీనికి అనుమతించవచ్చును. (ఇందులో మాటలకు విడివిడిగా అర్థాలు చెప్పుకోవడాన్ని మించి, లోతుల భావాలను చెప్పుకోవడం సరిపోతుంది. ఏమిటి అంటే. ప్రధానమైన విషయం వ్యభిచార ప్రవృత్తి కలిగి ఉండడం. యోగా ప్రాక్టీసు చేసుకోవడానికి అర్హత, ఎలా అయినా సృష్టి లక్ష్యంతో అనుబంధం కలిగి ఉండడం. సామాజిక స్రవంతిలో వ్యభిచార ప్రవృత్తిని కలిగి ఉండడం అనేది యోగా ప్రాక్టీసు చేసుకోవడానికి ఉన్న అర్హతను కొట్టిపారవేయజాలదు, అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం యోగం లోకి అనుమతించవచ్చును అనేది విషయం. కాకపోతే, మిగతా మీడియములకు మాదిరిగా మనసుకు ఆకురాయి పెట్టడాలు లేదా మనసును అరగదీయడాలు/ క్షీణింపచేయడాలు/ దిగజార్చడాలు లేదా యోగ పదజాలంగా "మనసు సంస్కరించబడడాలు" యోగంలో చేరిన తరువాత కొంతకాలం చేయబడకూడదు, దానికి బదులుగా వేరే ప్రక్రియ చేపట్టబడాలి, తదుపరి వాక్యంలో చెప్పబడిన మాదిరిగా.

5) కాకపోతే అందు నిమిత్తం విశ్వ దైవాన్ని విస్మరించి ఈ భౌతిక ప్రపంచంలో అలాంటి అలవాట్లు చేసుకోవడానికి మీ అంతఃకరణం ఎలా ఒప్పుకుంది అనే అభిప్రాయ వ్యక్తీకరణ ఆసరాతో వాళ్ళ దుష్ట మానసిక ప్రవృత్తి స్వభావపు తెర వెనుక బెదిరించడం ద్వారా మాత్రమే. (ఇక్కడ కూడ సంబంధిత భావాలను చెప్పుకోవడం సరిపోతుంది. ఏమిటి అంటే. విశ్వ దైవాన్ని విస్మరించి లేదా సృష్టి నిర్వహణ అధికారిణి యొక్క ప్రభావం అంతగా పనిచేయని సమయంలో, ఆ వ్యభిచార ప్రవృత్తి కలిగిన మీడియములు తాము అలా ఉండడం అనే దుష్ట మానసిక స్థితిని గుర్తించి, దాని గురించి తమ అనైతికత సంబంధంగా విషయాలను వెల్లడించే పరిస్థితులు నెలకొన్నపుడు, నిజాయితీని వ్యక్తం చేసే అలాంటి సమయంలో వాళ్ళు ఎదుర్కోవలసిన దారుణమైన భవిష్య పరిణామాల గురించి వాళ్ళను బెదిరించడం మాత్రమే చేయనవుతుంది అనేది విషయం. దీని సంబంధంగా మాస్టరు గారి

సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రస్తావన రికార్డు పరంగా లేకపోయినప్పటికీ, ప్రస్తుతానికి లేదా అలాంటి మీడియములు ప్రస్తుతం తీసుకుని ఉన్న మరు జన్మల సంబంధంగా, అందించబడుతున్న విషయం ఏమిటి అంటే అప్పటి దుష్ట మానసిక ప్రవృత్తికి పరిహారంగా, పరిష్కారంగా వాళ్ళు ఇపుడు అవివాహితులుగా మాత్రమే మిగిలిపోతారు అని, అంతేకాదు అప్పటికి సృష్టి నిర్వహణ అధికారిణి యొక్క ప్రభావానికి కేవలం తాత్కాలికంగా దూరం అయినప్పటికీ, ఇప్పుడు ఆ ప్రభావం పూర్తి స్థాయిలో వాళ్ళ మీద పనిచేస్తుంటుంది అని.

6) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

7) ఇప్పటి యోగ సాధక సమాజంలో వస్తుతః ఉన్నటువంటి ఒక అపోహకు, అపప్రథకు ప్రస్తుత ప్రశ్న విషయంలో పరోక్షంగా సమాధానం దొరకనవుతుంది. ఏమిటి అంటే. మేము యోగ సాధకులం, చాలా గొప్ప వాళ్ళం అని మాటల రూపంలో వ్యక్తం చేసి గానీ, చేయకుండా గానీ అలా వర్తించడం. యోగ సాధకులు యోగ పరంగా గొప్పవాళ్ళు కానే కాదు, గత జన్మల గొప్ప స్థాయిల దృష్ట్యా యోగ ప్రక్రియల పంపకానికి సంబంధించి తాముగా కావాలని చేయలేని దానికి నిశ్శబ్ద, నిద్రాణ సాధనాలుగా మాత్రమే వాళ్ళు గొప్ప వాళ్ళు, ఆ గొప్పతనం వాళ్ళది కాదు, సొసైటీ కి సంబంధించింది అని తెలియనగును.

ప్రశ్న నెం.0274

ప్రశ్న నెం.0274 (12-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సెంటు పూసిన సంకల్పం".

1) "అత్యంత అనుకూల సందర్భాలలో వినియోగించుకునే నిమిత్తం కాల వ్యవధులతో మెరుగుదల తప్పక ఉండి తీరాలి, అయితే దానిని పాటించడానికి లేదా నడిచే దశలోనే అలాంటి కార్య రీతులను యత్నించడానికి తీరిక ఉండకపోవచ్చు, జనాల గుర్తింపు పెరగడం, దారిద్రం పెరగడం ఈ రెండే పై దానిని పాటించవద్దని ప్రపంచానికి భావ సూచన చేయడానికి కారణాలు. సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని వాడివేయగా మిగిలిన మోడును మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి వీక్షణం తాకగా పుట్టిన ధ్వని తోనూ కాదు, వారి పటుత్వం వల్లనూ కాదు. ఒక విధంగా వాటిని అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాత్యాంశాన్ని దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల సూక్ష్మాంశాన్ని మార్గభ్రష్టత్వం చెందించేలా నడిపే నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని లోబరుచుకునేలా ఆకర్షించడానికి లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే" - కె. కోర్సులో 30-6-1910 రా.10-30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0274 - ప్రశ్న నెం.0274 (12-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - సెంటు పూసిన సంకల్పం".

1) "అత్యంత అనుకూల సందర్భాలలో వినియోగించుకునే నిమిత్తం కాల వ్యవధులతో మెరుగుదల తప్పక ఉండి తీరాలి, అయితే దానిని పాటించడానికి లేదా నడిచే దశలోనే అలాంటి కార్య రీతులను యత్నించడానికి తీరిక ఉండకపోవచ్చు, జనాల గుర్తింపు పెరగడం, దారిద్రం పెరగడం ఈ రెండే పై దానిని పాటించవద్దని ప్రపంచానికి భావ సూచన చేయడానికి కారణాలు. సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని వాడివేయగా మిగిలిన మోడును మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి వీక్షణం తాకగా పుట్టిన ధ్వని తోనూ కాదు, వారి పటుత్వం వల్లనూ కాదు. ఒక విధంగా వాటిని అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాత్యాంశాన్ని దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల సూక్ష్మాంశాన్ని మార్గభ్రష్టత్వం చెందించేలా నడిపే నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని లోబరుచుకునేలా ఆకర్షించడానికి లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే" - కె. కోర్సులో 30-6-1910 రా.10-30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.273 విషయం "కె. కోర్సు విషయాలు - అనైతిక మానవ వ్యక్తులను చేర్చుకోవడం" కి కొనసాగింపు అని ఒక రకంగా తెలియవస్తూనే ఉన్నప్పటికీ, ఎలా కొనసాగింపు అనే దానిని లోతుల విషయంగా చెప్పుకుని తీరవలసిందే. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో, ఆధ్యాత్మిక అర్హత కలిగి ఉండి, సామాజిక కోణంలో అనైతికంగా ఉన్న మానవ రూప వ్యక్తులను సైతం ఈ యోగం లోకి అనుమతించవచ్చును అనేలా "జాణతనాన్ని లేదా విటుణ్ణి/ జారిణిని లేదా ఒక విలాసపరుణ్ణి/ విలాసపరురాలిని లేదా జన్మతః వ్యభిచార ప్రవృత్తి కలిగిన మానసిక స్థిరత్వం ఏ విధంగానూ లేని మిత్రుడిని ఏరి కోరి ఎంచుకునేలా ఒక వ్యక్తిని ప్రేరేపించే ధూర్త వ్యభిచార ప్రవృత్తిపరుల కారణంగా కలిగే అలాంటి దిగజారుడు భావాలు, అంటే ప్రస్తుతం జరిగే మనసుకు ఆకురాయి పెట్టడాలు, కొంత తడవు ఆగవలసి ఉంది. కానీ ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి మానవ రూప వ్యక్తులను సైతం దీనికి అనుమతించవచ్చును" అని నిశ్చయంగా చెపుతూ, యోగంలో చేరిన తరువాత అలాంటి వారితో ఎలా వ్యవహరించాలి అనేదిగా "కాకపోతే అందు నిమిత్తం విశ్వ దైవాన్ని విస్మరించి ఈ భౌతిక ప్రపంచంలో అలాంటి అలవాట్లు చేసుకోవడానికి మీ అంతఃకరణం ఎలా ఒప్పుకుంది అనే అభిప్రాయ వ్యక్తీకరణ ఆసరాతో వాళ్ళ దుష్ట మానసిక ప్రవృత్తి స్వభావపు తెర వెనుక బెదిరించడం ద్వారా మాత్రమే" అని వివరించబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో సాధారణ సామాజిక జీవన గమనం లోనే మధ్యంతర మెరుగుదలకు అవకాశం ఉండి తీరాలి, కానీ మామూలు లేదా సర్వ సాధారణం కాని అత్యంత అనుకూల సందర్భాలను వినియోగించుకునే తీరిక మనిషికి ఉండకపోవచ్చు (ఉండదు కూడ), ఎందుకు అంటే సమర్థుడైన లేదా మేధావి అయిన మనిషికి సమాజంలో గుర్తింపు పెరగడం, దానికి అనుగుణంగా మేధావులు కాని వారికి దారిద్ర్యం పెరగడం అనేవి వస్తుతః వ్యక్తుల సంబంధమైన కారణాలు కావు గనుక అని సామాజిక పరమైన సృష్టి స్థితి గతులను వివరిస్తూ, ఇది "సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని వాడివేయగా

మిగిలిన మోడును మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి వీక్షణం తాకగా పుట్టిన ధ్వని తోనూ కాదు, వారి పటుత్వం వల్లనూ కాదు. ఒక విధంగా వాటిని అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాఠ్యాంశాన్ని దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల సూక్ష్మాంశాన్ని మార్గభ్రష్టత్వం చెందించేలా నడిపే నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని లోబరుచుకునేలా ఆకర్షించడానికి లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే" (లోతులు వివరణలో) అని అనైతిక మానవ వ్యక్తుల మానసిక పతనానికి కారణంగా మూల స్థాయిల ప్రక్రియలను అన్వయించడం జరిగింది.

3) ఇందులో, ఇంతవరకు ప్రస్తావన కూడ చేయబడని విషయం, ప్రస్తుత సందర్భాన్ని పురస్కరించుకుని చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే లక్ష్య విరుద్ధంగా పనిచేస్తున్న మేథస్సు మేథావి మహానుభావులకు ఆపాదించబడదగినదే అయినప్పటికీ, దానికి సంబంధించిన మూల కారణాలు సృష్టికి జ్ఞానాన్ని ప్రసాదించిన సప్తర్షుల స్థాయి లోనే ఉన్నాయి అని. ఇది ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణలో తెలియనవుతుంది. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) అత్యంత అనుకూల సందర్భాలలో వినియోగించుకునే నిమిత్తం కాల వ్యవధులతో మెరుగుదల తప్పక ఉండి తీరాలి, అయితే దానిని పాటించడానికి లేదా నడిచే దశలోనే అలాంటి కార్య రీతులను యత్నించడానికి తీరిక ఉండకపోవచ్చు. ("జరుగుతున్న దానిని గమనించడం" అనే ప్రాక్టీసు సంబంధమైన ఏ ప్రక్రియ సర్వ సాధారణ జీవనంలో జరగడమే సృష్టి లక్ష్య సంబంధంగా ఒక అత్యున్నత స్థాయిదిగా చెప్పబడిందని, దానికి సంబంధించినదే ఈ ప్రస్తుత వాక్యం అని ముందుగా తెలియనగును). అత్యంత అనుకూల సందర్భాలలో (ఇవి సర్వసాధారణ జీవనానికి సంబంధించి ఉన్నటువంటివే. కాకపోతే, అవి కేవలం క్షణికం మాత్రమే అయినప్పటికీ, లోతుల వాటి ప్రాధాన్యత లక్ష్య సంబంధ గమనం లోని మెరుగుదల సంబంధం, అలా అని గుర్తించడం అప్పటికి -సదరు సందర్భం ఉత్పన్నం అయిన సమయానికి- బహు కష్టం) వినియోగించుకునే (తనకు ఉపయోగపడే విధంగా ఉపయోగించుకునే) నిమిత్తం కాల వ్యవధులతో (మధ్యంతరాలతో) మెరుగుదల తప్పక ఉండి తీరాలి (ఉంటుంది కూడ) అయితే (దానికి భిన్నంగా) దానిని (వినియోగించుకోవడం అనే దానిని) పాటించడానికి లేదా నడిచే దశ లోనే (నడుస్తూ ఉండగానే మెరుగుదల పొందేటందుకు) అలాంటి కార్య రీతులను (అలాంటి సందర్భాలకు సంబంధించిన కార్య రీతులను) యత్నించడానికి తీరిక ఉండకపోవచ్చు.

5) జనాల గుర్తింపు పెరగడం, దారిద్ర్యం పెరగడం ఈ రెండే పై దానిని పాటించవద్దని ప్రపంచానికి భావ సూచన చేయడానికి కారణాలు. జనాల (సమర్థులు, మేథావులు అయిన వారికి సామాన్య జనాల) గుర్తింపు పెరగడం, దారిద్ర్యం పెరగడం (దానికి అనుగుణంగా మేథావులు కాని వారికి దారిద్ర్యం పెరగడం) ఈ రెండే పై దానిని (కాల వ్యవధులతో మెరుగుదల తప్పక ఉండి తీరడాన్ని) పాటించవద్దని ప్రపంచానికి భావ

సూచన చేయడానికి (సామాజిక అసమానతయే విశ్వ స్థాయిదిగా ప్రపంచ జనులకు భావ సూచనగా, ముఖ్యంగా గుర్తింపు పొందిన వారికి) కారణాలు.

6) సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని వాడివేయగా మిగిలిన మోడును మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి వీక్షణం తాకగా పుట్టిన ధ్వని తోనూ కాదు, వారి పటుత్వం వల్లనూ కాదు. సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని (సంకల్ప బలం లేదా క్రియా పటిమ లేదా శక్తి/ ఆదిశక్తి చేసిన సృష్టి ఆరంభ దశలలో మూల ప్రాణం నుండి బయటపడిన సంకల్పం తెలియబడగా, ఆ సంకల్పాన్ని) వాడివేయగా (సృష్టికి జ్ఞాన ప్రదాతలు అయిన సప్తర్షులు తమ పరిమిత మేధస్సుతో అర్థం చేసుకోగా) మిగిలిన మోడును (అసలును ప్రతిబింబించని నిస్సారమైన మోడును) మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి (సప్తర్షుల క్రింది స్థాయి మేధో మహానుభావుల) వీక్షణం తాకగా (అపభ్రంశపు వ్యాఖ్యానాల ఫలితంగా) పుట్టిన ధ్వని (ప్రసంగాల, ప్రవచనాల) తోనూ కాదు, వారి పటుత్వం (మేధో పటిమ) వల్లనూ కాదు.

7) ఒక విధంగా వాటిని అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాఠ్యాంశాన్ని దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల సూక్ష్మాంశాన్ని మార్గభ్రష్టత్వం చెందించేలా నడిపే నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని లోబరుచుకునేలా ఆకర్షించడానికి లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే. ఒక విధంగా వాటిని (మూల భావాలను) అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు (మేధో పరిమితులతో కప్పివేసిన భావాలు) ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాఠ్యాంశాన్ని (సృష్టి లక్ష్య విషయాన్ని) దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల సూక్ష్మాంశాన్ని (సంకల్ప సంబంధమైన అసలు విషయాన్ని) మార్గభ్రష్టత్వం చెందించేలా (తప్పు దారి పట్టేలా. మోక్షం అనే లక్ష్యానికి పూర్తి వ్యతిరేక ధోరణిలో అర్థం చెప్పడంలో జరిగింది ఇదే కదా) నడిపే (సృష్టి కార్యకలాపాన్ని నడిపే) నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని (మూల భావాలు అనే ఆధార కాండాన్ని) లోబరుచుకునేలా ఆకర్షించడానికి (ఆకర్షించడం లోబరుచుకోవడం కోసమే) లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే (జ్ఞాన ప్రదాతలు సంకల్పానికి మేధో పరమైన అర్థం కల్పించడం అనే పరిమళాన్ని పూయడమే, అసలును తెలియబడనివ్వని మరులు గొలిపేదిగా).

8) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

9) సృష్టికి జ్ఞానాన్ని ప్రసాదించిన వారే సృష్టి భ్రష్టుపట్టిపోవడానికి ప్రథమ కారణం అయ్యారని తెలిసే సందర్భం రావడం కూడ యోగా డెవలప్‌మెంటులో భాగమే అని తెలియనగును.

ప్రశ్న నెం.0275

ప్రశ్న నెం.0275 (14-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ".

1) "వేరే విషయాలకు వస్తే నిన్ను గౌరవించడానికీ మరియు ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని ఇంకింపచేయడం ద్వారా నయంచేసే లాంటి సహృదయంతో ఒక శ్రమకు ఓర్చి నిన్ను దర్శించడానికీ కారణాలు అణు సముదాయాలే. స్వేద పదార్థాన్ని నయం చేయడానికి ఏ అనుమానానికి తావు ఇవ్వని విధంగా ఆపడానికి పరిష్కార వాయువు సుగంధ పరిమళంగా నిన్ను తాకుతుంది. ఆ ఆపబడేది నీవు కావచ్చు ఎవరయినా కావచ్చు, కానీ నీచ స్వభావంతో మరులు పుట్టించే నీతి బాహ్యుల అలాంటి చేష్టలకు లోబడడానికి అంతరాత్మ వాళ్ళను అనుమతించదు - కె. కోర్సులో 30-6-1910 రా.10-30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి? 2) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

సమాధానం నెం.0275 - ప్రశ్న నెం.0275 (14-8-2026) విషయం "కె. కోర్సు విషయాలు - ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ".

1) "వేరే విషయాలకు వస్తే నిన్ను గౌరవించడానికీ మరియు ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని ఇంకింపచేయడం ద్వారా నయంచేసే లాంటి సహృదయంతో ఒక శ్రమకు ఓర్చి నిన్ను దర్శించడానికీ కారణాలు అణు సముదాయాలే. స్వేద పదార్థాన్ని నయం చేయడానికి ఏ అనుమానానికి తావు ఇవ్వని విధంగా ఆపడానికి పరిష్కార వాయువు సుగంధ పరిమళంగా నిన్ను తాకుతుంది. ఆ ఆపబడేది నీవు కావచ్చు ఎవరయినా కావచ్చు, కానీ నీచ స్వభావంతో మరులు పుట్టించే నీతి బాహ్యుల అలాంటి చేష్టలకు లోబడడానికి అంతరాత్మ వాళ్ళను అనుమతించదు - కె. కోర్సులో 30-6-1910 రా.10-30 కి వ్రాయబడి ఉన్న దీనికి వివరణ ఏమిటి?

2) ముందుగా, ప్రస్తుత ప్రశ్న విషయం దీని ముందరి ప్రశ్న విషయం నెం.274 విషయం "కె. కోర్సు విషయాలు - సెంటు పూసిన సంకల్పం" కి కొనసాగింపు అని తెలియనగును. ఎలా కొనసాగింపు అనే దానిని దీని ముందరి మరియు ప్రస్తుత ప్రశ్న విషయాల లోని "సెంటు/పరిమళం" అనే మాటను ఆధారం చేసుకుని, ఒక విభిన్నమైన రీతిలో చెప్పుకోవలసిన అవసరం. ఏమిటి అంటే. దీని ముందరి ప్రశ్న విషయంలో "అత్యంత అనుకూల సందర్భాలలో వినియోగించుకునే నిమిత్తం కాల వ్యవధులతో మెరుగుదల తప్పక ఉండి తీరాలి, అయితే దానిని పాటించడానికి లేదా నడిచే దశలోనే అలాంటి కార్య రీతులను యత్నించడానికి తీరిక ఉండకపోవచ్చు, జనాల గుర్తింపు పెరగడం, దారిద్ర్యం పెరగడం ఈ రెండే పై దానిని పాటించవద్దని ప్రపంచానికి భావ సూచన చేయడానికి కారణాలు. సంకల్ప బలంతో కూడి వినపడిన సంకల్పాన్ని వాడివేయగా మిగిలిన మోడును మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి వీక్షణం తాకగా పుట్టిన ధ్వని తోనూ కాదు, వారి పటుత్వం వల్లనూ కాదు. ఒక విధంగా వాటిని అగౌరవపరిచే సెంటు పూసిన భావాలు ఏమాత్రం జంకని తెగింపు స్వభావంతో పాఠ్యాంశాన్ని దిగజార్చేలా లేదా సంకల్ప విషయాల

సూక్ష్మాంశాన్ని మార్గభ్రష్టత్వం చెందించేలా నడిపే నిమిత్తం మూల భావాల ఆధార కాండాన్ని లోబరుచుకునేలా ఆకర్షించడానికి లేదా దానిని వెనుకనే వదిలేసి దుడుకుగా దూకుడుగా సర్రున పోవడానికి కారణం సెంటు పూసిన సంకల్పమే" అని చెప్పబడగా, ప్రస్తుత ప్రశ్న విషయంలో దీని ముందరి ప్రశ్న విషయం లోని విషయానికి సంబంధించిన వేరే విషయాల గురించి క్రియా పటిమను లేదా సంకల్ప పటిమను సంబోధించి "వేరే విషయాలకు వస్తే నిన్ను గౌరవించడానికీ మరియు ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని ఇంకింపచేయడం ద్వారా నయంచేసే లాంటి సహృదయంతో ఒక శ్రమకు ఓర్చి నిన్ను దర్శించడానికీ కారణాలు అణు సముదాయాలే" అని ఉద్ఘాటించి చెపుతూ, ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని ఆపడానికి పరిష్కార వాయువు సుగంధ పరిమళంగా మరులు గొలిపేలా నిన్ను తాకుతుంది" అని చెపుతూ, దానికి ఒకలాంటి ముగింపుగా "ఆ ఆపబడేది నీవు కావచ్చు ఎవరయినా కావచ్చు, కానీ నీచ స్వభావంతో మరులు పుట్టించే నీతి బాహ్యుల అలాంటి చేష్టలకు లోబడడానికి అంతరాత్మ వాళ్ళను అనుమతించదు" అని చెప్పబడింది (లోతులు వివరణలో).

3) ఇందులో, ప్రస్తుత ప్రశ్న విషయంలో చెప్పుకున్న సాంకేతిక పదాల లాంటి వాటి జోలికి పోకుండా, ఒక రకంగా అర్థం కాదగిన విధంగా చెప్పుకోదగిన విషయం ఏమిటి అంటే సంకల్ప పటిమతో కూడి వినిపించిన సంకల్పం యొక్క ఆంతరికం లోని మూల సూత్రాలను అగౌరవపరచడం లేదా వినపడిన దానిని మేథో పరిమితులకు లోబడి -ఉన్న దానిని ఉన్న విధంగా కాక, లేని దానిని ఉన్నదిగా- తీసుకున్న జ్ఞాన ప్రదాతలు సంకల్ప పటిమను లేదా క్రియా పటిమను గౌరవించడానికీ మరియు ఆలోచనలను చక్కదిద్దే ప్రక్రియను చేపట్టే ఆరంభ ఉనికి సంక్రమిత సహృదయంతో క్రియా పటిమను లేదా ఏకంను దర్శించడానికీ ఆ ఏకం నుండి ఉద్భవించిన పరమాణు సమ్మిళిత అణు సముదాయాలే కారణం అని, దానిని ఆపడానికి జ్ఞాన ప్రదాతలు మేథో పరంగా తీసుకున్న విపరీత/ విరుద్ధపు అర్థాలే మరులు గొలిపే సుగంధ పరిమళంగా క్రియా పటిమను తాకుతాయి అని, అలా ఆపడానికి ప్రయత్నం ఉద్దేశించబడింది క్రియా పటిమకే లేదా ఏకానికే అయినప్పటికీ, ఆపబడేది లేదా ప్రభావితం అయ్యేది క్రింది స్థాయి/ నకిలీ ఏకం లేదా సూక్ష్మం అని, కానీ మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన నీతి బాహ్యుల లేదా కేంద్ర సంబంధం కాని వారల లేదా మేథో మహానుభావుల అలాంటి చేష్టలకు లోబడడానికి లేదా క్రియా పటిమ లోబడడానికి క్రియా పటిమ యొక్క ఆంతరికం లోని ఆత్మ లేదా మూలం లేదా ప్రాణం వాళ్ళను అనుమతించదు అని దీనిలో యోగ ఆరంభం ముందు వరకు జరిగిన లక్ష్య విరుద్ధ చర్య అత్యంత క్లుప్తంగా, సున్నితంగా చెప్పబడింది అని. ఇక ప్రస్తుత ప్రశ్న విషయం యొక్క వివరణ లోకి.

4) వేరే విషయాలకు వస్తే నిన్ను గౌరవించడానికీ మరియు ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని ఇంకింపచేయడం ద్వారా నయంచేసే లాంటి సహృదయంతో ఒక శ్రమకు ఓర్చి నిన్ను దర్శించడానికీ కారణాలు అణు సముదాయాలే.

వేరే విషయాలకు వస్తే (దీని ముందరి ప్రశ్న విషయం లోని విషయాలకు వేరేవి, కానీ లోతుల పరంగా సంబంధించినవి అయిన వేరే విషయాలకు వస్తే) నిన్ను (క్రియా పటిమను లేదా సంకల్ప పటిమను లేదా శక్తి ఏకంను) గౌరవించడానికీ (దర్శించడానికి ముందరి ప్రక్రియగా గౌరవించడానికి, గౌరవించక తప్పదు, "ఆ తరువాత ఉన్నతతర ప్రాంతాల మరియు భ్రమింపచేయబడి దాగి ఉంటున్న ఏకం యొక్క మూల సూత్రాలను గుర్తించు" అనే కె. కోర్సు లోని విషయం లోని "భ్రమింపచేయబడి దాగి ఉంటున్న ఏకం యొక్క మూల సూత్రాలను గుర్తించడం" అనే దానికి తప్పనిసరి కొనసాగింపుగా) మరియు ఆలోచనలను చక్కదిద్దే సంస్కరణ అనే స్వాధికారిక స్వేద పదార్థాన్ని (స్వాధికారికంగా క్రియలను చేపట్టడం వలన కలిగే స్వేద పదార్థాన్ని) ఇంకింపచేయడం (లోపలికి ఇమిడిపోయేలా చేయడం) ద్వారా నయంచేసే (లక్ష్య విరుద్ధత అనే రోగాన్ని నయంచేసే) లాంటి సహృదయంతో (ప్రారంభ ఉనికికి సృష్టి కర్మ భాగంగా సంక్రమించిన సహృదయంతో) ఒక శ్రమకు ఓర్చి (సూక్ష్మం లేదా నకిలీ ఏకం శ్రమకు ఓర్చి) నిన్ను (క్రియా పటిమను లేదా శక్తి ఏకంను) దర్శించడానికీ ("ఏకం ఆ ఏకంను చూడాలి" అనేదిగా) కారణాలు అణు సముదాయాలే (శక్తి ఏకంకు సంబంధించినవి).

5) స్వేద పదార్థాన్ని నయం చేయడానికి ఏ అనుమానానికి తావు ఇవ్వని విధంగా ఆపడానికి పరిష్కార వాయువు సుగంధ పరిమళంగా నిన్ను తాకుతుంది. స్వేద పదార్థాన్ని నయం చేయడానికి (సూక్ష్మం యొక్క శ్రమకు ఫలితం కలిగించడాన్ని) (బహిర్పథంలో, బహిర్పథ విధానపు గమనంలో) ఏ అనుమానానికి తావు ఇవ్వని విధంగా ఆపడానికి (సూక్ష్మాన్ని మార్గభ్రష్టత్వం చెందించడానికి) పరిష్కార వాయువు (స్వేద పదార్థాన్ని ఇంకింపచేయడం అనే దానికి పరిష్కారం అయిన వాయువు) సుగంధ పరిమళంగా (జ్ఞాన ప్రదాతలు మేథో పరిమితులకు లోబడి ఉన్న దానిని కాక ఉన్న దానిలో లేని దానిని అర్థం చేసుకోవడం అనే మరులు గొలిపే సుగంధ పరిమళంగా) నిన్ను (క్రియా పటిమను) తాకుతుంది.

6) ఆ ఆపబడేది నీవు కావచ్చు ఎవరయినా కావచ్చు, కానీ నీచ స్వభావంతో మరులు పుట్టించే నీతి బాహ్యుల అలాంటి చేష్టలకు లోబడడానికి అంతరాత్మ వాళ్ళను అనుమతించదు. ఆ ఆపబడేది నీవు కావచ్చు ఎవరైనా కావచ్చు (ప్రయత్నం క్రియా పటిమను లేదా ఏకంను ఆపడానికే, కానీ ఆపబడేది సూక్ష్మమే లేదా నకిలీ/ క్రింది స్థాయి ఏకమే) కానీ నీచ స్వభావంతో (మూల సూత్ర విరుద్ధంగా జన్మించిన వారి స్వభావంతో) మరులు పుట్టించే (మార్గభ్రష్టత్వాన్ని చెందించే) నీతి బాహ్యుల (కేంద్ర సంబంధం కానివారు లేదా మూల సూత్ర విరుద్ధమైన వారు లేదా మేథో మహానుభావులు చేసిన అపభ్రంశపు వ్యాఖ్యానాల కారణంగా) అలాంటి చేష్టలకు లోబడడానికి (క్రియా పటిమ లేదా శక్తి ఏకం లోబడడానికి) అంతరాత్మ (క్రియా పటిమ యొక్క ఆంతరికం లోని ఆత్మ లేదా మూలం లేదా ప్రాణం) వాళ్ళను (మేథో మహానుభావులను) అనుమతించదు.

7) దీని వలన తెలియదగిన విషయం ఏమిటి?

8) సూక్ష్మాల లేదా నకిలీ ఏకాల ఆంతరికంలో నిద్రాణంగా ఉండి పనిచేసే/ పనిచేయించే క్రియా పటిమయే సమస్తాన్ని జరిపించేది అని, దానిని ప్రభావితం చేయడం జ్ఞాన ప్రదాతలకు మరియు మేథో మహానుభావులకు సాధ్యం కాని పని అని, ఆ కారణం చేతనే లక్ష్యం నెరవేరక తప్పని పరిస్థితి అని తెలియనగును.

(కె. కోర్సు ప్రశ్నలు, సమాధానాలు 251-275 సమాప్తం)